



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఒంగోలు

: fb.com/vaartha Digital

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

22-7-2026 బుధవారం సంపుటి: 32 సంచిక: 172 పేజీలు: 12 వెల: 6.50






తన బిడ్డలను చదివించుకోవాలని తపన పడే

# తల్లికి వందనం

ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ
రెండో ఏడాది తల్లికి వందనం


"ఇంట్లో ఎంతమంది
పిల్లలు చదువుతుంటే అంతమందికీ
ఏడాదికి రూ.15,000 చొప్పున విద్యార్థుల
తల్లుల ఖాతాల్లో నేరుగా నిధులు జమ"

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు
గౌ॥ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిచే
22 జూలై, 2026న 'తల్లికి వందనం'
రెండో ఏడాది నిధుల విడుదల



'తల్లికి వందనం'తో చదువుల పండగ

| | | | | |
|---|---|---|---|---|
| 1వ తరగతి నుండి 12వ తరగతి చదివే విద్యార్థులకు ఏటా రూ.15,000లు | మొదటి ఏడాది (2025-26) రూ.10,091 కోట్లతో 67,27,164 మందికి తల్లికి వందనం | రెండో ఏడాది (2026-27) రూ.10,120.78 కోట్లు పంపిణీకి సిద్ధం | లబ్ధి పొందనున్న విద్యార్థులు 67,47,190 | లబ్ధి పొందనున్న తల్లులు/సంరక్షకులు 42,70,802 |



"పేదరికం చదువుకు అడ్డంకి కారాదు.
పిల్లలందరూ బాగా చదువుకుని వృద్ధిలోకి
రావాలన్నదే నా ఆకాంక్ష."
- శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు

జారీచేసిన వారు: సంచాలకులు, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.

22-7pg2exHMNWJQE_22-7pg2exHMNWJQE.qxd 22/Jul/26 12:00 AM Page 1






మంగళవారం జైపూర్‌లో 'బెస్ట్ వెడ్డింగ్ డెస్టినేషన్ ఎమర్జింగ్ స్టేట్' అవార్డును అందుకుంటున్న మంత్రి దుర్గేష్

# ఎపికి 'బెస్ట్ వెడ్డింగ్ డెస్టినేషన్' అవార్డు

## వివాహవేడుకల వేదికగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం: మంత్రి దుర్గేష్

**విజయవాడ.జూలై21,ప్రభాతవార్తప్రతినిధి:** రాజస్థాన్ లోని జైపూర్‌లో జరుగుతున్న ఇంటర్నేషనల్ వెడ్డింగ్ అండ్ టూరిజం కాన్ క్లేవ్‌లో ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగానికి మరో అరుదైన గౌరవం దక్కింది. పర్యాటక రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను డెస్టినేషన్ వెడ్డింగ్స్‌కు ప్రత్యేక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు, ఈ రంగంలో కార్యక్రమాలను అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక చర్యలకు గాను ఏపీకి బెస్ట్ వెడ్డింగ్ డెస్టినేషన్ ఎమర్జింగ్ స్టేట్ అవార్డు పురస్కారంలభించింది. ఈ ప్రతిష్టాత్మక అవార్డును రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖలమంత్రి కందుల దుర్గేష్ సోమవారం రాత్రి జైపూర్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో నిర్వాహకుల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ.. కేంద్ర సహకారంతో సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌ల నేతృత్వంలోని ఎపి సర్కార్ పర్యాటకాభివృద్ధి కోసం చేస్తున్న కృషికి ఈ అవార్డు నిదర్శనమని హర్షం వ్యక్తం చేశారు. "దేశీయ, అంతర్జాతీయ వివాహ వేడుకలకు ఏపీయే ఫేవరెట్ స్పాట్‌గా ఉండేలా చేస్తామన్నారు. అందమైన లోకేషన్లు.. అద్భుతమైన ఆతిథ్యంతో పాటు రాబోయే రోజుల్లో ఎపిని డెస్టినేషన్ వెడ్డింగ్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా తీర్చిదిద్దుతామని మంత్రి దుర్గేష్ ధీమా వ్యక్తం చేశారు.

# జిఎస్టీ 28శాతానికి తగ్గించాలి

>> రైతుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇది కేవలం ముడి పొగాకుకు సంబంధించిన అంశమని, తయారైన పొగాకు ఉత్పత్తులకు దీనికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. జిఎస్టీ పెంపుకారణంగా రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న ఎఫ్‌సివి పొగాకు విలువపై తీవ్ర ప్రభావం పడుతున్న నేపథ్యంలో, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని జిఎస్టీని 40 శాతంనుంచి 28 శాతానికి తగ్గించాలని కోరారు. ఈ నిర్ణయం ద్వారా పొగాకు రైతులు, డీలర్లు, ఎగుమతిదారులకు ఉపశమనం లభించడంతో పాటు అంతర్జాతీయ మార్కెట్లో భారత పొగాకు ఎగుమతుల పోటీతత్వం మరింత మెరుగుపడుతుందని తెలిపారు. ఈఅంశాన్ని కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, త్వరితగతిన తగిన నిర్ణయంతీసుకోవాలని రాష్ట్రమంత్రులు, ఎంపీలు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు.

# ఆహార పెట్టుబడులు

>> నుంది.

**క్వాంటం స్పీడ్‌తో అవకాశాలు అందుకోండి.**

దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో ఎపిలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనపరిచిన యుఎఇ ఆరు నెలల్లోగా వాటిని సాకారం చేసే దిశగా ముందుకు వచ్చిందని సిఎం చంద్రబాబు అన్నారు. యుఎఇ ఫుడ్ క్లస్టర్ ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఎగుమతులు, వాణిజ్యం, పెట్టుబడులకు ఎపి వేదిక కావటం సంతోషదాయకమని సిఎం వ్యాఖ్యానించారు. ఉద్యాన, ఆక్వా, ఐటీ రంగాల్లో ఎపి దేశంలోనే అగ్రస్థానంలో ఉందని సిఎం వెల్లడించారు.

రాష్ట్రంలోని వైవిధ్యమైన వాతావరణ పరిస్థితుల కారణంగా యేడాది పొడవునా వివిధ రకాల ఉద్యాన ఉత్పత్తులు సాగు చేస్తున్నామని సిఎం చంద్రబాబు వివరించారు. రాష్ట్ర స్థూల ఆదాయంలో 30 శాతం మేర ఉద్యాన, వ్యవసాయ ఉత్పత్తుల ద్వారా వస్తోందని చెప్పారు. రూ. 1లక్ష కోట్ల ప్రభుత్వం, ప్రైవేటు పెట్టుబడితో రాయలసీమ ప్రాంతాన్ని ఉద్యాన హబ్‌గా మారుస్తున్నామని తెలిపారు. రిలయన్స్ సంస్థ భాగస్వామ్యంతో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌ను కూడా ఏర్పాటు చేయనున్నట్టు సిఎం వివరించారు. 200కు పైగా ఉద్యాన క్లస్టర్లతో అక్వా మిర్చి, పామాయిల్, కోకో, కాఫీ తదితర పంటల్లో ఎపి ఎగుమతులు చేస్తోందని సిఎం యుఎఇ ప్రతినిధి బృందానికి వివరించారు. కృష్ణాగోదావరి డెల్టాలో నిరంతర నీటి సరఫరా కారణంగా వ్యవసాయ ఉత్పత్తి సాధించగలుగుతున్నామని తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఎపికి ఓ విధానంగా మారిపోయిందని తెలిపారు. ప్రగతిశీల విధానాల వల్ల దేశంలోని పెట్టుబడుల్లో 25 శాతం ఎపికి వచ్చాయన్నారు. పోర్టులు, రైల్వే, రోడ్డు వ్యవస్థతో ఎపి లాజిస్టిక్స్ కేంద్రంగా మారిందని అన్నారు. ఆగస్టు 1 తేదీ నుంచి ఏపీలో మరో అంతర్జాతీయ విమానాశ్రయం ఏపీలో అందుబాటులోకి వస్తోందని వివరించారు. విస్తృతమైన వనరులతో వివిధ రంగాల్లో విస్తృత వ్యాపార అవకాశాలను అందించేందుకు ఎపి సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి యుఎఇ బృందానికి తెలిపారు. క్వాంటం స్పీడ్‌తో అవకాశాలను అందిపుచ్చుకోవాలని కోరారు. పర్యావరణ అనుకూలంగా నిర్మిస్తున్న అమరావతిని మరో నివాసంగా మార్చుకోవాలని యుఎఇ ప్రతినిధులను సిఎం కోరారు.

**ఎపి యుఎఇ మధ్య ఫుడ్ కారిడార్..**

కృష్ణాగోదావరి లాంటి నదులున్న ఆంధ్రప్రదేశ్‌లో అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని యుఎఇ ఎకానమీ, టూరిజం విభాగం మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విజనరీ నేత సిఎం చంద్రబాబు నాయుడు అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు. భారత్ యుఎఇ వాణిజ్య బంధంలో భాగంగా ఎపిలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకునేలా పని చేస్తున్నామని తెలిపారు. ఎపిలోని రొయ్యలు, అరటి లాంటి ఉద్యాన ఉత్పత్తులు వాణిజ్యంలో కీలకంగా ఉన్నాయని అన్నారు. ఎపిలో ఫుడ్ పార్క్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు వివరించారు.

ఫుడ్ ప్రాసెసింగ్, కోల్డ్ చైన్ సహా వివిధ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తున్నట్టు తెలిపారు. సిఎం చంద్రబాబు వేగంగా నిర్ణయాలు తీసుకుంటూ 21 రోజుల్లోనే అనుమతులు ఇస్తూ వాణిజ్యాన్ని, పరిశ్రమల్ని ప్రోత్సహించటం సంతోషదాయకమని ఆయన ప్రశంసించారు. అమరావతి నుంచి న్యూయార్క్ మార్కెట్ వరకూ కు డెయిరీ, పౌల్ట్రీ, సీఫుడ్, పప్పు దినుసులు తదితర రంగాల్లో ఎగుమతులపై దృష్టి పెడతామని అన్నారు. కృష్ణపట్నం, కాకినాడ నుంచి యుఎఇకి షిప్పింగ్ రూట్లోనూ వాణిజ్యం మరింత పెరిగేందుకు సహకరిస్తామని యుఎఇ మంత్రి తెలిపారు.

ఎపి యుఎఇల మధ్య బంధం మరింత వేగంగా బలోపేతం కావాలని ఆకాంక్షిస్తున్నట్టు అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ స్పష్టం చేశారు. ఈ అవగాహనా ఒప్పందం కార్యక్రమంలో యుఎఇకి ఫుడ్ క్లస్టర్ చైర్మన్ సలేహ్, యుఎఇ సహాయ కార్యదర్శి మారియా అల్ ఖాసిమ్, స్పెషల్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ అనూషా అల్ మర్జూఖీ, యుఎఇ ఎంబసీ నుంచి అహ్మద్ అల్ జ్నేబీ, ఎపి పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్, సిఎస్ సాయి ప్రసాద్, పరిశ్రమలు, ఇడిబి, ఆర్థికశాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.



మంగళవారం న్యూఢిల్లీలో ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్‌తో భేటీ అయిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్రమంత్రి అచ్చెన్నాయుడు

# ఉపరాష్ట్రపతితో కేంద్ర, రాష్ట్ర మంత్రులు భేటీ

**శ్రీకాకుళం, జులై 21 ప్రభాతవార్త :** ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్‌ను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు రైతుల ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ అమలు చేస్తున్న పథకాలు, వ్యవసాయ రంగంలో తీసుకుంటున్న కీలక నిర్ణయాలు, రైతులకు అందుతున్న ప్రభుత్వ సహకారం తదితర అంశాలను ఉపరాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రగతి, రైతుల అభ్యున్నతి, ప్రజా సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకు సాగుతున్న తీరుపై ఈ సందర్భంగా చర్చ జరిగింది.

# పార్లమెంటులో మళ్లీ గందరగోళం

>> తిరిగి సమావేశం అయిన తర్వాత స్పీకర్‌స్థానంలో హాజరయిన దిలీప్‌సైకియా కూడా విపక్ష సభ్యులందరినీ వారివారి స్థానాల్లోకి వెళ్లి కూర్చోవాలని కోరారు. సభా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. దీనితోసభ్యులు వెనక్కి తగ్గకపోవడంతో సైకియా సభను బుధవారానికి వాయిదా వేసారు. సభలో ప్రశ్నోత్తరాలను చేపట్టాలని నిర్ణయించిన స్పీకర్‌కు అడుగడుగునా సభ్యులు అడ్డుతగిలారు. రాజ్యసభ కార్యక్రమాలు కూడా నిరంతరాయంగా అవాంతరాలతోనే నడిచాయి. మధ్యాహ్నాం వరకూ వాయిదాపడిన తర్వాత తిరిగి సమావేశం అయినా నీట్‌పరీక్షల పేపర్ లీకేజి, లాఠీఛార్జి, అయోధ్య విరాళాల చోరీ వంటి వాటిపై చర్చలు జరగాల్సిందేనంటూ పట్టుబట్టడంతో సభమరోసారి వాయిదాపడింది. తిరిగి మూడు గంటలకు సమావేశం అయినా కూడా ఎగువసభలో విపక్ష సభ్యులు అవే నినాదాలుకొనసాగించారు. ప్రధాని మోడీ క్షమాపణలు చెప్పాలంటూ పట్టుబట్టారు. ఒకదశలో రాజ్యసభలో అధికార పక్ష సభ్యులు కూడా విపక్ష సభ్యుల ఆందోళనకు కౌంటర్‌గా నినాదాలుచేసారు. దీనితో సభా ధ్యక్షుడు ఉపరాష్ట్రపతి సిపిరాధాకృష్ణన్ సభను బుధవారానికి వాయిదా వేసారు. అంతకుముందు విపక్ష సభ్యులతో స్పీకర్ ఓంబిర్లా సమావేశం అయి సభసజావుగా సాగేందుకు సహకరించాలని, నీట్‌పై చర్చించేందుకు ప్రభుత్వం అంగీకరించిందని చెప్పారు. సభా సమావేశాలకుముందు ఇండియా కూటమి నాయకులంతా ఖర్గే ఛాంబర్‌లో సమావేశం అయి ఉభసభలలో అధికార పార్టీని నిలదీయాలని నిర్ణయించారు. బుధవారం పార్లమెంటు కాంప్లెక్స్‌లోనే అజాద్ సమాజ్‌పార్టీ కాన్షీరామ్ విభాగం ఎంపి చంద్రశేఖర్ ఆజాద్ ఆకస్మిక నిరసనకు దిగారు. కేంద్రమంత్రి ధర్మేంద్రప్రధాన్ రాజీనామాచేయాలని నిరసన తెలుపుతూ బైఠాయించారు. అలాగే పార్లమెంటు బయట ఆప్ ఎంపిలు కూడా నిరసన నిర్వహించారు. ఆప్ ఎంపి సంజయ్‌సింగ్ ఆధ్వర్యంలో పోలీసు లాఠీఛార్జికి నిరసనగా ఇతర పార్టీనేతలతోకలిసి నిరసన తెలిపారు.

# దేశంలోనే ఆదర్శంగా మంగళగిరి

>> ఈరోజుతో ఆ భయం పోతుంది, భూమిపై శాశ్వత హక్కును కూటమి ప్రభుత్వం కల్పిస్తుంది. సుమారు వెయ్యికోట్ల విలువైన భూమిని ఈరోజు అందిస్తున్నాం. మీ భూమిని ఇకపై కుటుంబ అవసరాలకు బ్యాంకులో పెట్టి లోన్ తీసుకోవచ్చు. ఎవరు వచ్చినా మీ భూమిని తీసుకోలేరు.

**ప్రజలు ఇచ్చిన బలమే ముందుకు నడిపిస్తోంది..**

2019 ఎన్నికల తర్వాత అనేక అవమానాలు ఎదుర్కొన్నాను. కొడుకును గెలిపించుకోలేకపోయావని కొందరు మా నాన్నను అవమానించారు. ఎన్నికలకు ముందు నేను గతంలో ఓటమిపాలైన 5300 పక్కన ఒక్క సున్నా పెట్టి గెలిపించమని చెప్పా. ఎవరూ ఊహించని విధంగా రాష్ట్రంలో టాప్ 3 మెజారిటీ ఇచ్చారు. మీరిచ్చిన బలమే ఇప్పుడు నన్ను ముందుకు నడిపిస్తోంది. కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి జోడెడ్ల బండిలా సాగుతున్నాయి. మంగళగిరిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, 24గంటలు తాగునీరు, పార్కులు, శ్మశానాల అభివృద్ధి వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం. రాష్ట్రస్థాయిలో 4వేల పెన్షన్, తల్లికి వందనం, స్త్రీశక్తి, అన్నక్యాంటీన్లు వంటివి అమలు చేస్తున్నాం. ప్రజలంతా ఒక విషయం గుర్తుపెట్టుకోవాలి. గతంలో రాష్ట్ర ఆదాయం రూపాయి అయితే ఖర్చు 1.60పైసలు ఉండేది. గత రెండేళ్లుగా అహర్నిశలు కష్టపడి పరిశ్రమలు తెచ్చి, ఆగిపోయిన పనులు ప్రారంభించాం. ఇప్పటికీ రూపాయి ఆదాయానికి ఖర్చు 1.40పైసలుగా ఉంది. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకోవడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. ఎన్నికల సమయంలో బట్టలు పెట్టి పట్టాలిస్తానన్న ప్రధాన హామీని నేడు నెరవేర్చా. ఎపిలో టిడిపి, జనసేన, బిజెపి కలిసికట్టుగా పనిచేస్తున్నాయి. ఢిల్లీలో ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు ఉన్నాయి. ప్రస్తుతం రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలంటే కేంద్రం సహకారం అవసరం. ప్రధానిమంత్రి మోడీజీ అన్నివిధాలుగా సహకారం అందిస్తున్నారు. విశాఖపట్నం రైల్వే జోన్‌కల నెరవేర్చారు. పోలవరం, అమరావతికి నిధులిచ్చారు. అమరావతికి చట్టబద్ధత కల్పించారు. బాబుగారిని తప్పుడు కేసులో జైలుకు పంపినపుడు అన్నగా నిలబడతా అని పవనన్న భరోసా ఇచ్చారు. ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటా. రాష్ట్రాన్ని సరైన దారిలో పెట్టేందుకు అందరం కలిసి పనిచేస్తున్నాం.

మీరిచ్చిన బాధ్యతను పద్ధతి ప్రకారం ముందుకు తీసుకెళ్తున్నాం. అభివృద్ధి, సంక్షేమంతో పాటు మన పిల్లలకు ఇక్కడే ఉద్యోగాలు కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నా. మంగళగిరి అభివృద్ధికి అన్నివిధాలు సహాయ, సహకారాలు అందిస్తున్న మోడీజీ, చంద్రబాబు, పవనన్నకు ధన్యవాదాలు. పట్టాల పంపిణీకి ముందుకు మూడు పార్టీల నాయకులు మీ ఇళ్లకు వచ్చారు. ఒక కప్పు కాఫీ కూడా తీసుకోలేదు. పారదర్శకంగా వాస్తవ లబ్ధిదారులకు ఈరోజు పట్టాలు పంపిణీ చేస్తున్నాం, మీ అందరి కోసం పనిచేస్తున్న ప్రజాప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని మంత్రి లోకేష్ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్ధయ్య, జనసేన ఇన్చార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు, టిడిపి సీనియర్ నేతలు పోతినేని శ్రీనివాసరావు, వల్లభనేని వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# వర్షసూచన

>> మంగళ, బుధ వారాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముందని.. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముందని వాతావరణ శాఖ అంచనావేసింది. ఇక గురువారం వర్షాలతో పాటు గంటకు 40-50 కిలోమీటర్ల వేగముతో ఈదురుగాలులు కూడా వీచే అవకాశముందని స్పష్టం చేసింది. ఇక రాయలసీమలోనూ రాబోయే మూడు రోజులు తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. మంగళ, బుధవారంలో వర్షంతో పాటు గంటకు 40-50 కిలోమీటర్ల వేగముతో, గురువారం గంటకు 30-40 కిలోమీటర్ల వేగముతో ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

## వారం - వర్జ్యం

22-07-2026, బుధవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయణం
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం, పుష్యమి కార్తె
నవమి పూర్తి,
స్వాతి పూర్తి
వర్జ్యం : తె.5.18-ఉ.7.05
దు. ఉ.11.47-మ.12.39
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** ఏపనిని చేపట్టినా ఆటంకాలు ఎదురై చికాకు కలిగిస్తాయి. దీర్ఘకాలికి సమస్యలు తీరి ఊరటచెందుతారు.

**వృషభం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. ఇంటియందు శుభ కార్యాలు నిర్వహిస్తారు. ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**మిథునం:** నిలకడ లేని గెలుపుకన్నా దైవాన్ని బాగా నమ్ముకొని లాభపడతారు. కలిగిన దానితో తృప్తి పడుతారు.

**కర్కాటకం :** ఇంట్లో ఒకరి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. పాలసీ రెన్యువల్ పట్ల అప్రమత్తత వహించండి.

**సింహం:** ఎల్లవేళల సలహాలను తీసుకొనే వారివద్ద కాకుండా మరొక నిపుణుని సలహాలు తీసుకోవటం వలన లాభపడతారు.

**కన్య :** భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. రాజకీయ రంగాలలోని వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది.

**తుల :** ఆర్థికముగా పరిస్థితి బాగున్నా ఖర్చు అధికమవుతుంది. సుదూర ప్రాంతముల లోని వారియొక్క క్షేమ సమాచారం తెలుసుకుంటారు.

**వృశ్చికం:** ఇతరుల కార్యకలాపాలు, వారికి సహాయ సహకారాలు అందించటంతోనే కాలం గడుస్తుంది. ఉద్యోగాలు సానుకూలంగా ఉంటాయి.

**ధనుస్సు:** జీవితంలో ముఖ్యము అని భావించే కార్యక్రమాలను ప్రారంభించ టానికి విశేషంగా కృషిచేసి కొంత పురోభివృద్ధి సాధిస్తారు.

**మకరం:** బాధ్యతయుతంగా ప్రవర్తించి కార్యాలయంలో గౌరవం పెంపొందించు కుంటారు. ఆర్థిక వ్యవహారాలు మధ్యస్థంగా ఉంటాయి.

**కుంభం:** మీలో దాగి వున్న నైపుణ్యం వెలుగులోకి వస్తుంది. కుటుంబ విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

**మీనం :** బ్యాంకు లావాదేవీలలోని తేడాలను, లోపములను పరిశీలించుకొని లాభపడతారు. వివాహ యత్నాలు ఫలిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రధాని నివాసం ముట్టడి.. ఉద్రిక్తం

>> ఈ ర్యాలీతో ఢిల్లీ వీధులన్నీ ఉద్రిక్తంగా మారాయి. కేంద్ర ప్రభుత్వంపై దాడిని మరింత ఉధృతం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు మంగళవారం ప్రధాని అధికారిక నివాసం లోక్ కల్యాణ్ మార్గ్ వైపు నిరసన ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ వాద్రా, కే.సి. వేణుగోపాల్, పవన్ ఖేరా తదితరులు ఈ నిరసనలో పాల్గొన్నారు. అనంతరం వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విద్యార్థులపై జరిగిన పోలీసు చర్యకు బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోడీతో పాటు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కొనసాగుతున్న ఆందోళనలకు మద్దతుగా ఈ నిరసన చేపట్టినట్లు తెలిపారు. రాహుల్ గాంధీ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో స్పందిస్తూ, "నిన్న యువ విద్యార్థులపై జరిగిన క్రూరమైన పోలీసు చర్యకు ప్రధాని మోదీ సమాధానం చెప్పాలి. ప్రభుత్వం బాధ్యత వహించేందుకు సిద్ధంగా లేదు. పార్లమెంట్‌లో కూడా ఈ అంశంపై చర్చించేందుకు నిరాకరిస్తోంది. దేశ యువత భవిష్యత్తును నాశనం చేసినందుకు ప్రధాని, కేంద్ర హోంమంత్రి రాజీనామా చేయాలని పేర్కొన్నారు. నిరసన సందర్భంగా కాంగ్రెస్ నేతలు, పోలీసుల మధ్య తోపులాట చోటుచేసుకున్నట్లు వైరల్ అయిన దృశ్యాల్లో కనిపించింది. ప్రధానినివాసంముందునుంచి రాహుల్‌ను తరలించే సమయంలో పోలీసులు రాహుల్‌పై దురుసుగా వ్యవహరించారనినేతలు ఆరోపించారు. రాహుల్ ముక్కునుంచి రక్తంకారిన దృశ్యాలను పార్టీ వైరల్‌చేసింది. అంతకుముందు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలు రామ్ మనోహర్ లోహియా (ఆర్ఎంఎల్) ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు. సోమవారం పార్లమెంట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జి చేయడంతో పలువురు గాయపడిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన ప్రకటనలో, పోలీసుల దౌర్జన్యం, లాఠీచార్జిలో గాయపడిన విద్యార్థులను రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, కే.సి. వేణుగోపాల్ పరామర్శించారు. దేశ విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతుండగా, తమ హక్కుల కోసం గొంతెత్తిన వారిపై లాఠీలు ఎత్తడం అత్యంత దురదృష్టకరం. ప్రశ్నపత్రాల లీకేజీకి ప్రభుత్వం బాధ్యత వహించి, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని పార్టీ పేర్కొంది. పార్లమెంట్ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడిన రాహుల్ గాంధీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసి విద్యార్థుల సమస్యపై సభలో చర్చ నిర్వహించాలని కోరామని తెలిపారు. దీనికి స్పందించిన స్పీకర్ ప్రభుత్వం అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారని, దీంతో పార్లమెంట్‌లో చర్చ కూడా ప్రభుత్వ అనుమతిపైనే ఆధారపడుతోందని ఆయన విమర్శించారు. ఇది విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అత్యంత కీలకమైన అంశం. యువతపై ఇలాంటి దాడులు జరగడం భారతీయ విలువలకు విరుద్ధం. జరిగిన ఘటనపై ప్రధాని మోదీ ఇప్పటికీ క్షమాపణ చెప్పలేదని రాహుల్ గాంధీ ఆరోపించారు. కాగా, పరీక్షా వ్యవస్థలో జరిగిన అవకతవకలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్న నిరసనకారులు ముందురోజు పార్లమెంట్ వైపు వెళ్లేందుకు ప్రయత్నించగా, పోలీసులు బాష్పవాయు గోళాలు ప్రయోగించి, లాఠీచార్జి చేసి వారిని అడ్డుకున్నారు. ఈ ఘటనలో పలువురు పోలీసులు, నిరసనకారులు గాయపడ్డారు. ప్రస్తుతం నిరసనకారులు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన కొనసాగిస్తున్నారు. ఇదిలా ఉంటే బైఠాయింపులో పాల్గొన్న కాంగ్రెస్‌నేతలనందరినీ వివిధ పోలీస్‌స్టేషన్లకు తరలించి తదనంతరం విడుదలచేసారు.

**రాహుల్‌గాంధీతో నిరసనలోనే కేంద్ర మంత్రి చర్చలు..!**

మోడీ నివాసం ముందు బైఠాయించిన కాంగ్రెస్ నేతలతో ప్రత్యేకించి రాహుల్‌గాంధీతో కేంద్ర మంత్రి జితేంద్రసింగ్ చర్చలుజరిపారు. పార్లమెంటులో చర్చించాలని, నీట్ లీకేజికి బాధ్యులైనవారిపై కఠిన చర్యలుండాలని, నీట్ లోపాలు, సిజెపి కార్యకర్తలపై లాఠీఛార్జి అంశాలపై పార్లమెంటులో విస్తృతంగా చర్చించాలని రాహుల్ గాంధీ స్పష్టంచేసారు. సిజెపి ర్యాలీలోనిర్వహించిన లాఠీ ఛార్జికి ప్రధానిమోడీ క్షమాపణలు చెప్పాలని రాహుల్ డిమాండ్‌చేసారు. దేశ విద్యావ్యవస్థలో సంస్కరణలురావాలని, పేపర్ లీకేజిలకు వ్యతిరేకంగా యువత నిరసన తెలుపుతుండగా వారిపై లాఠీ ఛార్జిజరిగిందని తెలిపారు.

**రాహుల్‌రహస్య ఆపరేషన్ సక్సెస్?..!**

హటాత్తుగా ఇచ్చిన పిలుపుతో మోడీ నివాసం ముందు కాంగ్రెస్‌నేతలు ఎంపిలు నాయకులు నిర్వహించిన ముట్టడి విజయవంతం కావడం రాహుల్ నిర్వహించిన రహస్య ఆపరేషన్ అని తెలుస్తోంది. ముందు 10 రాజాజీ మార్గ్‌లోని ఖర్గే నివాసానికి చేరిన నేతలు ఎఐసిసి అధ్యక్షుడు 84వ జన్మదినశుభాకాంక్షలు తెలియజేసేందుకు చేరుకున్నారు. అక్కడినుంచి సుమారు 2.3 కిలోమీటర్ల దూరంలోనే ఉన్న 7,లోక్‌కల్యాణ్‌మార్గ్‌లోని ప్రధాని నివాసానికి కాంగ్రెస్ నేతలు హటాత్తుగాచేరుకుని నిరసన చేపట్టారు. తొలుత విజయ్‌చౌక్‌వరకూ నిరసన ర్యాలీ చేపట్టాలని కాంగ్రెస్ నిర్ణయించింది సమాచారం ముందుగానే లీక్ అవడంతో పోలీసులు అడ్డుకుంటారనే అంచనాతో ప్లాన్‌మార్చి ప్రధానిమోడీనివాసం ముందు బైఠాయింపును నిర్వహించారు. ఖర్గే పుట్టినరోజుకు భోజనానికి వస్తున్నట్లుగా భావించిన భద్రతా అధికారులకు ఎలాటి అనుమానం రాలేదు. అలాగే ఇంటెలిజెన్స్ వర్గాలు కూడా ముందుగా పసిగట్టలేకపోయాయి. నీట్ పేపర్ లీక్కు వ్యతిరేకంగా బొద్దింకల జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఉద్యమాన్ని కాంగ్రెస్ హైజాక్ చేసింది. సోమవారం యువ విద్యార్థులు, బొద్దింకల పార్టీ నాయకులపై దృష్టి సారించిన ఈ ఉద్యమం.. మంగళవారం రాహుల్ గాంధీ వైపు మళ్లడంతో చర్చ తీవ్రరూపం దాల్చింది. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల నేతృత్వంలో పలువురు కాంగ్రెస్ ఎంపీలు, రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రధానమంత్రి నివాసానికి చేరుకున్నారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడమే తన ఏకైక డిమాండ్ అని రాహుల్ గాంధీ ప్రకటించారు. ఒకవేళ ఇది జరగకపోతే రాత్రంతా ప్రధానమంత్రి నివాసం బయటే గడుపుతానని ప్రకటించారు. ప్రధానమంత్రి నివాసం బయట నిలబడి ఉన్న కాంగ్రెస్ నాయకుడు జైరామ్ రమేష్ మాట్లాడుతూ 120 మంది ఎంపీలు తనతో ఉన్నారని పేర్కొన్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్, కేరళ ముఖ్యమంత్రి వీడీ సతీసన్ కూడా చేరుకున్నారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి జితేంద్ర సింగ్ బయటకు వచ్చి రాహుల్ గాంధీని కలిసి డిమాండ్లను పరిశీలిస్తామని చెప్పారు. అంతేకాకుండా నీట్ పేపర్ లీక్ విషయంపై సభలో చర్చిస్తామని తెలిపారు. అయితే రాహుల్ గాంధీ తాను తన డిమాండ్లకు కట్టుబడి ఉన్నానని స్పష్టంగా చెప్పారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు తాను ఇక్కడి నుంచి వెళ్లనని అన్నారు. అంతేకాకుండా తాను రాత్రికి ఇక్కడే ఉంటానని కూడా తెలిపారు.

## కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో

# మంత్రి అచ్చెన్నాయుడు భేటీ

## ఎపి రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధిపై చర్చ

**విజయవాడ, జులై 21,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఢిల్లీ పర్యటనలో ఉన్న రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ రంగం అభివృద్ధి, రైతుల సంక్షేమం, పంటలకు గిట్టుబాటు ధరలు, వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లు, మార్కెటింగ్ సదుపాయాల బలోపేతం, రైతుల ఆదాయాన్ని పెంచే చర్యలు, వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధి తదితర కీలక అంశాలపై ఇరువురు నేతలు విస్తృతంగా చర్చించారు. రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు మంత్రి అచ్చెన్నాయుడు వివరించారు. సిఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు సకాలంలో అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రైతులకు సాగు సమయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవసాయ శాఖ పనిచేస్తోందని, రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని వివరించారు.

# కొవిడ్ నిరోధానికి ఏర్పాట్లు ముమ్మరం

>> ఉండాలని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని దశల వారీ కార్యాచర ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులను కార్యదర్శి ఆదేశించారు. రాష్ట్రంలోని 17 బోధనాసుపత్రుల్లో మొత్తం 255 ప్రత్యేక కోవిడ్ పడకలను సిద్ధం చేశారు. సెకండరీ ఆసుపత్రుల్లోనూ అవసరమైతే వినియోగించేందుకు ప్రత్యేక పడకలను కేటాయించేందుకు ఏర్పాటు జరిగాయి బోధనాసుపత్రుల్లో 6,77,936 ట్రిపుల్ లేయర్ మాస్కులు, కేంద్ర ఔషధ నిల్వ కేంద్రాల్లో మరో 5.26 లక్షల మాస్కులు ఉన్నాయి. అదనంగా 58,790 ఎన్95 మాస్కులు, 4,436 పిపిఇ కిట్లు, 2,572 శానిటైజర్లు అందుబాటులో ఉంచారు. కోవిడ్ చికిత్సకు అవసరమైన యాంటీబయాటిక్స్, ఐవీ ఫ్లూయిడ్స్ తదితర మందుల నిల్వలు కూడా తగిన స్థాయిలో ఉన్నాయని అధికారులు తెలిపారు. రెమిడిసివిర్ ఇంజెక్షన్లు, టెస్టింగ్ కిట్లు, శానిటైజర్లు తదితర అత్యవసర సామగ్రిని వెంటనే కొనుగోలు చేసేందుకు ఆసుపత్రుల సూపరింటెండెంట్లకు లోకల్ పర్చేజ్ అధికారాలు కల్పిస్తూ డిఎంఇ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రస్థాయి సరఫరా కోసం వేచి చూడకుండా అవసరమైన సామగ్రిని స్థానికంగానే సమకూర్చుకునే వెసులుబాటు కల్పించడంతో అత్యవసర పరిస్థితుల్లో స్పందన మరింత వేగవంతం కానుంది. ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా ..51,700 ఆర్ఎన్ఏ ఎక్స్‌ట్రాక్షన్ కిట్లు, 27,552 ఆర్టీపీసీఆర్ కిట్లు,, పిసిఆర్ టిప్స్, ఫిల్టర్ టిప్స్, మైక్రో ట్యూబ్స్, నైట్రైల్ గ్లౌవ్స్ కొనుగోళ్లకు ఏపీఎంఎస్ఐడీసీ ఆర్డర్లు జారీ చేసింది. అదనంగా ప్రతి ఆసుపత్రికి 50 చొప్పున రెమిడిసివిర్ ఇంజెక్షన్లు అందించే చర్యలు చేపట్టింది. మైక్రో ట్యూబ్స్, నైట్రైల్ గ్లౌవ్స్ సరఫరా తుది దశకు చేరుకోగా, పిసిఆర్ స్ట్రిప్స్, ఫిల్టర్ టిప్స్ పంపిణీ ప్రారంభమైంది..

# గుంటూరులో కరోనా కలకలం

## జిజిహెచ్‌లో మూడు కొత్త కేసులు నమోదు

**గుంటూరు మెడికల్, జులై 21, ప్రభాతవార్త:** గుంటూరు జిల్లాలో మరోసారి కరోనా కేసులు నమోదవడంతో ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. గుంటూరు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి (జిజిహెచ్) వైరాలజీ పరిశోధనా ప్రయోగశాలలో నిర్వహించిన ఆర్‌టీపీసీఆర్ పరీక్షల్లో ముగ్గురికి కరోనా నిర్ధారణ అయింది. దీంతో జిల్లాలో ప్రస్తుతం యాక్టివ్ కరోనా కేసుల సంఖ్య నాలుగుకు చేరింది. వైద్యుల వివరాల ప్రకారం, కరోనా నిర్ధారణ అయిన వారిలో మంగళగిరి, బాపట్ల, మేడికొండూరు ప్రాంతాలకు చెందిన ఒక్కొక్కరు ఉన్నారు. వీరిలో బాపట్లకు చెందిన వ్యక్తి బాపట్ల ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా, మేడికొండూరుకు చెందిన వ్యక్తి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండటంతో హోం ఐసోలేషన్‌లో ఉంచి వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నారు. మంగళగిరికి చెందిన వ్యక్తికికూడా తగిన వైద్య సేవలు అందిస్తూ ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# నేటి నుండి 'తల్లికి వందనం' ఖాతాల్లోకి నగదు!

**విజయవాడ.జులై21, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని పేద విద్యార్థుల తల్లులకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'తల్లికి వందనం' పథకం నిధుల పంపిణీ ప్రక్రియ జూలై 22నుంచి షురూ కానుంది. ఒకటి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న అర్హులైన విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.13 వేల చొప్పున నగదు జమ కానుంది. ఈ నెల 22 నుంచి 24వ తేదీల లోపు దశలవారీగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లోకి నేరుగా ఈ నిధులు చేరనున్నాయి.

**అప్రమత్తంగా ఉండాల్సిందే.**

ఇదే అదనుగా సైబర్ నేరగాళ్లు 'తల్లికి వందనం' పేరుతో పంపిణీ చేసే అనుమానాస్పద లింకుల పట్ల లబ్ధిదారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని పోలీస్ ఉన్నతాధికారులు సూచించారు. "మీ ఖాతాలో డబ్బులు పడాలంటే ఈ లింక్‌పై క్లిక్ చేయండి ' లేదా' వెంటనే యాప్ ఇన్‌స్టాల్ చేసుకోండి" అంటూ మొబైల్ ఫోన్లకు వచ్చే ఫేక్ మెసేజ్‌లను నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. వాటిని క్లిక్ చేస్తే అకౌంట్లలో ఉన్న సొమ్ము మొత్తం సైబర్ దొంగల పాలయ్యే ప్రమాదం ఉందన్నారు.

వాహిని గత వారంపుస్తకాలపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
ఒంగోలు

fb.com/vaartha Digital

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

22-7-2026 బుధవారం సంపుటి: 32 సంచిక: 172 పేజీలు: 12 వెల: 6.50

నేటి నుండి 'తల్లికి వందనం' ఖాతాల్లోకి నగదు! 2లో
ఉపరాష్ట్రపతితో కేంద్ర, రాష్ట్ర మంత్రులు భేటీ

## ప్రధాని నివాసం ముట్టడి

# ఉద్రిక్తం



ఢిల్లీలో మంగళవారం రాహుల్ గాంధీని అదుపులోకి తీసుకుని తరలిస్తున్న పోలీసులు

రాహుల్‌నాయకత్వంలో పెద్ద ఎత్తున ధర్నా

పాల్గొన్న ఖర్గే, ప్రియాంక, వేణుగోపాల్ తదితరులు

విద్యార్థులపై చర్యకు ప్రధాని జవాబు చెప్పాలని, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్

పోలీసుల లాఠీఛార్జి, బాష్పవాయు ప్రయోగం

రాహుల్ సహా నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు

తోపులాటలో రాహుల్ ముక్కునుంచి కారిన రక్తం

**న్యూఢిల్లీ, జులై 21:** నీట్‌పరీక్షల్లో లోపాలపై కాక్రోచ్‌జనతాపార్టీచేపట్టిన సంసద్‌ర్యాలీలో సిజెపి కార్యకర్తలపై లాఠీఛార్జిని తీవ్రంగా నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ నివాసాన్ని ముట్టడించేందుకు కాంగ్రెస్ పార్టీ ర్యాలీ తీసింది. మంగళవారం జరిగిన >>2



రాహుల్‌గాంధీతో కేంద్ర మంత్రి జితేందర్ చర్చలు

## కొనసాగిన 'కాక్రోచ్' నిరసనలు

**న్యూఢిల్లీ, జులై 21:** నీట్ వైఫల్యాలు, సిజెపి కార్యకర్తలపై లాఠీఛార్జికి నిరసనగా ఆ పార్టీ ఛీఫ్ అభిజిత్ దీప్కేఆధ్వర్యంలో మంగళవారంకూడా జంతర్‌మంతర్‌వద్ద నిరసనలు కొనసాగాయి. కాగా లాఠిఛార్జిలో గాయపడిన విద్యార్థులందరినీ స్థానిక రామ్‌మనోహర్‌లోహియా ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. వీరిలో ఒకవిద్యార్థినిని ఐసియులో ఉంచి చికిత్స జరుపుతున్నారు. ఇదిలా ఉంటే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సిజెపి కేడర్‌నున ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్, కాంగ్రెస్ ఎంపిలు రాహుల్, ప్రియాంక, కెసి వేణుగోపాల్; జైరామ్‌రమేష్ వంటి వారు పరామర్శించి ధైర్యం చెప్పారు.



# ఇక యుఎఇ ఆహార పెట్టుబడులు

సిఎం చంద్రబాబు, యుఎఇ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ సమక్షంలో ఎంఒయు

ఫ్లోర్ మాస్టర్స్ ఇంటర్నేషనల్ రూ. 100 కోట్ల పెట్టుబడులు

తొలుత చిత్తూరులో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్

ఆహార శుద్ధిలో పలు కంపెనీల ఏర్పాటుకు యుఎఇ అంగీకారం



మంగళవారం సచివాలయంలో సిఎం చంద్రబాబు, యుఎఇ మంత్రి అబ్దుల్లాబిన్ తౌక్ అల్ మర్రీ సమక్షంలో ఎంఒయు కుదుర్చుకున్న దృశ్యం

**విజయవాడ జూలై 21,ప్రభాతవార్తప్రతినిధి:** ఈ యేడాది దావోస్ లోని ప్రపంచ ఆర్థిక సదస్సులో కుదుర్చుకున్న మరో ఒప్పందం ఇవాళ సాకారమైంది. యుఎఇ ఫుడ్ క్లస్టర్ ద్వారా ఎపిలోని ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఎగుమతులు, వాణిజ్యం, పెట్టుబడులను పెట్టేలా ఎపి ఇడిబియుఎఇకి చెందిన ఫుడ్ క్లస్టర్ మధ్య అవగాహనా ఒప్పందం కుదిరింది. ఈమేరకు రాష్ట్ర సచివాలయంలో సిఎం చంద్రబాబు నాయుడు, యుఎఇ ఆర్థిక, పర్యాటక విభాగం మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ సమక్షంలో ఎంఓయూ కుదుర్చుకున్నారు. ఎపిలో యుఎఇ ఫుడ్ క్లస్టర్ ద్వారా పెద్ద ఎత్తున ఉద్యాన ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతులు, విదేశీ వాణిజ్యం సహా యూఏఈకి చెందిన సంస్థలు పెట్టుబడులు పెట్టేలా ఈ ఒప్పందం కుదిరింది. ఫుడ్ క్లస్టర్ ఏర్పాటుపై ఎపి సచివాలయంలో సిఎం చంద్రబాబుతో యుఎఇ ప్రతినిధుల బృందం చర్చలు జరిపింది. ఈ యేడాది జనవరిలో దావోస్ పర్యటనలో ఎపిలో ఫుడ్ క్లస్టర్ ఏర్పాటుకు సంబంధించి యుఎఇ సంసిద్ధత వ్యక్తం చేసింది. ఆహారశుద్ధి రంగంలో ఎపిలో వ్యాల్యూ చైన్ ఏర్పాటు చేయాలని యుఎఇ నిర్ణయించింది.

ఇందుకోసం ఎపి ప్రభుత్వం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం ఏర్పాటు చేస్తూ ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. మామిడి, అరటి, కోకో లాంటి వివిధ ఉద్యాన ఉత్పత్తులకు సంబంధించి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, విలువ జోడించిన ఉత్పత్తుల ఎగుమతులు, వాణిజ్యం లాంటి అంశాల్లో ఈ ఎంఓయూ సహకరించనుంది. ఈ ఒప్పందంలో తొలి అడుగుగా యూఏఈకి చెందిన ఫ్లోర్ మాస్టర్స్ ఇంటర్నేషనల్ సంస్థ ఎపిలోని చిత్తూరులో రూ.100కోట్లను పెట్టుబడిగాపెట్టేందుకు ముందుకు వచ్చింది.

చిత్తూరు జిల్లా, గంగాధర నెల్లూరులో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయనున్న ఈ సంస్థ ప్రపంచ శ్రేణి ఉత్పత్తులను తయారు చేయనుంది. దుబాయ్, యుఎఇ కేంద్రంగా పనిచేస్తున్న ఫ్లోర్ మాస్టర్స్ ఇంటర్నేషనల్ సంస్థ దాదాపు 25 దేశాలకు తమ ఉత్పత్తులను ఎగుమతి చేస్తోంది. ఎపిలో ఏర్పాటు చేయనున్న ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ నుంచికూడా అంతర్జాతీయ మార్కెట్లకు ఉత్పత్తులను ఎగుమతి చేయ >>2

## నేడు ఢిల్లీకి సిఎం చంద్రబాబు

**భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభానికి ప్రధానిని ఆహ్వానించనున్న సిఎం**

**విజయవాడ జులై 21,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు బుధవారం ఢిల్లీ వెళ్లనున్నారు. ప్రధాని నరేంద్ర మోడీతో పాటు పలువురు కేంద్రమంత్రులను సిఎం చంద్రబాబు కలవనున్నారు. విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్మితమైన అల్లూరి సీతారామరాజు విమానాశ్రయం ఆగస్టు 1వ తేదీన ప్రారంభం కానుంది. దీన్ని ప్రధాని మోడీ చేతులు మీదుగా ప్రారంభించనున్నారు. ఈనేపథ్యంలో సిఎం చంద్రబాబు ఢిల్లీవెళ్లి ప్రధానిని ఆహ్వానించనున్నారు. అనంతరం కేంద్ర హోంమంత్రి అమిత్‌షానుకూడా సిఎం చంద్రబాబు కలవనున్నారు. అదేవిధంగా కేంద్రమంత్రులు పియూష్ గోయల్, మనోహర్‌లాల్ ఖట్టర్, సిఆర్ పాటిల్‌నుకూడా సిఎం చంద్రబాబు కలిసే అవకాశం ఉంది. సిఎం చంద్రబాబు బుధవారం ఉదయం 07.30 గంటలకు అమరావతి నుంచి బయలుదేరి 10.00 గంటలకు ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకుంటారు. ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులను కలిసిన అనంతరం రేపు ఢిల్లీలోనే ముఖ్యమంత్రి బసచేస్తారు. ఢిల్లీలో కార్యక్రమాలను ముగించుకుని గురువారం ఉదయం సచివాలయానికి చేరుకుంటారు.



## పార్లమెంటులో మళ్లీ గందరగోళం

**నీట్, అయోధ్యపై చర్చకు విపక్షాల పట్టు**

**ఉభయ సభలు నేటికి వాయిదా**

**న్యూఢిల్లీ,జులై 21:** పార్లమెంటు రెండోరోజు సమావేశాల్లోను ఉభయసభలు నిరసనలతో దద్దరిల్లాయి. నీట్ లోపాలపై ఆందోళనచేస్తున్న బొద్దింకలపార్టీ కార్యకర్తలు, ఆందోళన కారులపై లాఠీఛార్జి, అమానుషంపై చర్చించాలని, అయోధ్య విరాళాల చోరీకేసును చర్చకు పెట్టాలని కోరుతూ విపక్షాలు పట్టుబట్టాయి. ఉభయ సభలు ప్రారంభంనుంచే విపక్ష నేతలు బ్యానర్లు చేతబట్టి నిరసనలతో మారుమోగించారు. విద్యామంత్రి ధర్మేంద్రప్రధాన్ రాజీనామాచేయాలని, ప్రధానిమోడీ విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ ఇతర పక్షాలనాయకులు డిమాండ్ చేసారు. లోక్‌సభ ఉదయం 11 గంటలకు ప్రారంభం కాగానే విపక్ష సభ్యులు నీట్ పేపర్‌లీక్‌పై నినాదాలు ప్రారంభించారు. అలాగే సిజెపి కార్యకర్తలపై లాఠీఛార్జి సిగ్గుసిగ్గు అంటూ నిరసన తెలిపారు. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా విపక్ష సభ్యులను పదేపదే వారిస్తూ వారివారి సీట్లలోకి వెళ్లి కూర్చోవాలంటూ విజ్ఞప్తిచేసారు. ఎంతసేపటికీ సభ్యులునిరసన విరమించకపోవడంతో మధ్యాహ్నం వరకూ బిర్లా సమావేశా లను వాయిదా వేసారు. >>2



## 3 రోజులు భారీ వర్షసూచన

**విజయవాడ. జులై21,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ మూడు రోజుల పాటు వర్షాలు పడతాయని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ కీలక సూచనలు జారీ చేసింది. రాష్ట్రంలో రాబోయే మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఉత్తర బంగాళా ఖాతంలోని ఉపరితల ద్రోణి పశ్చిమ మధ్య బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్‌పై ఉన్న ఉపరితల ఆవర్తనం నుండి, దక్షిణ ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, దక్షిణ రాజస్థాన్, గుజరాత్‌ల మీదుగా ఈశాన్య అరేబియా సముద్రం వరకు సముద్ర మట్టానికి 3.1 నుండి 5.8 కిలోమీటర్ల ఎత్తులో విస్తరించి ఉందని. దీని ప్రభావంతో రాష్ట్రంలో రాబోయే మూడు రోజులుపాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలుకురిసే అవకాశం ఉందని తెలిపింది. వాతావరణశాఖ ప్రకారం.. రేపు, ఎల్లుండి పలుజిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముంది. అలాగే వర్షాలు కరిసే సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగముతో బలమైన ఈదురుగాలులు కూడా వీచే అవకాశముంది. దక్షికోస్తాంధ్ర జిల్లాలో >>2

# దేశంలోనే ఆదర్శంగా మంగళగిరి




మంగళవారం 'మన ఇల్లు-మన లోకేష్' కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మంత్రి లోకేష్

ప్రతి ఎన్నికల హామీ అమలు చేస్తున్నాం

'మన ఇల్లు - మన లోకేష్' కార్యక్రమంలో 3 వేల మందికి శాశ్వత పట్టాలు పంపిణీ

బట్టలుపెట్టి పట్టాలిస్తానన్న ప్రధాన హామీని నెరవేర్చా: మంత్రి లోకేష్

**విజయవాడ,జులై 21,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చే దిశగా కూటమి అడుగులు వేస్తుందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేసారు.ప్రజా సంక్షేమం కోసం సిఎం చంద్రబాబు స్ఫూర్తితో ప్రతి విషయంలో కార్యచరణ చేపట్టామన్నారు. మంగళగిరి ప్రజలకు ఎల్లప్పుడూ అండగాఉంటా, ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తా అన్నారు. అన్నిరంగాల్లో మంగళగిరి నెం.1గా నిలబడాలి. భారతదేశంలోనే మంగళగిరిని ఆదర్శ నియోజకవర్గంగా తయారు చేయాలన్నదే తన ధ్యేయమని పేర్కొన్నారు. 'మన ఇల్లు - మన లోకేష్' కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సభలో మంగళగిరి, తాడేపల్లి మండలాలకు చెందిన పేదలకు శాశ్వత పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 2024 ఎన్నికల తర్వాత మంగళగిరి ప్రజలే నా నమ్మకమయ్యారు. 2019 ఎన్నికల్లో నేను స్థానిక ప్రజలను అర్థం చేసుకునేలోపు ఎన్నికలు అయిపోయాయి, ఫలితంగా 5,300 ఓట్లతో ఓడిపోయాను. రెండురోజులు బాధపడినా మీ మనసు గెలవాలని ఆనాటి నుంచి నా ప్రయాణం ప్రారంభించా. ఐదేళ్లలో ఎప్పుడు ఎవరిని కలిసినా మా భూమికి శాశ్వత హక్కు కావాలని అడుగుతూ వచ్చారు. ఒకేసారి అందరి భూములను రెగ్యులరైజ్ చేయలేను, అధికారంలోకి వచ్చాక ఐదేళ్లలో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటానని చెప్పాను. ఈరోజు 3వేలమందికి శాశ్వత పట్టాలు అందజేస్తున్నాం. దశాబ్దాలుగా ఇక్కడి ప్రజలు ఎవరు వచ్చి తమ ఇళ్లు, స్థలాలు లాగేసుకుంటారోనని భయంతో బతికారు, >>2



## కొవిడ్ నిరోధానికి ఏర్పాట్లు ముమ్మరం

**చికిత్స, పరీక్షలకు పూర్తి సన్నాహాలు**

**విజయవాడ. జులై21,ప్రభాతవార్తప్రతినిధి:**రాష్ట్రంలో నమోదవుతున్న కోవిడ్ కేసుల నేపథ్యంలో ముందుజాగ్రత్త చర్యలను వైద్య, ఆరోగ్య శాఖ మరింత వేగవంతం చేసింది. కేసుల సంఖ్యపై ఎప్పటికప్పుడు నిఘా కొనసాగిస్తూనే, అనుమానితులకు పరీక్షలు, బాధితులకు తక్షణ చికిత్స అందించేలా ప్రభుత్వాసుపత్రులను పూర్తిస్థాయిలో సిద్ధం చేస్తోంది. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు పరీక్షల కిట్లు, మందులు, ప్రత్యేక పడకలు, రక్షణ సామగ్రి, అత్యవసర ఔషధాలను అందుబాటులో ఉంచేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. గత వారం మంత్రి నిర్వహించిన సమీక్షా సమావేశంలో ప్రజలు కోవిడ్‌పై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అయితే వైద్య శాఖ మాత్రం ఏమాత్రం నిరక్ష్యం లేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. అనుమానిత లక్షణాలు కనిపించిన వారికి వెంటనే పరీక్షలునిర్వహించి, అవసరమైన చికిత్స అందించేలా అన్ని ప్రభుత్వాసుపత్రులను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఈ మేరకు వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి వీరపాండియన్ యధావిధిగా రోజూ వారీ చర్యల్లో మాదిరిగానే మంగళవారం కూడా డీఎస్‌హెచ్ డాక్టర్ చక్రధర్‌బాబు, డిఎంఇ డాక్టర్ విష్ణువర్ధన్, ప్రజారోగ్య శాఖ, ఏపీఎంఎస్ఐడీసీ తదితర విభాగాల అధికారులతో వర్చువల్ సమీక్ష నిర్వహించి సన్నద్ధత పై చర్చించారు. కోవిడ్‌ను సమర్థంగా ఎదుర్కొనేందుకు అందరూ సిద్ధంగా >>2

గుంటూరులో కరోనా కలకలం
జిజిహెచ్‌లో మూడు కొత్త కేసులు నమోదు 2లో

## తమ్మినేనికి హైకోర్టులో ఎదురు దెబ్బ

**విజయవాడ.జులై21.ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీ సీనియర్ నేత, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంకు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో సోమవారం మరో ఎదురుదెబ్బ తగిలింది. నకిలీ పత్రాలతో భూకబ్జా చేశారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆయనతో పాటు కుటుంబ సభ్యులు ప్రస్తుతం అరెస్టు భయంతో పరారీలో ఉన్నారు. ఈ నేపథ్యంలో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ తమ్మినేని సీతారాం హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేశారు. దీనిపై ఇవాళ విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం.. కేసు క్వాష్ చేసేందుకు మాత్రం నిరాకరించింది. ఈ కేసు దర్యాప్తు ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని హైకోర్టు తెలిపింది. కాబట్టి ఈ దశలో జోక్యం చేసుకునేందుకు ఆసక్తి చూపలేదు. అయితే తమ్మినేనికి మరో ఆప్షన్ మాత్రం ఇచ్చింది. అరెస్టు భయం ఉంటే ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకోవచ్చని సూచించింది. దీంతో తమ్మినేని ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ కేసులో తదుపరి విచారణను జులై 29కి వాయిదా పడింది. తమ్మినేని సీతారాంపై పోలీసులు నకిలీ పత్రాలను ఉపయోగించి సుమారు రూ.4 కోట్ల విలువైన భూమిని తన కుమారుడి పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకున్నారనే ఆరోపణలతో కేసు నమోదు చేశారు. దీంతో ఇవాళ తెల్లవారుజామునే ఆముదాలవలసలోని ఇంటి నుంచి అజ్ఞాతంలోకి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది.



మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్రమంత్రి అచ్చెన్నాయుడు తదితరులు

## ముడి పొగాకుపై జిఎస్టీ 28శాతానికి తగ్గించాలి

**కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు రాష్ట్ర మంత్రులు, ఎంపీల వినతి**

**శ్రీకాకుళం, జులై 21 ప్రభాతవార్త :** సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, సహచర మంత్రులు, ఎంపీలతో కలసి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ని పార్లమెంట్‌లో కలిసి ముడి పొగాకుపై ప్రస్తుతం అమలులో ఉన్న 40 శాతం జిఎస్టీని 28 శాతానికి తగ్గించాలనికోరుతూ వినతిపత్రంఅందజేశారు. రాష్ట్రంలో పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లి, >>2

22-7pg4_22-7pg4.qxd 21/Jul/26 10:33 PM Page 1



వార్త

పువ్వు ఎంత అందంగా ఉన్నా పరిమళంలేకపోతే అది వ్యర్థమే. అలాగే క్రియాశూన్యమైన మాటలు వినడానికి ఎంత సొంపుగా ఉన్నా నిష్ప్రయోజనమే.

న-మెకాలే

# ఆకలి మరణాలను అదుపు చేయలేమా?

***భారత దేశంలో జరిగే ఆకలి మరణాలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కప్పి పుచ్చుతున్నాయని అనేక మంది అభిప్రాయాలు వ్యక్తం చేస్తు న్నారు. ఒకవ్యక్తి ఆకలితో మరణించినప్పుడు, పోస్టుమార్టమ్ నివేదికలో మరణానికి గల కారణాన్ని పోషకాహార లోపంతో వచ్చిన గుండె వైఫల్యం లేదా అతి సారవ్యాధి అని రాస్తారే తప్ప నేరుగా ఆకలిచావు అని నమోదు చేయరని రైట్టుఫుడ్ క్యాంపియన్ వంటి సంస్థలు చెబుతున్నాయి. భారతదేశంలో జరుగుతున్న ఆకలిచావులను ఈ నేపథ్యంలో చూడాలి. ప్రపంచవ్యాప్తంగా పేదరికానికి, ఆకలి మరణాలకు పెట్టుబడి దారీ, భూస్వామ్య వ్యవస్థలే కారణం. ఈ వ్యవస్థల స్థానం లో నూతన ప్రజాతంత్ర వ్యవస్థలు, సోషలిస్టు వ్యవస్థలు ఏర్పడినప్పుడే పేదరికం తొలిగి ఆకలిమరణాలు ఆగుతాయి. అందుకు వెనుకబడిన దేశాల, పెట్టుబడి దారీ దేశాల ప్రజలు నేటివ్యవస్థల మార్పు కోసం ఉద్యమించాలి.***

**బొల్లిముంత సాంబశివరావు**

పెట్టుబడిదారీ వ్యవస్థ పేదలను, ధనికులను సృష్టిస్తుంది. కష్టజీవులు, కార్మికులు ఉత్పత్తుల ద్వారా సంప దలు సృష్టించినా దానిపై హక్కు లేక పేదరికంలో మగ్గుతున్నారు. ఏ కష్టం చేయని వారు సంపన్నులు అయ్యారు. పెట్టుబడిదారులుగా మారిన వీరు అనేక దేశాల్లో పారిశ్రామిక రంగాన్ని తమ గుప్పెట్లో పెట్టుకున్నారు. వెనుకబడిన దేశాల్లో సేద్యం చేయని భూకామందుల వద్ద భూమి పోగుబడి ఉంది. సేద్యం చేసే గ్రామీణ పేదలు భూమికి దూరం అయ్యారు. ఈ నేపథ్యంలోనే ప్రజల మధ్య ఆర్థిక వ్యత్యాసాలు తీవ్రమైనాయి. పెట్టుబడిదారీ వ్యవస్థ సృష్టించిన ఆర్థిక వ్యత్యాసాల వల్ల మొత్తం ప్రపంచ సంపదలో 10 శాతం కుబేరుల వద్ద 75శాతం సంపద ఉంటే, 90 శాతం ప్రజల వద్ద 25శాతం సంపద మాత్రమే ఉంది. అత్యంత ధనవంతులైన 1శాతం కుబేరుల వద్ద37శాతం పైగాసంపద పోగుబడి ఉంది. ప్రపంచంలో 100 బిలియన్ల అమెరికా డాలర్ల కంటే ఎక్కువ సంపద కలిగిన వారి సంఖ్య 15 శాతానికి చేరింది. ఎలన్మస్క్ 936 బిలియన్ యుఎస్ డాలర్లు, లారీపేజ్ 299 బిలియన్ డాలర్లు, సెర్గీబ్రిన్ 275 బిలియన్ డాలర్లు, మైఖేల్డెల్ 229 బిలియన్ డాలర్లు, జెఫ్బె జోస్ 225 బిలియన్ డాలర్లతో ప్రపంచటాప్ ఐదుగురు కుబేరులుగా ఉన్నారు. భారతదేశంలో అత్యధిక ఆర్థిక అస, మానతలు ఉన్నట్లు, ప్రపంచ అసమానతల నివేదిక తెలిపింది. టాప్ 10శాతం కుబేరుల వద్ద దేశం మొత్తం సంపదలో 65శాతం ఉండగా, వీరిలో ఒకశాతం అత్యంత కుబేరుల వద్ద ఏకంగా 40శాతం సంపద ఉంది. దిగువ 50 శాతం ప్రజల వద్ద కేవలం 15శాతం సంపద ఉంది. పెట్టుబడిదారీ విధానాల ఫలితంగా ప్రపంచంలో ఆర్థిక అసమానతలతో పాటు సంపద కొద్ది మంది వద్ద పోగుబడి ఉండటం వల్ల ప్రపంచంలో పేదరికం తీవ్రంగాఉంది. ప్రపంచజనాభా లోని 70కోట్లకు పైగా ప్రజలు అంతర్జాతీయ దారిద్ర్యరేఖ ప్రకారం తీవ్ర పేదరికంలో ఉన్నారు.రోజుకి మూడుఅమెరికా డాలర్లు, భారతీయ కరెన్సీలో 250 రూపాయల కంటే తక్కువ ఆదాయంతో జీవించే వారిని తీవ్ర పేదరికంలో ఉన్నవారిగా అంతర్జాతీయ సంస్థలైన ఐక్యరాజ్యసమితి, ప్రపంచ బ్యాంక్ పరిగణిస్తున్నాయి. సబ్సహారా ఆఫ్రికా ప్రాంతం అత్యంత పేద ప్రాంతం. అక్కడ సుమారు 4కోట్ల, 30 లక్షల మంది తీవ్ర పేదరికంలో ఉన్నారు. భారత దేశం పేద జనాభా సంఖ్యరీత్యా ప్రపంచంలో మొదటి స్థానంలో ఉంది.దేశంలో 23.4 కోట్ల మంది తీవ్ర పేదరికంలో మగ్గుతున్నారని ఐక్యరాజ్య సమితి నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. రోజు వారి ఆదాయం మూడు డాలర్లకన్నా తక్కువ ఉన్నవారిని ప్రామాణికంగా తీసుకుంటే, భారతదేశంలో తీవ్రపేదరికంలో ఉన్నవారి సంఖ్య చాలా ఎక్కువగా ఉంటుంది. దేశం రోజు మూడు డాలర్ల ఆదాయం అత్యధిక ప్రజలకు లభించకపోవడమే అందుకు కారణం. భారతదేశంలో, పాకిస్థాన్, ఇథియోపియా, నైజీరియా దేశాలకన్నా పేదలు ఎక్కువగా ఉన్నారు. సంపద వ్యత్యాసాల వల్ల ప్రజలు



పేదరికంలో మగ్గుతూ ఆకలితో అలమటిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం సుమారు 90 లక్షల మంది ప్రజలు ఆకలితో మరణిస్తున్నారు. ఐక్యరాజ్యసమితి ,వివిధ అంతర్జాతీయ సంస్థల నివేదికల ప్రకారం ఈ గణాంకాలు నమోదు అయ్యాయి. ప్రతిరోజు ప్రపంచవ్యాప్తంగా 25 వేల మంది ఆకలి వల్ల మరణిస్తున్నారు. యుద్ధాలు, అంతర్గత కలహాలు నడుస్తున్న దేశాల్లోనే ఆకలి వల్ల వేలాది మంది చనిపోతూన్నారని ఆక్స్ఫాం నివేదిక పేర్కొంది. ఆకలి మరణాలలో మూడింట ఒకవంతు (30లక్షల మంది ) 5 సంవత్సరాలలోపు ఉన్న చిన్న పిల్లలే ఉంటున్నారు. తీవ్ర ఆహార లోపం వల్ల పిల్లల రోగనిరోధక శక్తి క్షీ ణించి, సాధారణ వ్యాధులు కూడా ప్రాణాంతకం అవుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం 73.3కోట్లమంది ప్రతిరోజు రాత్రిపూట ఆకలితో నిద్రపోతున్నారు.సూడాన్, పాలస్తీనా(గాజా) దక్షి ణ సూడాన్ ,హైతీ, మాలి వంటి దేశాల్లో కరవు పరిస్థితులు అత్యంత ఆందోళనకరంగా ఉన్నాయి. 2030 నాటికి ఆకలి రహిత ప్రపంచం అనే ఐక్యరాజ్యసమితి లక్ష్యం నెరవేరేపరి స్థితి కనుచూపు మేర కల్పించడంలేదు. భారతదేశంలోతాజా గ్లోబల్ హంగర్ ఇండెక్స్ ప్రపంచవ్యాప్తంగా సర్వేచేసిన123 దేశాల్లో, భారతదేశం ఆకలిసూచిలో 102వ స్థానంలోఉంది. మన దేశానికి లభించిన 25.8స్కోర్తో ఆకలి పోషకాహార లోపం తీవ్రతను తీవ్రమైనదిగా వర్గీకరించారు. దేశ జనాభాలో అవసరమైన క్యాలరీల ఆహారం లభించని వారు 12 శాతంగా ఉన్నారు. 5 ఏళ్లలోపు పిల్లల్లో వయస్సుకు తగ్గ ఎత్తులేని పిల్లలు32.9శాతంగా ఉన్నారు. ప్రతి ముగ్గురులో ఒకరు ఎత్తుకు తగ్గ బరువు లేరు. తీవ్రపోషకాహార లోపం ఉన్నపిల్లలు 18.7శాతం ఉన్నారు. ఎన్ఎఫ్హెచ్ఎస్ నివేదిక ప్రకారం దేశంలో 50 మంది గర్భిణీలుస్త్రీలు, కౌమార బాలికలు రక్తహీనతతో బాధపడుతున్నారు. ఐక్య రాజ్యసమితి నివేదిక ప్రకారం భారతదేశంలో తీవ్ర పోషకాహార లోపం వల్ల 5సంవత్సరాలలోపు పిల్లలు ఏటామూడు లక్షలకుపైగా చనిపోతున్నారు.భారతదేశంలో ప్రత్యక్షంగా ఆకలిలేక అన్నం లేక చనిపోయిన వారి మరణాలు నమోదు కాలేదని, దేశంలో ఆకలి చావులు లేవని కేంద్రప్రభుత్వం చెబుతున్నది. కాని అంతర్జాతీయ సంస్థలు (యునిసెఫ్, ఎఫ్ఎఒ) వివిధ స్వచ్ఛంద సంస్థల పరిశోధనల ప్రకారం తీవ్రమైన పోషకాహార లోపం వల్ల ఏర్పడే అనారోగ్య సమస్యల వల్ల భారత్లో ఏటా లక్షలాది మంది మరణిస్తున్నారు. భారత దేశంలో జరిగే ఆకలి మరణాలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కప్పి పుచ్చుతున్నాయని అనేక మంది అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఒకవ్యక్తి ఆకలితో మరణించినప్పుడు, పోస్టుమార్టమ్ నివేదికలో మరణానికి గల కారణాన్ని పోషకాహార లోపంతో వచ్చిన గుండె వైఫల్యం లేదా అతి సారవ్యాధి అని రాస్తారే తప్ప నేరుగా ఆకలిచావు అని నమోదు చేయరని రైట్టుఫుడ్ క్యాంపియన్ వంటి సంస్థలు చెబుతున్నాయి. భారతదేశంలో జరుగుతున్న ఆకలిచావులను ఈ నేపథ్యంలో చూడాలి. ప్రపంచవ్యాప్తంగా పేదరికానికి, ఆకలి మరణాలకు పెట్టుబడి దారీ, భూస్వామ్య వ్యవస్థలే కారణం. ఈ వ్యవస్థల స్థానం లో నూతన ప్రజాతంత్ర వ్యవస్థలు, సోషలిస్టు వ్యవస్థలు ఏర్పడినప్పుడే పేదరికం తొలిగి ఆకలిమరణాలు ఆగుతాయి. అందుకు వెనుకబడిన దేశాల, పెట్టుబడి దారీ దేశాల

# కోవిడ్‌కు దారేది?

కోవిడ్ వచ్చేసిందనో, వచ్చేస్తోందనే భయపడదామా? ముందు జాగ్రత్తలతో అప్రమత్తమవుదామా? అంటే ఎంతో మంది రెండో దానికే ప్రాధాన్యత నిస్తారు. కానీ తెలిసీ తెలియని పరిస్థితుల్లో మరెంతో మంది అంతర్లీనంగా భయపడి వణికిపోతుంటారు. ఏదిఏమైనా 'కోవిడ్' భూతం మళ్లీ నేరుగానో మరో రూపంలోనో మానవాళి మధ్యన చేరినట్లే ఉంది. దేశవ్యాప్తంగా దాదాపు 500 కేసులకిపైగా కోవిడ్ పాజిటివ్ వచ్చినా అక్కడక్కడ ఆ లక్షణాలున్న రోగాలు బయటపడుతున్నాయి. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో దాదాపు కోవిడ్ రోగ లక్షణాలకు దగ్గరగా ఉన్నా కొన్ని లక్షణాలు రోగులను భయభ్రాంతుల్ని చేస్తున్న సమాచారం విస్తృతంగా ఉంది. అలా అని కరోనా వ్యాప్తి జరగదని కానీ, జరుగలేదనీ కానీ ధృవీకరించే సమాచారమేదీ అందుబాటులో లేదు. ఈ మధ్య ఆంధ్రప్రదేశ్‌లో కోవిడ్ పరీక్షలు చేసినప్పుడు కొంత మందికి పాజిటివ్ రావడంతో ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది. నెల్లూరు ఎన్టీఆర్ జిల్లా, తూర్పుగోదావరి జిల్లాలో ఈ వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరగడంతో ఆ ప్రాంతంలో కొంత అలజడి బయలుదేరింది. మళ్లీ మాస్కుల దుమ్ము దులుపుతున్నారు. నెల్లూరు జిల్లా వెంకటాచలం మండల నిడిగుంట పాలెంకు చెందిన మూడేళ్ల బాలుడు కేన్సర్ చికిత్స కోసం పుదుచ్చేరి వెళ్లగా అక్కడ కరోనా సోకినట్లు వైద్యులు ధృవీకరించారు. అతని బంధువులందరికీ 'నెగిటివ్ అని తేలడంతో కొద్దిగా ఊపిరి పీల్చుకున్నారు. ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మండలం రోలపాడు నివాసం 13 ఏళ్ల బాలిక 'కిడ్నీ' వ్యాధితో విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో చేరగా ఆమెకూ 'కోవిడ్ పాజిటివ్' ధృవీకరణతో ఆ రాష్ట్రమంతా అప్రమత్తమైంది. సాధారణ వ్యక్తులెవరికీ 'కోవిడ్' పాజిటివ్ రాకపోవడం మంచిదైంది. లేకుంటే సాధారణ జనంలో అనవసరంపు ఆందోళనలు మొదలయ్యేవి. ఆంధ్ర రాష్ట్రంలో జూన్ 26 నుంచి జులై 19 మధ్యకాలంలో 19 కోవిడ్ కేసులు చికిత్సలో ఉండగా నాలుగు మరణాలు నమోదయ్యాయి. అయితే తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటి లక్షణాలున్న ఒక్క కేసుకూడా నమోదవలేదు. దాంతో తెలంగాణ ప్రభుత్వం కాస్త ఊపిరి పీల్చుకుంది. కోవిడ్ లక్షణాలు స్వల్పంగా కనిపించినా హోమ్ ఐసోలేషన్‌లో ఉన్నవారెవరికీ పాజిటివ్ రాలేదు. తీవ్రమైన దీర్ఘకాల వ్యాధులు ఉన్నవారే వ్యాధి నిరోధక శక్తి తగ్గి కోవిడ్ బారినపడ్డారు. ఈ కారణాల చేత మరో కోవిడ్ 'వేవ్'వచ్చిందనే ఆరోపణలను వైద్యులు కొట్టి పారేస్తున్నారు. అయితే వర్షాకాలం రీత్యా జ్వరాలు, ఫ్లూ, దగ్గు, జలుబు వంటి సాధారణ అనారోగ్య లక్షణాలపై ఆస్పత్రులకు వెళ్తున్నారు. తొలి దశలోనే వ్యాధినిరోధకత చికిత్స తీసుకోవడం మంచిది. కోవిడ్ వైరస్‌లో స్వల్ప మ్యూటేషన్‌ల కారణంగా క్లస్టర్లుగా మాత్రమే కోవిడ్ వ్యాప్తిని గుర్తిస్తున్నట్లు డాక్టర్లు చెబుతున్నారు. ఈ కేసుల విస్తృత వ్యాప్తి నేపథ్యంలో ఒమిక్రాన్ సబ్‌వేరియంట్‌పై నిర్ధారణ జరిగాకనే వైద్యాధికారులు వాటి నమూనాలను జీనోమ్ సీక్వెన్సింగ్‌కు పంపారు. మహారాష్ట్ర, కేరళ, గుజరాత్, ఆంధ్రప్రదేశ్‌లోనూ కోవిడ్ కేసులు పెరగడంతో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. కానీ ప్రజల్లో కోవిడ్ నాలుగో వేవ్‌ను చూడబోతున్నామా?అనే ఆందోళనతో ఉన్నారు. అదేంకాదు కానీ కేవలం స్కాటర్ట్ ట్రాన్స్‌మిషన్‌గా శాస్త్రజ్ఞులు పేర్కొంటున్నారు. మహారాష్ట్రలో 48కేసులు ఆంధ్రప్రదేశ్‌లో 12 కేసులున్నాయి.చాలా కేసులు ఇతర వ్యాధులకు టెస్ట్ చేస్తున్న సందర్భాల్లో బయటపడినవే. ప్రముఖ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులన్నీ ఏరుగ్మతకు శస్త్రచికిత్స చేయాల్సినా ఆ సందర్భంలోనూ కోవిడ్ టెస్ట్ తప్పనిసరి చేస్తున్నారు. అలాబయటపడినవే ఈ కొన్నీ కూడా. కోవిడ్‌కు పునఃప్రవేశం లేదని చెప్పున్న శాస్త్రజ్ఞులు సైతం వాటి నుంచి వచ్చిన కొత్త వేరియంట్‌లకు అవే లక్షణాలున్నా కరోనా వైరస్‌అంతప్రమాదం కాదని చెబుతున్నారు. ఈ మాట కోవిడ్ రోగులకు వర ప్రసాదంగా ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 73దేశాల్లో పాజిటివిటీ రేటు 11శాతానికి చేరినట్లు లెక్క. ఇప్పటికీ ఆలస్యం లేదు. జాగ్రత్తలు తీసుకోవడంలో తప్పులేదు. సాధారణ జ్వరాలే అయినా చికిత్సకు వెళ్లాలి. వృద్ధులు డయాబిటిస్, బి.పి, గుండె జబ్బులున్నవారు 'మాస్క్' ధరించడం అలవాటు చేసుకోవాలి. సర్వైలెన్స్, జీనోమ్ సీక్వెన్సింగ్‌ను కొనసాగించాల్సిన బాధ్యత ప్రభుత్వంమీద ఉంది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆక్సిజన్ బెడ్‌లు, ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లను సిద్ధంగా ఉంచుకోవాలి.మాస్క్, శానిటైజర్, టెస్ట్ అత్యవసరం. కోవిడ్‌తో కలిసి బతకడం ఇంత క్రితమే అలవాటయింది. కనుక అదేదారిలో ఈసారి కూడా వైద్యచికిత్సలు, సామాజిక జాగ్రత్తలు తీసుకోవాలి. గతంలో కోవిడ్ బాధితులకు తర్వాత క్రమంలో డెంగీ లక్షణాలు వస్తుంటాయని కూడా కొన్ని అధ్యయనాలున్నాయి. ఈకారణం చేత డెంగీ వ్యాధిసోకిగా నాలుగు రోజులకు తగ్గిపోతుందిలే! అని అశ్రద్ధ చేసేందుకు వీలులేదు. దేశంలో డెంగీ వ్యాధి నివారణకు 'క్యూడెంగా' అనే కొత్త టీకా త్వరలో భారత్‌లో విడుదల కాబోతోంది.జపాన్‌కు చెందిన తకేడా బయోఫార్మస్యూటికల్స్ సేవలు అభినందించాల్సిందే. ప్రపంచవ్యాప్తంగా డెంగీ కేసుల్లో మూడోవంతు భారత్‌లోనే నమోదవుతున్నందున భారతీయులకీ టీకా వర ప్రసాదమే. మనదేశంలో ఆమోదం పొందిన తొలి డెంగీ టీకాను స్వాగతిద్దాం. ఒక్కోసారి పుట్టిన వైరస్ మళ్లీమళ్లీ సోకే అవకాశం ఉన్నందున వ్యాధి నివారణ కన్నా వ్యాధి నిరోధకత మేలు. సింగపూర్, ఆగ్నేయాసియా దేశాలలో విస్తృతంగా ఉన్న ఒమిక్రాన్ ఆర్ఎఫ్ 5 వేరియంట్ కోవిడ్ వైరస్ భారత్‌లోకి ఎలా ప్రవేశించిందో భారత్ పరిశీలించి చర్యలు తీసుకోవాలి.

నిన్నటి తప్పుల గురించి కానీ రేపు రాబోయే కష్టం గురించి కానీ దిగులుపడడమే అతి గొప్ప కాలహరణం.



యం.కె. గాంధీ

నేర్చుకున్నదాంట్లో ఒక గ్రాము ఆచరణలో పెట్టేందుకు పది గ్రాముల ఇంగిత జ్ఞానం అవసరం.



ఆల్బర్ట్ కామూ

# నీటి ప్రాజెక్టులతోనైనా రైతుల కష్టాలు తీరుతాయా?

**దాడిశెట్టి శ్యామ్ కుమార్**

దేశంలో ప్రస్తుతం వర్షాభావ పరిస్థితి సాధారణ స్థాయి కన్నా తక్కువగా ఉండడం వలన వ్యవసాయరంగంపై ఆధారపడిన రైతాంగం వర్షం లేకపోవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉందనిపిస్తుంది. ఈ క్రమంలో నీటివనరులపై ఆధారపడాల్సి వచ్చినా బోర్లు చెరువులు కుంటల్లో నీరు అడుగంటి పోవడం నీటి కరువు తలపించే విధంగా ఉన్నందున వ్యవసాయ రంగంలో ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న అతి ముఖ్యమైన సమస్యగా ఉంటుంది. వర్షాభావం అనుకున్న స్థాయిలో లేకపోవడం ఒక ఎత్తుఅయితే, ప్రస్తుతం నైరుతి రుతుపవనాల ప్రభావం అంతగా వ్యవసాయ రంగంపై ప్రభావం చూపకపోవడం మరోఎత్తుఅవుతున్నది. దీనికి తోడు సూపర్ ఎల్నినో వాతావరణ ప్రభావం కూడా ఉన్నట్టు చర్చ జరుగుతోంది. తద్వారా రైతులు జూన్ మాసంలో ఖరీఫ్ పంటలు వేసుకునేందుకు పెట్టుబడి పెట్టి పొలాన్ని చదును చేసి విత్తనాలను నాటే సమయంలో వర్షాలు అనుకున్న స్థాయిలో కురవకపోవడం ముఖ్యంగా వరి పొలానికి కావలసిన నీరు తగినంత నిలువ లేకపోవడం వ్యవసాయంపై ఆధారపడి జీవించే రైతాంగానికి ప్రస్తుత పరిస్థితులు అనుకూలంగా లేకపోవడం నిరాశను కలిగిస్తున్నాయి. వరి, మొక్కజొన్న పత్తి లాంటి వాటిని పండించడానికి జూన్ మాసం నుండి అనుకూలంగా ఉన్నప్పటికీ, ఎల్నినో ప్రభావం అధికంగా ఉండడం ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలో వ్యాపార వాణిజ్య పంటలను పండించే రైతులు సాగు నీరు లేక వ్యవసాయ సేద్యానికి అనుకూలంగా లేని పరిస్థితులను ఎదుర్కోవాల్సివస్తున్నది. ఈ ఏడాది వర్షాకాలంలో సాధారణ వర్షపాతం కూడా లేకపోవడం వ్యవసాయ రంగంపై ప్రతికూల ప్రభావాన్ని చూపెడుతున్నాయి. సాగు నీటితో పాటు ప్రజలకుసరిపడా త్రాగునీరు లేకపోవడం నీటి నిల్వలు క్రమంగా తగ్గిపోతుండడం విచారకరం. ఈ క్రమంలో ప్రత్యామ్నాయ పంటలను పండించాలి అనుకున్న రైతులు సంకోచిస్తున్నారు. ఇప్పటికే వరినాట్లు వేసి వర్షంకోసం ఎదురు చూస్తున్నరైతులు వేరేపంటలు వేయడానికి ముందుకుపోలేకపోతున్నారు. మొక్కజొన్న పత్తిలాంటి పంటలను సాగుబడి చేయాలన్నా కావలసిన భూగర్భనీటినిల్వలు ఎండిపోతుండంతో ఇలాంటి గడ్డు పరిస్థితుల్లో ఏ పంటను వెయ్యాలోఅర్థంకాని పరిస్థితిలో కొందరు రైతులు సందిగ్ధంలో ఉంటున్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో సైతం నీటి ఎద్దడి నెలకొని బావులు చెరువులు కుంటలు ఎండి పోవడం వలన త్రాగు నీటితో పాటు సాగునీరు కూడా ఇప్పట్లో అనుకూలంగా లేకపోవడంతో ప్రత్యామ్నాయంగా ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన నీటి ప్రాజెక్టుల మీద రైతులతో పాటు ప్రజానీకంకొండంత ఆశలు పెట్టుకుంటున్నారు. ముఖ్యంగా శ్రీశైలం నాగార్జున సాగర్ కాళేశ్వరం లాంటి భారీనీటి ప్రాజెక్టులు తెలంగాణలో ఉన్నప్పటికీ,దేవాదుల ప్రాజెక్టు తప్పమిగతా ప్రాజెక్టుల నుండి మరింతగా జలాశయాలు విడుదల కావలసి ఉంది అనే చర్చజరుగుతుంది. అయితే కరవు పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని రాజకీయాల కతీతంగా కారణాలేవైనా ఇంతకాలం నీటిని ఎత్తిపోయలేని కాళేశ్వరం ప్రాజెక్ట్ లోపాలను సరిదిద్ది అవసరమైన నీటిని అందించేందుకు ప్రభుత్వాల ప్రయత్నాలు ముమ్మరంగా కొనసాగుతాయనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నవారు లేకపోలేదు. త్వరితగతిన పనులు సఫలమైతే త్రాగునీటికి సాగునీటికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండగలదని అభిప్రాయపడుతున్న వారులేకపోలేదు. ప్రస్తుతం దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు తెలంగాణలో కొంతమేర సహకరిస్తుందని అనుకున్నప్పటికీ గత రెండు మూడుసంవత్సరాల నుండి కారణాలేవైనా కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు త్రాగునీరు సాగునీరును అందించలేని పరిస్థితిలోఉండడం గమనార్హం. గతంలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రైతులకు తెలంగాణ ప్రాంతానికి విరివిగా నీరు అందించింది అని చెప్తున్నారు కానీకాళేశ్వరం ప్రాజెక్టు స్థితిగతుల గురించి నిపుణులతో లోపాలను సవరించే విధానంలో ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉండడం కొంత ఆశాజనకంగా కనబడుతుంది. ఒకవేళ కరవుపరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఇలానే కొనసాగితే ఎలాంటి పరిస్థితులనైనా తట్టుకొని ప్రాజెక్టులనుండి వీలైనంత త్వరగా నీటిని ఎత్తిపోతల ద్వారా తెలంగాణకు కరవు నుండి విముక్తి కలిగించే దిశగా రాజకీయాల కతీతంగా ప్రభుత్వాలు కూడా సానుకూలంగా ఆలోచించడం శుభ పరిణామం. రాష్ట్రంలో ఎక్కువ శాతం ప్రజలువ్యవసాయంపై ఆధారపడి జీవిస్తుంటారు అలాంటి వ్యవసాయాధారిత రైతాంగానికి ఖరీఫ్,రబీ కాలాలు చాలా ముఖ్యమైనవి వర్షాకాలంలో అంత జూన్ మాసం నుండి ఖరీఫ్ సీజన్ ప్రారంభదశ నుండి పండించవలసినపంటలు అవసరమైన నీరులేకపోవడంతో వర్షాభావం తక్కువ ఉండడంతో కొంతమంది నాటువేయడానికి కూడా వెనుకంజ వేస్తున్నారు.వేసిన విత్తనాలు సరిగామొలకెత్తని పరిస్థితు లు నెలకొంటున్నాయి. ఏది ఏమైనప్పటికీ రైతులకు ఖరీఫ్ సీజన్ జూన్మాసం నుండి ఆగస్టు వరకు వ్యవసాయానికి అనుకూలం అయినప్పటి కనీసంసెప్టెంబర్ నెల వరకైనా కరవుపీడిత ప్రాంతాల్లో పంటలు పండించాలంటే అవసరమైన పూర్తిసాగునీరు అందాల్సి ఉంటుంది. తద్వారా ఖరీఫ్ పంటలను రైతులు చేయగలిగితే ఆహార ఉత్పత్తులతో రైతులకు లాభసాటిగా ఉండడమే కాకుండా ప్రజలకు ఆహారధాన్యాల కొరత సమస్య తీరిపోతుందేమో అయితే అక్టోబర్ డిసెంబర్ మధ్యలో రబీసీజన్ప్రారంభమవుతుంది. కాబట్టి పూర్తిస్థాయిలో ఈలోపే సాగునీరు తాగు నీరు అందాల్సిన అవసరం ఉంటుంది. తద్వారా రైతులు కనీసం రబీ సీజన్‌లలోనైనా పంటలను పండించేందుకు సన్నద్ధంగా ఉండగలుగుతారు. అందుకు వర్షభావం కూడా అనుకూలంగా ఉండాలి లేకుంటే ప్రాజెక్టులనుండివచ్చేసాగు నీరైనా వ్యవసాయ రంగానికి అందేలా చూడాలి. ●

# ప్రజావాక్కు



### అడుగు అంతరిక్ష విజయం వైపు

భారత్‌లో స్కైరూట్ ఏరోస్పేస్ అన్న ప్రైవేట్ సంస్థ ఆధ్వర్యంలో తొలి రాకెట్, విక్రమ్1 ప్రయోగం విజయవంతం కావడం ముదావహం. అటూ ఇటుగా పాతికేళ్ల వయస్సు యువశాస్త్రవేత్తల బృందం సాధించిన ఈ ఘనత భారత్ అంతరిక్ష రంగంలో కీలక మలుపు. 2020లో రోదసీ ప్రయోగాల,పరిశోధనల రంగంలోప్రైవేట్‌సంస్థలకు చోటిచ్చేలా భారత్ తన విధానాన్ని మార్చుకుంది. దేశ భద్రత తదితర కారణాలతో ప్రభుత్వానికే పరిమితమైన ఈ రంగంలోఇస్రో ఎన్నోవిజయాల్నినమోదు చేసినా,ప్రపంచ మార్కెట్లో మరింత దూసుకుపోయే అవకాశాల్ని అందిపుచ్చుకోవడానికి ప్రైవేట్‌భాగస్వామ్యం అవసరమని ప్రభుత్వం గుర్తించింది. అంతరిక్ష వాణిజ్యంలో దేశం వాటా కేవలం రెండు శాతమేఉండడం,వరుస విజయాలతో,వేరే దేశాలతోపోల్చినపుడు తక్కువఖర్చుతో విజయాల్ని నమోదు చెయ్యడం గమనంలోకి తీసుకుని ఎదిగే అవకాశాల్ని గుర్తించింది. ఇప్పుడు ఆదిశగా జరుగుతున్న ప్రయత్నాల్లో మొదటి విజయం లభించింది. అమెరికా, చైనాల సరసన మూడో దేశంగా నిలిచింది.

- డా.డి.వి.జి. శంకరరావు, విజయనగరం

### రక్షణ మార్గాలను ఏర్పాటు చేయాలి

తిరుపతి తిరుమల ఘాట్ రోడ్‌లో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పైనుండి బండ రాళ్ళు కిందికి పడే అవకాశం ఉంది. ఈ ఘాట్‌రోడ్‌లో నిత్యం బస్సులు లక్షల ప్రయాణీకుల్ని తీసుకువెళ్తాయి. ఏడాది పాటు ట్రాఫిక్ ఉంటుంది. దశాబ్ద కాలం నుండి ఈ ఘాట్ రోడ్, పైన కొండలు,మలుపులు పూర్తిగా చూసి దేశంలోని అత్యంత ప్రతిష్టాత్మక సాంకేతిక పరిజ్ఞానం ఉన్న నిపుణులు ఒక పూర్తి అభిప్రాయం ఇచ్చారు గనుక అప్పటినుండే ప్రమాద సూచన ఉన్నట్లు.నిపుణులు సూచించే రక్షణ మార్గాలు పక్కగా ఇంజనీ రింగ్ విభాగం చర్యలు చేపట్టాలి.

- బి. మేఘనాథం, విశాఖపట్నం

### ఆలోచించాల్సిందే..

పాలన ఎంత బాగా చేసినా ప్రజలకు ఎన్ని సంక్షేమ పథకాలు అందించినాకొంతకాలానికి ప్రభుత్వాలపై వ్యతిరేకత రావటం సహజం. ప్రజావ్యతిరేకత కారణంతోనే రాష్ట్రాలలో ప్రభుత్వాలు మారుతుంటాయి.ప్రభుత్వాలపై వ్యతిరేకతవచ్చినా పాలకులు పట్టించుకోకుండాప్రజల సమస్యలను పరిష్కరిస్తేనే ప్రజల్లో నమ్మకం పెరుగుతుంది.

- ఎమ్. జగన్నాథం, హైదరాబాద్

### మధుర జ్ఞాపకాలు

**ఒకప్పుడు** ఫోటోదిగాలంటే గంటల కొద్దీగామస్తాబయి స్టూడియోకు వెళ్లేవాళ్లం. సంబరం అంతలా ఉంటుంది మరి. నేడు దాదాపు అందరి దగ్గర అన్ని సౌకర్యాల గల స్మార్ట్‌ఫోన్ ఉంటుంది. దాంతో ఎన్ని కావాలంటే అన్నిఛాయాచిత్రాలు, వీడియోలు తీసుకోవచ్చు. బ్లాక్ అండ్ వైట్ నుంచి అనతికాలంలో ప్రగతి సాధిస్తున్న వైనంఅబ్బురపరుస్తుంది. ఏదిఏమైనప్పటికీ అప్పటి నుంచి ఫోటలకున్న విలువ అంతా ఇంతా కాదు. తిరునాళ్లలో జాతరల్లో అంతే కలియతిరిగి, ఫోటో తీయించకపోతే ఏదో వెలితిగా ఉంటుందంటే అతిశయోక్తికాదు. పాత జ్ఞాపకాల పెన్నిది అలనటి ఛాయాచిత్రాల, ఆల్బమ్‌ను చూస్తున్నంత సేపు ఎన్నో మధుర బంధాలు మాటలకందనిది, గుండెల్లో కూడుకట్టుకుంటాయి.

- ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

### నైతిక విలువలను నేర్పించాలి

**ప్రభుత్వ,** ప్రైవేటు విద్యాసంస్థలలో ఎల్కేజీ యూకేజీ నుండి డిగ్రీ స్థాయి వరకు విద్యార్థులకు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సోమవారం మధ్యాహ్నం విద్యార్థులకు నైతిక విలువల గురించి ఒక ప్రత్యేకమైన క్లాస్ బోధించాలి. విద్యార్థులను దండించడం, క్రమశిక్షణ నేర్పడం చాలా అవసరం. ఇది లేకపోవడం వలనసమాజంలోచాలా ఇబ్బందులుఎదురవుతున్నాయి. గురుకుల జూనియర్‌కళాశాలలో విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారు. కొన్నిచోట్ల స్మోకింగ్ మద్యం సేవించడం వ్యవసాయ బావులలో స్నానాలకు వెళ్లడం జరుగుతుంది. హౌస్ మాస్టర్ పర్మిషన్ లేకుండా బయట జులాయిగా తిరుగుతున్నారు. గురువులను గౌరవించడం, పూజించడం, నమస్కరించడం, సీనియర్లను గౌరవించడం,జూనియర్లను ప్రేమించడం, కుటుంబ సభ్యులను,పెద్దలను గౌరవించడం వంటి నైతిక విలువలను విద్యార్థులకు తప్పనిసరిగా నేర్పించాలి.

- కదురు శ్రీనివాస్, వరంగల్

### ప్రత్యామ్నాయ పంటలవైపు రైతులు

**పాలకుర్తి** జనగామ దారిలో ప్రయాణం చేస్తుంటే కలవరం అవుతున్నది. వాన చినుకుల మీద ఆధారపడి నాట్లు వేసిన భూములు కొన్ని బోరుబావులపైన ఆధారపడి వేసిన నాట్లు ఇవన్నీ దేనికి సంకేతం. మునుపటి బీడు తెలంగాణకే. ఇందులో ఎంత మాత్రం సందేహం లేదు. తెలంగాణ విశిష్ట పంటలవైపు రైతులను మళ్లించడం కనీసం ఒక అర ఎకరమైనా మునుగా వైపు మళ్లించడం చేయాలి.ఏడాది పాటు ఉపాధి హామీ స్థిరీకరణ సాధ్యం అవుతుంది. అంతే కాదు గ్రామీణా ఆర్థిక వ్యవస్థ కుప్పకూలకుండా ఉంటుంది.

-భారత అవినాష్, జనగామ

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్ (e-mail: editpage@vaartha.com)

# హైడ్రోజన్ రైళ్లు పట్టాలపై కొత్త మలుపు

**తిప్పర్తి శ్రీనివాస్**

భారతీయ రైల్వే చరిత్రలో మరో కీలక ఘట్టానికి నాంది పలికింది. శతాబ్దాలుగా దేశ ఆర్థిక, సామాజిక అభివృద్ధికి వెన్నెముకగా నిలిచిన రైల్వే వ్యవస్థ ఇప్పుడు పర్యావరణ పరిరక్షణ దిశగా మరింత ముందడుగు వేస్తోంది. దేశంలో తొలిసారిగా హైడ్రోజన్ ఇంధన ఆధారిత రైలును ప్రవేశపెట్టడం ద్వారా భారత రైల్వే రంగం సాంకేతిక పరివర్తనలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. ఇది కేవలం ఒక కొత్త రైలు ప్రారంభం మాత్రమే కాదు, భవిష్యత్‌లో స్వచ్ఛమైన, స్థిరమైన రవాణా వ్యవస్థ నిర్మాణానికి దిశానిర్దేశం చేసే పరిణామం. ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యం, శిలాజ ఇంధనాలపై ఆధారపడటం వంటి సమస్యలు మానవాళికి పెద్ద సవాళ్లుగా మారాయి. రవాణా రంగం కార్బన్ ఉద్గారాలకు ప్రధాన కారణాల్లో ఒకటిగా ఉంది. ఈ నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఇంధన వనరుల అన్వేషణ వేగవంతమైంది. సౌర, పవన విద్యుత్‌లతో పాటు హైడ్రోజన్ ఇంధనం భవిష్యత్తు శక్తి వనరుగా ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ క్రమంలో భారత రైల్వే హైడ్రోజన్ సాంకేతికతను స్వీకరించడం పర్యావరణ అనుకూల అభివృద్ధి వైపు ఒక సాహసోపేతమైన అడుగుగా భావించాలి. హైడ్రోజన్ రైళ్ల ప్రత్యేకత ఏమిటంటే ఇవి సంప్రదాయ డీజిల్ ఇంజిన్ల మాదిరిగా కాలుష్యకరమైన ఉద్గారాలను విడుదల చేయవు. హైడ్రోజన్ ఇంధన కణాలు (ఫ్యూయల్ సెల్స్) ద్వారా విద్యుత్తును ఉత్పత్తి చేసి రైలును నడిపిస్తాయి. ఈ ప్రక్రియలో ప్రధాన ఉపఉత్పత్తిగా నీటి ఆవిరి మాత్రమే విడుదల అవుతుంది. ఫలితంగా వాతావరణంలో కార్బన్ డయాక్సైడ్ వంటి హానికర వాయువుల మోతాదు తగ్గుతుంది. ఇది పర్యావరణ పరిరక్షణకు మాత్రమే కాకుండా, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించేందుకు కూడా ఉపయోగపడుతుంది. హైడ్రోజన్ రైలు మరో ముఖ్యమైన లక్షణం స్వయం విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం. విద్యుత్ గ్రిడ్‌పై పూర్తిగా ఆధారపడకుండా, రైలులోనే హైడ్రోజన్ ఆధారిత వ్యవస్థ ద్వారా అవసరమైన శక్తిని ఉత్పత్తి చేసుకోవడం సాధ్యమవుతుంది. ముఖ్యంగా విద్యుదీకరణ పూర్తికాని రైల్వే మార్గాల్లో ఈ సాంకేతికత ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. దేశంలోని మారుమూల ప్రాంతాల్లో రైల్వే కనెక్టివిటీని మెరుగుపరచడంలో కూడా ఇది కీలక పాత్ర పోషించవచ్చు. ప్రపంచ స్థాయిలో పరిశీలిస్తే హైడ్రోజన్ రైళ్ల వినియోగం ఇంకా ప్రారంభ దశలోనే ఉంది. హైడ్రోజన్ ఆధారిత రైలును తొలిసారిగా ప్రవేశపెట్టిన దేశంగా జర్మనీ గుర్తింపు పొందింది. అక్కడ ఈ సాంకేతికతపై ప్రయోగాలు జరిపి పరిమిత స్థాయిలో వినియోగంలోకి తీసుకువచ్చారు. ఫ్రాన్స్, ఇటలీ, చైనా, జపాన్ వంటి దేశాలు కూడా హైడ్రోజన్ రవాణా వ్యవస్థపై



పరిశోధనలు కొనసాగిస్తున్నాయి. అయితే ప్రపంచవ్యాప్తంగా ఇది ఇంకా అభివృద్ధి చెందుతున్న రంగమే. ఈ పరిస్థితుల్లో భారత్ ఈ సాంకేతికతను స్వీకరించడం దూరదృష్టితో కూడిన నిర్ణయంగా చెప్పవచ్చు. అయితే హైడ్రోజన్ రైళ్ల ప్రయాణం సవాళ్ల రహితమైనది కాదు. హైడ్రోజన్ ఉత్పత్తి, నిల్వ, రవాణా వంటి అంశాలు సాంకేతికంగా క్లిష్టమైనవి. ముఖ్యంగా పర్యావరణానికి అనుకూలమైన 'గ్రీన్ హైడ్రోజన్' ఉత్పత్తి చేయడానికి పునరుత్పాదక ఇంధనవనరుల వినియోగం పెరగాలి. ప్రస్తుతం హైడ్రోజన్ ఉత్పత్తి ఖర్చు అధికంగాఉండటం కూడా ఒక ప్రధాన సవాలు. ఈ సమస్యలను అధిగమించేందుకు పరిశోధనలు, పెట్టుబడులు,ప్రభుత్వప్రైవేటు భాగస్వామ్యాలు అవసరం. భద్రత విషయంలో కూడా ప్రత్యేక జాగ్రత్తలు అవసరం.హైడ్రోజన్ అత్యంత తేలికైన,మండేవాయువు కావడంతో దాని నిర్వహణలో అత్యున్నత ప్రమాణాలు పాటించాలి. అయితే ఆధునిక హైడ్రోజన్ రైళ్లలో బహుళ అంచెల భద్రతా వ్యవస్థలు ఏర్పాటు చేస్తున్నారు. ఇంధన నిల్వ ట్యాంకులు, పీడన నియంత్రణ పరికరాలు,అత్యవసర రక్షణ వ్యవస్థలు వంటి సాంకేతిక పరిజ్ఞానాలు ప్రయాణికుల భద్రతకు భరోసా కల్పిస్తాయి. భారతదేశం 2030 నాటికి కార్బన్ ఉద్గారాలను గణనీయంగా తగ్గించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఈ లక్ష్య సాధనలో రైల్వే రంగం కీలక పాత్ర పోషించాల్సి ఉంటుంది. ఇప్పటికే విద్యుదీకరణ, సౌర విద్యుత్ వినియోగం, శక్తి సామర్థ్య పెంపు వంటి చర్యలు చేపడుతున్న భారతీయ రైల్వే ఇప్పుడు హైడ్రోజన్ సాంకేతికతను కూడా స్వీకరిస్తోంది. ఇది దేశం గ్రీన్ ఎనర్జీ మార్గంలో సాగుతున్నదానికి నిదర్శనం. అయితే హైడ్రోజన్ రైలును ప్రారంభించడం అంతిమ లక్ష్యం కాదు. అది ఒక ప్రారంభం మాత్రమే. ఈ సాంకేతికతను విస్తృత స్థాయిలో అందుబాటులోకి తీసుకురావడానికి దీర్ఘకాలిక ప్రణాళిక అవసరం. దేశీయంగా హైడ్రోజన్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం, మౌలిక వసతులను అభివృద్ధి చేయడం, ఖర్చులను తగ్గించడం వంటి అంశాలపై దృష్టి పెట్టాలి. అప్పుడే హైడ్రోజన్ రైళ్లు భారత రవాణా వ్యవస్థలో కీలక భాగంగా మారగలవు. భారతీయ రైల్వే ఎప్పటికప్పుడు కాలానుగుణ మార్పులను స్వీకరించింది. ఆవిరి ఇంజిన్ల నుంచి డీజిల్, విద్యుత్ రైళ్ల వరకు సాగిన ప్రయాణం ఇప్పుడు హైడ్రోజన్ యుగంలోకి అడుగుపెడుతోంది. ఈ పరిణామం కేవలం సాంకేతిక అభివృద్ధి కాదు, పర్యావరణ బాధ్యతతో కూడిన జాతీయ సంకల్పానికి ప్రతీక. భవిష్యత్ భారతదేశం శుభ్రమైన శక్తిఆధారంగా అభివృద్ధి చెందాలంటే ఇలాంటివినూత్న ప్రయత్నాలు మరింత వేగం పుంజుకోవాలి. హైడ్రోజన్ రైలు భారత రైల్వేకు మాత్రమే కాదు, దేశ హరిత భవిష్యత్తుకు ఒక ఆశాకిరణం. సాంకేతికత, పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక అభివృద్ధి ఈ మూడు అంశాలను సమన్వయం చేసే మార్గంలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయి. సరైన విధానాలు, నిరంతర పరిశోధనలు, ప్రజల సహకారంతో హైడ్రోజన్ విప్లవం భారత రవాణా రంగాన్ని కొత్త

ong-5_ong-5.qxd 7/21/2026 11:26 PM Page 1



## రెండు నెలల్లో సంతపేట రైల్వే అగ్రహారం అండర్‌పాస్ ప్రారంభం: ఎమ్మెల్యే దామచర్ల

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



ఒంగోలు నగర ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సంతపేట-రైల్వే అగ్రహారం అండర్‌పాస్ నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని, మరో రెండు నెలల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు తెలిపారు. రైల్వే శాఖ రూ.20 కోట్ల నిధులతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పూర్తయితే పోతురాజుపాలెం, బాలాజీనగర్, అగ్రహారం, అరవ కాలనీతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు పూర్తిగా తొలగి రాకపోకలు సులభతరం కానున్నాయని పేర్కొన్నారు. నగరంలోకి ప్రవేశం, నిష్క్రమణకు వేర్వేరు మార్గాలతో పాటు వర్షపు నీరు నిల్వ కాకుండా ఆధునిక డ్రైనేజీ వ్యవస్థను కూడా నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. గతంలో రైల్వే గేటు మూసివేతల కారణంగా అత్యవసర సేవలు, విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని, ఈ అండర్‌పాస్ అందుబాటులోకి వస్తే ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు.కరవది రైల్వే గేటు సమస్య పరిష్కారానికి రోడ్ ఓవర్ బ్రిడ్జి (ఆర్‌ఓబీ) నిర్మాణానికి ఆమోదం లభించగా పనులు ప్రారంభమవుతున్నాయని, ఎస్సీ కాలనీ ప్రాంతంలో అండర్‌పాస్ నిర్మాణానికి కూడా అనుమతులు వచ్చాయని ఎమ్మెల్యే తెలిపారు. సాంకేతిక అంశాలపై అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో నిర్వహించిన సమీక్షలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని కరవది అండర్‌పాస్ ఎత్తును 3.5 మీటర్ల నుంచి 4.5 నుంచి 5 మీటర్ల వరకు పెంచాలని సూచించగా అధికారులు అంగీకరించినట్లు చెప్పారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల్లో ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని, విజయవాడ రైల్వే డివిజన్ అధికారులు, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొని నిర్మాణ పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు.

## భక్తిశ్రద్ధలతో శివపార్వతి కల్యాణ మహోత్సవం

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



ఒంగోలు బీకే ఎన్‌క్లేవ్‌లో ఆషాఢ మాసం శుద్ధ సప్తమి సందర్భంగా అరుణాచలేశ్వరస్వామి, అపీతకుచాంబ అమ్మవారి శాంతి కల్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఇటీవల ప్రతిష్ఠించిన అరుణాచలేశ్వరస్వామి విగ్రహం అనంతరం నిర్వహించిన ఈ దివ్య కల్యాణోత్సవాన్ని ప్రముఖ వేద పండితుడు మాటంపల్లి దక్షిణామూర్తి శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, ఆయన సతీమణి నాగసత్యలత ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శివ పార్వతుల కల్యాణ మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. విగ్రహ ప్రతిష్ఠ నుంచి అన్ని కార్యక్రమాలకు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు అందించిన విశేష సహకారాన్ని ఆయన కొనియాడారు. భవిష్యత్తులో కూడా మహాశివరాత్రి, కార్తీక దీపోత్సవం, వినాయక చవితి తదితర హిందూ పండుగలను ఇదే వైభవంగా నిర్వహించాలని సంకల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షుడు పీవీ కోటేశ్వరరావు, కార్యదర్శి ఉన్నం వెంకటేశ్వర్లు, ఖజానాదారు ఏఎస్ కుమార్‌తో పాటు కమిటీ సభ్యులు, మహిళలు, యువత, బీకే ఎన్‌క్లేవ్, పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. హరహర మహాదేవ నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మారుమోగగా, కల్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

## హోంమంత్రి అనితకు అంబటి క్షమాపణలు చెప్పాలి: ఎమ్మార్పీఎస్ నిరసన ర్యాలీ

**ఒంగోలు క్రైమ్, ప్రభాతవార్త**



వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు హోంమంత్రి వంగలపూడి అనితపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) ఆధ్వర్యంలో మంగళవారం ఒంగోలులో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ భవన్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ చేపట్టి, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అంబటి రాంబాబు దిష్టిబొమ్మలను దహనం చేసినట్లు నాయకులు తెలిపారు. అనంతరం నిర్వహించిన నిరసన సభలో అంబటి రాంబాబు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సొట్ట నరేంద్ర బాబు మాదిగ, జాతీయ ఉపాధ్యక్షుడు నరసింహా మాదిగ, ప్రకాశం జిల్లా బాధ్యులు తోరెడ్డి ఆనంద్ మాదిగ, ఒంగోలు పట్టణ అధ్యక్షుడు గుంటూరి ప్రభుదాస్ మాదిగ, నియోజకవర్గ ఇన్‌ఛార్జి తిరుపతి బాబు మాదిగలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. వంగలపూడి అనితపై చేసిన వ్యాఖ్యలు కేవలం ఒక వ్యక్తిని అవమానించడం కాదని, యావత్ మాదిగ, దళిత సమాజాన్ని కించపరచడమేనని వారు మండిపడ్డారు. మహిళలను అవమానించే విధంగా మాట్లాడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. అంబటి రాంబాబు బేషరతుగా క్షమాపణ చెప్పేవరకు ఆయన ఎక్కడ నుంచి ఎన్నికల్లో పోటీ చేసినా ఎమ్మార్పీఎస్ రాజకీయంగా ఓడించే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. సమావేశంలో కర్నూరి సుబ్బారావు మాదిగ, ప్రసాద్ మాదిగ, రవి మాదిగ, గడ్డ యాకర మాదిగలతో పాటు ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ హనుమంత సంఘం నాయకులు పాల్గొన్నారు.

## రవాణా కార్మికుల సంక్షేమ బోర్డు కోసం 30న కలెక్టరేట్ వద్ద ధర్నా

**ఒంగోలు క్రైమ్, ప్రభాతవార్త**



రవాణా కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు, డీజిల్, పెట్రోల్ ధరల పెంపు ఉపసంహరణతో పాటు ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల30న ఒంగోలు కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ కార్యాలయం నుంచి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వరకు ఆటో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావుతో ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటనపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇటీవల డీజిల్, పెట్రోల్ ధరలను పలుమార్లు పెంచడం వల్ల ఆటో కార్మికులపై తీవ్ర ఆర్థిక భారం పడిందని పేర్కొన్నారు. పెంచిన ఇంధన ధరలను వెంటనే తగ్గించాలని, రవాణా కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం జూలై 30న కలెక్టరేట్ వద్ద చేపట్టనున్న ధర్నాలో పెద్ద సంఖ్యలో రవాణా కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బంక సుబ్బారావు, తంబి శ్రీనివాసులు, మహేష్, ప్రసాద్, బసవరాజు, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ లక్ష్యం

**: ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు**

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



ఒంగోలు-గుంటూరు రోడ్డులోని టీడీపీ రాష్ట్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించి పలు సమస్యలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడమే ప్రజాదర్బార్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే తెలిపారు. సాంకేతిక, ఆర్థిక పరమైన సమస్యలను కూడా పరిశీలించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రజలు అందజేసిన వినతిపత్రాలను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించి రెవెన్యూ అధికారులతో సమన్వయం చేశారు. ఇళ్ల స్థలాలు, భవన నిర్మాణ అనుమతులు, రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు, ఇతర సంక్షేమ పథకాల అర్హతలకు సంబంధించిన పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న అర్జీలను నిర్ణీత గడువులో పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు .సత్యనారాయణపురానికి చెందిన 82 ఏళ్ల చౌదరి వెంకటేశ్వర్లుకు 2019 నుంచి పింఛన్ నిలిచిపోయిన అంశాన్ని ప్రజాదర్బార్‌లో ప్రస్తావించారు. సచివాలయ రికార్డుల్లో ఆయన ఆస్తి విస్తీర్ణాన్ని వాస్తవానికి 750 గజాలు ఉండగా పొరపాటున 1,500 గజాలుగా నమోదు చేయడంతో పింఛన్ నిలిచిపోయిందని వివరించారు. దీనిపై ఎమ్మెల్యే వెంటనే అధికారిని బాధితుడి ఇంటికి పంపించి క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి, రెవెన్యూ అధికారులతో రికార్డులు సరిచేసి నివేదిక అందించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆలస్యం లేకుండా ప్రతి వినతిపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు స్పష్టం చేశారు.

ప్రకాశం

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## ఎంపీ మాగుంట ఆధ్వర్యంలో పీఎం ఈ బస్ సేవా పథకం అంశంపై సమావేశం

**ఒంగోలు, ప్రభాతవార్త**




ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలోని మెయిన్ కమిటీ హాల్‌లో గృహ, పట్టణ వ్యవహారాల కమిటీ చైర్మన్ మాగుంట శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో పీఎం ఈ బస్ సేవా పథకం అంశంపై గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధులతో సమావేశం జరిగింది.పీఎం ఈబస్ సేవా పథకం అంశంపై మహారాష్ట్ర ప్రభుత్వం(పట్టణాభివృద్ధి శాఖ, నాసిక్ మున్సిపల్ కార్పొరేషన్(ఎంసీ), నాసిక్ మహానగర్ పరివహన్ మహామండల్ లిమిటెడ్(ఎన్ఎంపీఎంఎల్) ప్రతినిధులు),ఎప్ఏఎంఈ పథకంకింద ఎలక్ట్రిక్‌బస్సు సేవలనిర్వహణపై పూణే మున్సిపల్ కార్పొరేషన్ (పీఎంసీ), పూణే మహానగర్ పరివహన్ మహామండల్ లిటిటెడ్(పీఎంపీఎంఎల్) ప్రతినిధులతో, పీఎం ఈబస్ సేవా పథకం అంశంపై ఉత్తరాఖండ్ ప్రభుత్వం(రవాణా, డెహ్రాడూన్ సిటీ ట్రాన్స్‌పోర్ట్ లిమిటెడ్ (డీసీటీఎల్) ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# స్థానిక సమరానికి సన్నద్ధం..!

- సెప్టెంబర్ నుంచి దశల వారీగా ఎన్నికలు
- తొలుత మున్సిపల్, ఆ తరువాత జడ్పీటీసీ, ఎంపీటీసీ, పంచాయతీలకు
- ఈనెల 27 నుంచి ఇంటింటికి ఎమ్మెల్యేలు, టీడీపీ శ్రేణులు

**ఒంగోలు, ప్రభాతవార్త**

స్థానిక సమరానికి రాష్ట్ర ప్రభుత్వం శంఖం పూరించింది. సెప్టెంబర్ నుంచి దశల వారీగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. తక్షణం కార్యరంగంలోకి దిగాలని క్యాడర్‌కు దిశానిర్ధేశం చేశారు. అధినేత ఆదేశాలతో తెలుగుదేశం, దాని మిత్రపక్షాల్లో సందడి మొదలైంది. మున్సిపాలిటీ, ఆ తరువాత జడ్పీటీసీ, ఎంపీటీసీ, ఆ తరువాత పంచాయతీ ఇలా సుమారు ఏడాది కాలంలో జిల్లాలో ఎన్నికల కోలాహలం నెలకొనబోతోంది. 2029 ఎన్నికల గెలుపునకు స్థానిక సంస్థల్లో పట్టు చాలా అవసరం. మున్సిపాలిటీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు పార్టీ గుర్తులపై నిర్వహిస్తారు. ఈ ఫలితాలు ఒక విధంగా అధికార పార్టీ పాలన పట్ల ప్రజాభిప్రాయం తెలియజేసేవిగా రానున్న అసెంబ్లీ ఎన్నికలకు ఇవి సెమీఫైనల్స్‌గా రాజకీయ వర్గాలు భావిస్తాయి. ఈ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు చాలా ప్రతిష్టాత్మకంగా భావిస్తాయి. పార్టీ గుర్తులు ఉండవన్న మాటే గాని పంచాయతీ ఎన్నికలకు రాజకీయ పార్టీలు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాయి. సార్వత్రిక ఎన్నికల్లో ఓటు బ్యాంక్‌ను పెంచుకోవడంతో పాటు, ఓటును పోలింగ్ బూత్ వరకు రప్పించే




ప్రక్రియలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధే కీలక పాత్ర. ఆ క్రమంలోనే రాజకీయ పార్టీలు స్థానిక సంస్థలకు అధిక ప్రాధాన్యతనిస్తాయి. సర్వశక్తులు ఒడ్డి మెజార్టీ పంచాయతీ, జడ్పీ, మున్సిపాలిటీ కైవసం చేసుకోవడానికి ప్రయత్నిస్తాయి. రెండు నెలల్లో మొదలు కాబోయే స్థానిక ఎన్నికలను సైతం ప్రధాన రాజకీయ పార్టీలు అంతే ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నాయి. ప్రజల్లో పట్టు మరింత పెంచుకోవడం కోసం కూటమి పార్టీలు సమాయత్తం అవుతున్నాయి. స్థానిక సంస్థల్లో గెలుపు ద్వారా 2029 ఎన్నికలకు మరింత బలమైన పునాది వేసుకోవాలని భావిస్తుంది. గత రెండేళ్ల కాలంలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు వైసీపీ చేస్తున్న అసత్య ప్రచారాలను ఖండిస్తూ ప్రజలకు వాస్తవాలు వివరించాలని సీఎం టీడీపీ శ్రేణులను ఆదేశించారు. ఈ క్రమంలో ఈనెల 27వ తేదీ నుంచి 45 రోజుల పాటు ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు వివిధ కమిటీల చైర్మన్లు, నియోజకవర్గంలోని ప్రతి ఇళ్లు తిరగాలి. ప్రతి కుటుంబాన్ని కలిసి వారి సమస్యలు తెలుసుకుని సాధ్యమైనంత వేగంగా పరిష్కరించాలి. ఈ 45 రోజుల క్యాంపెయిన్‌ను ఎన్నికల ప్రచారంగా ఉపయోగించుకోనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధం కావడంతో పల్లెపట్టణం అనే తేడా లేకుండా జిల్లా వ్యాప్తంగా ఎన్నికల సందడి నెలకొంది. ఈనెల 27వ తేదీ నుంచి కూటమి పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. ఎన్నికల హడావుడి దీంతో ఆరంభం కానున్నది. అభ్యర్థుల ఎంపిక, బుజ్జగింపులు, వ్యూహాలు, రాజకీయ పార్టీల సమావేశాలు, సమాలోచనాలు, పంపకాలు, ఇలా మరో ఆరేడు నెలల పాటు ఓటు రాజకీయాలు, ఆ తరువాత అధికార ప్రమాణ స్వీకారాలు ఇలా ఏడాది కాలం పాటు జిల్లాలో ఎన్నికల హడావుడి కనిపిస్తుంది.

## పొగాకుపై జీఎస్టీ తగ్గించండి.. నిర్మలా సీతారామన్‌కు ఏపీ నేతల విజ్ఞప్తి

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పొగాకు రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ముడి పొగాకు పై ప్రస్తుతం అమలులో ఉన్న 40 శాతం జీఎస్టీని 28శాతానికి తగ్గించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధుల బృందం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు వ్యవసాయశాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు నేతృత్వంలోని మంత్రులు, ఎంపీల బృందం ఈ రోజు మంగళవారం పార్లమెంట్‌లో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామనన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. సమావేశంలో రాష్ట్రంలోని పొగాకు రైతులు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ఆర్థిక మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ప్రతినిధుల బృందం, జీఎస్టీ రేటు పెంపు వల్ల ఎఫ్‌సీవీ పొగాకు విలువపై తీవ్ర ప్రభావం పడుతోందని వివరించింది. దీంతో రైతులతో పాటు డీలర్లు, ఎగుమతిదారులు కూడా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ముడి పొగాకుకు మాత్రమే సంబంధించినదని, తయారైన పొగాకు ఉత్పత్తులపై అమలులో ఉన్న పన్ను విధానానికి దీనికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న 40శాతం జీఎస్టీని 28 శాతానికి తగ్గిస్తే రైతులకు గిట్టుబాటు ధరలు లభించే అవకాశాలు మెరుగుపడడంతో పాటు పొగాకు కొనుగోళ్లు, వ్యాపారం, ఎగుమతులు కూడా ఊపందుకుంటాయని పేర్కొన్నారు. అంతే కాకుండా జీఎస్టీ తగ్గింపు వల్ల అంతర్జాతీయ మార్కెట్లో భారత ఎఫ్‌సీవీ పొగాకు పోటీతత్వం పెరిగి, ఎగుమతులు మరింత వృద్ధి చెందే అవకాశం ఉంటుందని వివరించారు. రైతుల ఆదాయాన్ని పెంచడంతో పాటు పొగాకు సాగుపై ఆధారపడిన వేలాది కుటుంబాలకు ఇది ప్రయోజనం చేకూరుస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఈ విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలించి, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వీలైనంత త్వరగా తగిన నిర్ణయం తీసుకోవాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను ఏపీ మంత్రులు, ఎంపీలు కోరారు. ఈ సమావేశంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి, ఎంపీలు దగ్గుబాటి పురందేశ్వరి, లావు శ్రీకృష్ణదేవరాయులు, కలిశెట్టి అప్పలనాయుడు, మాగుంట శ్రీనివాసులురెడ్డి, బస్తిపాటి నాగరాజు, బీద మస్తాన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## యువతలో మై భారత్‌పై విస్తృత అవగాహన కల్పించాలి: కలెక్టర్ రాజాబాబు

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



యువతలో మై భారత్ కార్యక్రమంపై విస్తృత అవగాహన కల్పించి, ఎక్కువ మంది యువత నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఒంగోలులోని ప్రకాశం భవనంలో ఆయన అధ్యక్షతన నిర్వహించిన జిల్లాస్థాయి సలహా కమిటీ సమావేశంలో ఈ మేరకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా యూత్ ఆఫీసర్ నరసింహ కుమార్ మాట్లాడుతూ కేంద్ర యువజన వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న మై భారత్ కార్యక్రమం ద్వారా యువతకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాల పెంపు వంటి అనేక అవకాశాలు లభిస్తాయని వివరించారు. యువజన క్లబ్‌ల ఏర్పాటు, సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం, సమకాలీన అంశాలపై అవగాహన, వివిధ పోటీల్లో విజేతలకు ప్రధానమంత్రిని కలిసే అవకాశం, ఉపాధి అవకాశాలపై సమాచారం, ఆర్థిక అక్షరాస్యత, వివిధ రంగాల నిపుణులతో ప్రత్యక్షంగా చర్చించే అవకాశాలను ఈ కార్యక్రమం కల్పిస్తుందని తెలిపారు.కలెక్టర్ స్పందిస్తూ ప్రకాశం జిల్లా యువత కూడా ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా 15 నుంచి 29 సంవత్సరాల వయస్సు గల యువత తప్పనిసరిగా ఖిమై భారత్‌ఖి మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని స్వయంగా నమోదు చేసుకునేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. యువత నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాల కల్పనకు ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ చిరంజీవి, డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు, డీఈవో రేణుక, డీఆర్‌డీఏ పీడీ నారాయణ, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, ఎల్‌డీఎం రమేష్, స్టెప్ సీఈఓ అర్జున్ నాయక్, జిల్లా నైపుణ్య అధికారి రవితేజ, ఉపాధి కల్పన అధికారి (ఇన్‌చార్జి) ఇందిరా కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మిని కలిసిన డాక్టర్ అర్జున్ రెడ్డి

**దర్శి, జులై 21, ప్రభాతవార్త**



కోవూరులో నియోజకవర్గ శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కుమారుడు డాక్టర్ అర్జున్‌రెడ్డి(రివ వసక్యూలర్ ఇనిస్టిట్యూషన్) మంగళవారం నరసరావుపేటలో టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీని, డాక్టర్ శ్రీరామినేని సుధీర్‌ని, డాక్టర్ శ్రీరామినేని హిందూజాని మర్యాదపూర్వకంగా కలిశారు.

## మహిళలపై దాడులు దారుణం

- వైఎస్సార్ మహిళల ఆధ్వర్యంలో శాంతియుతంగా నిరసన ర్యాలీ
- అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం

**ఒంగోలు, ప్రభాతవార్త**




కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలపై దాడులు, అఘాయిత్యాలు హత్యలు, హత్యాచారాలు చరిత్రలో ఎప్పుడు లేని విధంగా మహిళలను వివస్త్రలను చేసి గుంటూరు, బద్వేలు లాంటి సంఘటనలు సంభవిస్తున్నాయని దానికి నిరసనగా ప్రకాశం జిల్లా వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు దుంపా రవణమ్మ ఆధ్వర్యంలో మంగళవారం ఒంగోలులోని అంబేద్కర్ భవన్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు శాంతియుతంగా నిరసన ర్యాలీ జరిగింది. ఈ నిరసన ర్యాలీకి భారీగా మహిళలు హాజరయ్యారు. ఈ నిరసన ర్యాలీలో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం వైఎస్సార్‌సీపీ మహిళా నాయకురాళ్లు మాట్లాడుతూ మహిళలపై దాడులు, దారుణాలు జరగడం గత రెండేళ్లలో ఎప్పుడు చూడలేదని అన్నారు. మహిళలను వివస్త్రలను చేసిన ఘటనపై ప్రభుత్వం సిగ్గుపడాలన్నారు. హోంమంత్రి అనిత తక్షణమే రాజీనామా చేయాలని మహిళా నేతలు డిమాండ్ చేశారు. గుంటూరు కృష్ణబాబు కాలనీలో టీడీపీ నాయకుడు మల్లెల మూర్తి దాడి చేసి వివస్త్రకు గురైన అతనిని వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మహిళల భద్రత ఎంతో దిగజారిపోయిందో గుంటూరు, బద్వేలు సంఘటన స్పష్టం చేస్తుందని వారు మండిపడ్డారు. ఇలాంటి అవాంఛనీయ ఘటనపై ప్రభుత్వం నైతిక బాధ్యత వహిస్తూ హోంమంత్రి రాజీనామా చేయాలన్నారు. ఈ మీడియా సమావేశంలో వైఎస్సార్‌సీపీ మహిళా జిల్లా అధ్యక్షులు దుంపా రవణమ్మ, రాష్ట్ర అంగన్‌వాడీ ప్రధాన కార్యదర్శి తమ్మినేని సుజాత, ఒంగోలునగర మహిల అధ్యక్షురాలు షేక్ రషీద్, రాష్ట్ర మహిళ విభాగం జనరల్ సెక్రటరీ రమణమ్మ, జిల్లా అంగన్‌వాడీ సంఘం అధ్యక్షురాలు పసుమర్తి గోవిందమ్మ, గాయం సావిత్రి, సోమలత, కనిగిరి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, సంతనూతలపాడు ఎంపీపీ బి.విజయ, కనిగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బి.జ్యోతి, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల ఆస్తులు ప్రైవేట్ పరం అయ్యే ప్రమాదం

- జీవో 396ను తక్షణమే ఉపసంహరించు కోవాలి: డాక్టర్ అశోక్ కుమార్

**అద్దంకి, జులై 21, ప్రభాతవార్త :**



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అద్దంకి సమన్వయకర్త డాక్టర్ అశోక్ కుమార్ చింతలపూడి మీడియా సమావేశం లో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, మన భూముల్ని, పంట పొలాలలో లాక్కునేందుకు కొంతమంది ప్రయత్నాలు ప్రారంభించారని అన్నారు. ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అబద్ధపు ప్రచారాలు చేశారన్నారు. ఏదైతే ఆనాడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై విషపు ప్రచారం చేసిందో మీ భూములు డాక్యుమెంట్లు తీసుకుంటుందని కోర్టుకు వెళ్లిన ప్రయోజనం లేదని, ప్రచారం చేసి ప్రజలను నమ్మించి ఏ విధంగా అధికారంలోకి వచ్చారో అందరూ చూశారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకువచ్చింది కేంద్రానికి సంబంధించిన వారు మన రాష్ట్రంలో కి తీసుకువచ్చారన్నారు. దాని ద్వారా భూమికి సంబంధించిన వాటిని రిజిస్టర్లో ఎంటర్ చేయడం జరుగుతుందని తద్వారా ఒకరి భూమి ఒకరు ఆక్రమించకుండా రక్షణ కల్పించేందుకు చర్యలు చేపట్టడానికి ప్రయత్నం చేసిందని ఆయన వివరించారు.నేడు కూటమి ప్రభుత్వం ఏం చేయబోతుందో తెలిస్తే ప్రజలు ఆశ్చర్యపోతారని ఆయన అన్నారు. ప్రస్తుతం జీవో నెంబర్ 396 తీసుకువచ్చి ప్రతి ఒక్క జిల్లా కేంద్రంలో రిజిస్ట్రేషన్ కేంద్రాలను తీసుకువచ్చి వాటినే సబ్ రిజిస్టర్ కేంద్రాలుగా పనిచేసేలా ప్రభుత్వం చూస్తుంది అన్నారు. పీపీపీ విధానంలో హక్కులను ప్రైవేటీకరణ సంబంధించిన వ్యక్తుల చేతుల్లోకి పెడుతుందన్నారు. అద్దంకిలో భూములను అనకాపల్లిలో రిజిస్ట్రేషన్ చేయవచ్చు, అనకాపల్లిలో ఉన్న భూములను చిత్తూరులో రిజిస్ట్రేషన్ చేయవచ్చు అన్నారు. మీ ప్రమేయం లేకుండా మీ భూములను వేరే వారికి కట్టబెట్టే ప్రయత్నానికి ఈ ప్రభుత్వ శ్రీకారం చుడుతుందన్నారు. ఏదైతే మీకు సంబంధం లేకుండా వేరే వారికి కట్టబట్టే విధంగా జరుగుతుందో ఈ జీవో నెంబర్ 396 నీ వెంటనే నిలిపివేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు. దానితోపాటు సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద స్టాంప్ రైటర్లు డాక్యుమెంటరీ లు 1,30,000 మంది ఉన్నారని వారితోపాటు ఒక్కొక్క డాక్యుమెంటరీ దగ్గర నాలుగు నుంచి ఐదు కుటుంబాలు ప్రత్యక్షంగా పరోక్షంగా బ్రతుకుతున్నాయని అటువంటి వారందరినీ ఈ ప్రభుత్వం నట్టేట ముంచుతుందని ఇప్పటికే 369జిఒకు వ్యతిరేకంగా డాక్యుమెంట్ రైటర్లు పెన్డౌన్ చేశారో వారందరికీ తన పూర్తి మద్దతు ఉంటుందని డాక్టర్ చింతలపూడి పేర్కొన్నారు.

## ఒంగోలు టీడీపీ కార్యాలయ నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ఉగ్ర

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



ఒంగోలులో నిర్మాణంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయాన్ని ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మంగళవారం సందర్శించి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా భవనం నిర్మాణ పురోగతి, చేపడుతున్న పనుల నాణ్యత, మౌలిక సదుపాయాల ఏర్పాటుపై అధికారులు, నిర్వాహకులతో సమీక్ష నిర్వహించారు.నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేసి నిర్ణీత గడువులో అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఉపయోగపడే విధంగా అన్ని వసతులతో కార్యాలయాన్ని తీర్చిదిద్దాలని అన్నారు.భవిష్యత్తులో పార్టీ కార్యక్రమాలు, సమావేశాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ కార్యాలయం కీలక కేంద్రంగా మారుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి, ప్రజలతో మరింత సన్నిహితంగా పనిచేయడానికి నూతన కార్యాలయం ఉపయోగపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నాణ్యతలో ఎలాంటి రాజీ పడవద్దని సంబంధిత నిర్వాహకులకు ఎమ్మెల్యే సూచించారు.

6:6.qxd 7/21/2026 11:17 PM Page 1



## ఎయిడెడ్ ఉపాధ్యాయులకు సర్వీసు ప్రొటెక్షన్ ఇవ్వాలి

**- ఏపీటీఎఫ్ మార్కాపురం జిల్లా అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్**



**హనుమంతునిపాడు, జూలై 21, ప్రభాతవార్త**
ఎయిడెడ్ పాఠశాలల్లో పని చేస్తూ జిల్లా పరిషత్ మేనేజ్‌మెంట్‌లోనికి వచ్చిన ఉపాధ్యాయులకు బదిలీలలో పూర్తి సర్వీసు లెక్కించాలని ఏపీటీఎఫ్ మార్కాపురం జిల్లా అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్ డిమాండ్ చేశారు. మంగళవారం హనుమంతునిపాడు మండలంలో రెండవ రోజు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ జిల్లాఅధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ గత సంవత్సరం బదిలీ అయిన ఉపాధ్యాయులందరిని వెంటనే రిలీవ్ చేయాలని, సీనియర్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, వెంటనే 30శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. గత రెండు రోజులుగా మండలంలోని దొడ్డిచింతల, సీతారామపురం,వాలిచర్ల, నందనవనం, రామాయపల్లి, దాసళ్లపల్లి, ముప్పాళ్ళపాడు, మహమ్మదాపురం, హెచ్‌ఎంపాడు, గాయంవారిపల్లి, వేములపాడు, ఎలికావారిపల్లి తదితర పాఠశాలల్లో సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణ, జోన్ నాయకులు కేవీ సుబ్బయ్య, హేమంత్‌కుమార్, పొట్లేండ్ల మాలకొండయ్య, పాకల శ్రీనివాసులు, హజరత్ రెడ్డి, అబ్దుల్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మ, బత్తాయి తోటల యాజమాన్యం పద్దతులపై రైతులకు శిక్షణా కార్యక్రమం





**హనుమంతునిపాడు, జూలై 21, ప్రభాతవార్త**
మండలంలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో ఉద్యానశాఖ వారి ఆధ్వర్యంలో నిమ్మ,బత్తాయి తోటల యాజమాన్యం పద్దతులపై మంగళవారం రైతులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన యూనివర్సిటీ అసోసియేట్ డీన్ డాక్టర్ వి.విజయభాస్కర్ పాల్గొని మాట్లాడుతూ నిమ్మ తోటలు వేసుకోవాలనే రైతులు ముందుగా మట్టి, నీటి పరీక్ష చేయించుకుని దాని ఆధారంగా పంటను వేసుకోవాలని తెలియజేశారు. అలాగే నాణ్యమైన మొక్కలను ఎంచుకోవాలని తెలియజేశారు. నిమ్మ పంటలలో రసాయన ఎరువులు, కాంప్లెక్స్ ఎరువుల వాడకాన్ని తగ్గించాలని,సేంద్రీయ ఎరువులను, సూటి ఎరువులను వాడాలని తెలియజేశారు. నిమ్మ పంటలో చేయాల్సినటువంటి సమగ్ర యాజమాన్య పద్దతులు, సస్యరక్షణ, తెగుళ్ల యాజమాన్యం, కాయ, కోత అనంతరం యాజమాన్య పద్దతుల గురించి రైతులకు వివరించారు. అలాగే ఇప్పుడు ఉన్న ఎల్‌నినో పరిస్థితిని రైతులు గుర్తించి సరైన నీటి యాజమాన్యాన్ని పాటించాలని తెలిపారు. డ్రిప్ పద్దతిలో నీరు, ఎరువులను అందించాలని సూచించారు. అలాగే నిమ్మ మొక్కల పాదుల వద్ద ఒకటి నుంచి రెండు అడుగుల ఎత్తు వరకు వరిగడ్డిని మల్చింగ్ లాగా వేసుకోవాలని,దీని వలన భూమిలోని నీరు ఆవిరైపోకుండా పాదుల వద్ద తేమ ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారిణి విష్ణు ప్రియ మాట్లాడుతూ ఉద్యానశాఖ ద్వారా వచ్చే రాయితీ వివరాలను తెలియజేశారు. డ్రిప్, స్ప్రింక్లర్లు కావాలనుకునే రైతులు రిజిస్ట్రేషన్లు చేయించుకోవచ్చని తెలిపారు. ఎల్‌నినో ప్రభావం వల్ల సరైన వర్షాలు లేక నిమ్మ తోటలు వాడు పడే అవకాశం ఉంటుందని రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలిజేశారు.దీని కోసం నిమ్మ తోట గల ప్రతి రైతు వారి పొలాలలో నీటి కుంటను తవ్వుకోవాలని సూచించారు. ఈ నీటి కుంటలకు ప్రభుత్వం 50శాతం రాయితీని అందిస్తుందని రైతులకు తెలియజేశారు. అలాగే నిమ్మ తోటలలోని సళ్ళలో పీఎండీఎస్ విత్తనాలను వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిమ్మారెడ్డిపల్లి, హనుమంతపురం, దాసరపల్లి, నందనవనం, పెద్ద గొల్లపల్లి రైతు సేవ కేంద్రం సిబ్బంది, సింగిల్ విండో చైర్మన్ కుందూరు నారాయణ, తిమ్మారెడ్డిపల్లి నీటి సంఘం అధ్యక్షుడు ముక్కు శ్రీనివాసరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## తక్కువ నీటితో పండే పంటలను ఎంచుకోవాలి

**- జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు**



**నాగులుప్పలపాడు, జూలై 21, ప్రభాతవార్త**
నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు గ్రామంలో వ్యవసాయశాఖ, అనుబంధ శాఖల అధికారులతో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్.శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎల్‌నినో ప్రభావం కారణంగా తక్కువ నీటితో పండే పంటలను ఎంచుకోవాలని, వాటిలో తక్కువ రోజులు పంట కాలం ఉన్న రకాలను ఎంపిక చేసుకోవాలని తెలియజేశారు. ఏపీఏఐఎంఎస్ యాప్ యూరియా, డీఏపీ పొందుటకు ముందుగా గ్రామ వ్యవసాయాధికారి వద్ద మీ భూమి వివరాలను పరిశీలించుకోవాలని తెలియజేవారు. ఎరువులు పక్కదారి పట్టకుండా అసలైన రైతుకు ఎరువులు అందించాలనే ఉద్దేశంతో ఈ యాప్‌ను తీసుకు రావడం జరిగిందన్నారు.ఖరీఫ్‌లో పంట వేసిన ప్రతి రైతు కూడా పంట బీమా చేయించుకోవాలని తెలియజేశారు. దీని ద్వారా తుఫానులు కరువు, అకాల వర్షాల వంటి ప్రకృతి వైపరీత్యాల వలన దిగుబడి నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం అందుతుందని తెలియజేశారు. వరికి ఆగష్టు 15 వరకు, మిగతా పంటలకు జూలై 31వరకు పంటల బీమా చేసుకొనుటకు అవకాశం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పోతినేని వెంకటరావు మాట్లాడుతూ పచ్చిరొట్ట విత్తనాలు, జనుములు, జీలుగులు 50 శాతం రాయితీ మీద రైతులకు అందజేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## సియోను మృతికి డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల నివాళి




**వెలిగండ్ల, జూలై 21, ప్రభాతవార్త**
మండలంలోని వెదుళ్లచెరువు గ్రామ ఎస్సీకాలనీ నివాసితురాలు దేవయ్య కుమారుడు సియోను సోమవారం మరణించారు. ఈ సందర్భంగా విషయం తెలుసుకున్న ఉమ్మడి ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి మంగళవారం వారి నివాసానికి వెళ్లి సియోనుమృతదేహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.

## రాష్ట్ర మహిళా సదస్సును విజయవంతం చేయాలి



**కనిగిరి, జూలై21, ప్రభాతవార్త**
జన విజ్ఞాన వేదిక సమతా విభాగం ఆధ్వర్యంలో ఈనెల 26న ఒంగోలులో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి మహిళా సదస్సును మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కనిగిరి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ పులి శాంతి పిలుపునిచ్చారు. స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర స్థాయి మహిళా సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఆమె మాట్లాడుతూ ఒంగోలులోని పేస్ కళాశాలలో జరిగే సదస్సుకు రాష్ట్రం నలుమూలల నుండి మహిళలు హాజరవుతారని, కనిగిరి ప్రాంత మహిళలు కూడా అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. మహిళల ఆరోగ్యం, మహిళా హక్కులు,- చట్టాలు, విద్య, స్వావలంబన వంటి కీలక అంశాలపై సదస్సులో చర్చలు జరుగుతాయని తెలిపారు. ఆర్థిక శాస్త్రవేత్త బోడపాటి సృజన, నాగార్జున విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ విజయలక్ష్మి, మాజీ శాసనమండలి సభ్యుడు కేఎస్ లక్ష్మణరావు ముఖ్య వక్తలుగా పాల్గొంటారని వివరించారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యురాలు షేక్ బషీరా మాట్లాడుతూ రాష్ట్రంలో మద్యపాన నిషేధం అమలు చేయాలని, మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులను అరికట్టాలని, మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని, బాల్య వివాహాలను నిర్మూలించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మహిళలు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకుని సామాజిక మార్పుకు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీ సభ్యురాలు పిల్లి గిరిజ, పీసీపల్లి మండల నాయకుడు షేక్ మహిబూబ్, యువ నాయకులు [illegible], సైల్లా, యూటీఎఫ్ మార్కాపురం జిల్లా కార్యదర్శి టి.రమణారెడ్డి, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హజరత్ గూడెంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**కంభం, జూలై 21 ప్రభాతవార్త**
మండలంలోని హజరత్ గూడెం గ్రామంలో మండల వ్యవసాయశాఖ అధికారి దేవేందర్‌గౌడ్ అధ్యక్షతన మంగళవారం పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కాపురం జిల్లా ఇన్చార్జి వ్యవసాయ అధికారి డి.బాలాజీ నాయక్ పాల్గొని రైతులతో మాట్లాడుతూ అన్ని రైతు సేవా కేంద్రాలలో మరియు ఎరువుల దుకాణాలలో యూరియా, డీఏపీ ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మోతాదుకు మించి ఎరువులు వాడటం వల్ల నేల ఆరోగ్యం క్షీణించి మానవ మనుగడ ప్రశ్నార్థకం మారిందని, ప్రకృతి వ్యవసాయ విధానాలను అవలంబించాలని రైతులకు సూచించారు. 2026 సంబంధించి వరి, కంది, సజ్జ, నువ్వులు, మినుములు ఎండుమిరప, పత్తి పంటలు వేసిన రైతులు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన నందు ప్రీమియం నగదుగా మీ సేవ కేంద్రం నందు చెల్లించి బీమానందు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎపి ఖాదర్ బాషా, ఫిషరీస్ అసిస్టెంట్ శారద, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఏలూరి కృషితో ఎల్‌ఓసీలు మంజూరు

**- ముగ్గురికి రూ.2,62,390 లక్షలు**



**మార్టూరు, జూలై 21, ప్రభాతవార్త**
నియోజకవర్గంలోని ముగ్గురు నిరుపేద రోగులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి చికిత్స నిమిత్తం ఆర్థిక సాయం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కృషితో మంజూరైంది. యద్దనపూడి మండలం సురవరపు పల్లి గ్రామానికి చెందిన మండలపు సుబ్బాయమ్మకు రూ.49,319, మార్టూరు మండలం లక్కవరం మైలపాటి వెంకట శివయ్యకు రూ.60,483, ఇంకొల్లు మండలం వంకాయలపాడుకు చెందిన వంకాయలపాటి సన్నీకి రోడ్డు ప్రమాదంలో తలకు గాయం కాగా గుంటూరులోని సమత హాస్పిటల్స్‌లో చికిత్స నిమిత్తం అత్యధికంగా రూ.1,52,588లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆయా చెక్కులను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు స్థానిక నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

## రెండో రోజు దస్తావేజు లేఖరులు పెన్‌డౌన్



**మార్టూరు, జూలై 21, ప్రభాతవార్త**
కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 396 జీవోకు వ్యతిరేకంగా మార్టూరులో దస్తావేజు లేఖరులు మంగళవారం రెండో రోజు పెన్ డౌన్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా దస్తావేజు లేఖరులు మాట్లాడుతూ తమను ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో వల్ల కొన్ని దశాబ్దాలుగా ఇదే వృత్తిని నమ్ముకొన్ని జీవిస్తున్న మేము రోడ్డున పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు.వెంటనే 396 జీవోను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖరులు పాల్గొన్నారు.

## లీకేజీపై ప్రశ్నిస్తే లాఠీచార్జి చేయడం అమానుషం - ఏఐవైఎఫ్




**పామూరు, జూలై 21, ప్రభాతవార్త**
నీట్ పేపర్ లీకేజీ అంశంపై ప్రశ్నించిన విద్యార్థులపై ఢిల్లీలో పోలీసులు లాఠీచార్జి చేయడాన్ని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పి.ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు. మార్కాపురం జిల్లా పామూరు మమ్మీ డాడీ కూడలి వద్ద ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పి.ప్రభాకర్ మాట్లాడుతూ నీట్ పరీక్ష పేపర్ లీకేజీకి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులు, యువకులు, నిరుద్యోగులపై పోలీసులు పాశవికంగా లాఠీచార్జి చేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ కళ్యాణ్, ఉదయ్ కృష్ణ, గణేష్, జీవన్, భాష తదితరులు పాల్గొన్నారు.

## మహానందీశ్వరుని సేవలో ఆకుపాటి వెంకటేష్



**పామూరు, జూలై 21, ప్రభాతవార్త**
నంద్యాల జిల్లాలోని ప్రసిద్దపుణ్యక్షేత్రం మహానందీశ్వరాలయంలో ప్రొటోకాల్ దర్శనం ద్వారా స్పర్శ దర్శనం, శ్రీ చక్ర అభిషేకం అద్భుతమైన దర్శనం అనంతరం స్వామివారి వేద ఆశీర్వాదం తీర్థ ప్రసాదాలు స్వీకరించిన ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తడికమల్ల సుబ్బారావు, సరాబు చంద్ర, కంట కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## హిందూ బంధువుల కొరకు వారానికి ఒక సారి ఆలయ సందర్శన కార్యక్రమం

**పామూరు, జూలై 21, ప్రభాతవార్త**
ప్రతి హిందువు వారంలో ఒక రోజు ఆలయాలను సందర్శించి సనాతన ధర్మాన్ని పాటించి భక్తిభావాలను పెంపొందించుకోవాలని తద్వారా దేశభక్తితో పాటు సాటివారి పట్ల ప్రేమానురాగాలు కలుగుతాయని దేవాలయ కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహబాబు తెలిపారు.పామూరు మదనవేణుగోపాల్‌స్వామి దేవస్థానం నందు ప్రతి శనివారం దాతల విరాళాల ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించడం జరిగిందన్నారు. శనివారం ఉదయం నుంచి వేణుగోపాలస్వామి దేవస్థానంలో జరిగే కార్యక్రమాల వివరాలు తెలియజేశారు. ఉదయం 8గంటలకు సహస్రనామార్చన సాయంత్రం 7గంటలకు గోత్రనామ పూజ 7.30 పల్లకి సేవ, 8 గంటలకు భజన కార్యక్రమం 8.30 గంటలకు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు ప్రత్యేకంగా రూపొందించబడినట్లు ఆయన తెలిపారు. యాంత్రిక జీవనంలో రకరకాల ఆలోచనలతో సతమతమవుతున్న వారికి ఈ ఆలయ సందర్శన కార్యక్రమం ఎంతో ఊరట కలిగిస్తుందని ఆయన తెలిపారు.

## రిజిస్ట్రేషన్‌శాఖ ప్రైవేటీకరణపై నిరసన

**- కందుకూరులో ఎమ్మెల్యేకి వినతిపత్రం**



**కందుకూరు జూలై 21, ప్రభాతవార్త**
రిజిస్ట్రేషన్ మరియు స్టాంపులశాఖ ప్రైవేటీకరణ ప్రభుత్వ నిర్ణయాన్ని విరమించుకోవాలని కందుకూరు సబ్ రిజిస్ట్రార్ పరిధిలోని డాక్యుమెంట్ రైటర్లు మరియు స్టాంప్ వెండర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నారు. ఈ మేరకు మంగళవారం పలువురు నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన చేపట్టారు. ఇందులో బాగంగా శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుని స్దానిక తెదేపా కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందచేశారు. జీవో నెంబర్ 396ను వెంటనే ఉపసంహరించు కోవాలని కోరారు. ఈ విషయంలో తమ పోరాటానికి మద్దతు తెలపాలని నాగేశ్వరరావుకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కోకా రంగారావు, వరికూటి శివరాం, బక్కమంతల నరసింహం, పూరిమిట్ల రవి అరకా మహేష్ తదితరులున్నారు.

## పెండింగ్ కేసులు పరిష్కరించండి

**- కందుకూరు డీఎస్పీ**



**కందుకూరు జూలై 21, ప్రభాతవార్త**
కందుకూరు సబ్‌డివిజన్‌లో పెండింగు కేసులను త్వరితగతిన ఛేధించాలని డీఎస్పీ సిహెచ్‌వి బాలసుబ్రహ్మణ్యం పోలీస్ అధికారులుకు సూచించారు. మంగళవారం సబ్‌డివిజన్‌ల్ పోలీసు అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు. స్దానిక డీఎస్పీ చాంబర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో సబ్‌డివిజన్ పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, పిల్లలు, సీనియర్ సిటిజన్‌తోపాటు అన్ని రకాల కేసులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. అసాంఘిక చర్యలు, శక్తులపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అన్ని పోలీస్ స్టేషన్లపరిధిలో పేకాట, కోడి పందాలు, గంజాయి పూర్తిగా నిర్మూలించాలని మరియు కందుకూరు పట్టణంలో ట్రాఫిక్‌పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కందుకూరు,గుడ్లూరు సీఐలు అన్వర్‌బాషా, రమేష్,ఎస్సైలు బార్గవ్,బాలక్రిష్ణ,వీవీపాలెం,మర్రిపూడి,పొన్నలూరు ఎస్సైలుతోపాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసులుకు ఇండోసెల్ డ్రోన్ కెమరాలు



**కందుకూరు జూలై 21, ప్రభాతవార్త**
కందుకూరు సబ్‌డివిజన్‌లోని ఉలవపాడు పోలీస్‌స్టేషన్‌కు ఇండోసెల్ కంపెనీ డ్రోన్ కెమెరాలు బహుకరించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతోకూడిన సుమారు రూ.1.80లక్షలు విలువైన కెమెరాలను మంగళవారం కందుకూరులో డీఎస్పీ సమక్షంలో ఉలవపాడు ఎస్సైకు ఆ కెంపెనీ డీజీఎం రంగారెడ్డి. పీఆర్‌వో లక్ష్మినాథ్‌రెడ్డిలు అందచేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ సిహెచ్‌వి బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ డ్రోన్ ద్వారా బహిరంగ ప్రదేశాల్లో పేకాట, కోడిపందాలు నిర్వహిస్తే డ్రోన్ ద్వారా నిఘా పెట్టి అరికట్టవచ్చని, తిరునాళ్ళు, ఉత్సవాలలో వ్యక్తుల కదలికలపై నిఘా పెట్టవచ్చని, జాతీయ రహదారి మీద ట్రాఫిక్ చిక్కులు తప్పించవచ్చని, ఇంకా పలు ఉపయోగాలు ఉన్నాయని కందుకూరు డీఎస్పీ తెలిపారు. డ్రోన్ సుమారు 5 కిలోమీటర్ల దూరం నుంచి వీడియోలు, ఫొటోలు తీయవచ్చని, అడవులలో, దట్టమైన చెట్ల మధ్య మనుషుల కదలికలు గుర్తించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ అన్వర్ భాషా,సబ్ డివిజన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పువ్వాడిని పరామర్శించిన ఆకుపాటి



**పామూరు, జూలై 21, ప్రభాతవార్త**
తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లుకి గత నెలలో గుండె సంబందిత బైపాస్ సర్జరీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్, టీడీపీ నాయకులు తడికమల్ల సుబ్బారావు,ఇండ్ల నరసింహారావు,కంటకోటయ్య, సరాబు చంద్ర, బండి రమేష్ తదితరులు వారి స్వగృహంలో పరామర్శించారు.

## నిజాయితీ చాటిన ఆర్టీసీ డ్రైవర్

**- బస్సులో మరిచిన రూ.60 వేలున్న బ్యాగు**

**- ప్రయాణికురాలికి అందజేసిన కంట్రోలర్**



**సింగరాయకొండ, జూలై 21, ప్రభాతవార్త**
అద్దంకి నుంచి తిరుపతి కి మంగళవారం ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సులో ప్రయాణించిన గంజి అంకమ్మ మార్గమధ్యంలో దిగే సమయంలో తన బ్యాగును బస్సులోనే మరిచిపోయారు.బస్సు గమ్యస్థానానికి చేరుకున్న అనంతరం తనిఖీ చేసిన డ్రైవర్ బ్యాగును గుర్తించి నిజాయితీగా సింగరాయకొండ బస్టాండ్ కంట్రోలర్ శ్రీనివాసరావుకు అప్పగించారు.బ్యాగు యజమాని కోసం కంట్రోలర్ శ్రీనివాసరావు విచారణ చేపట్టారు. ఈ క్రమంలో గంజి అంకమ్మ తన బ్యాగు పోయిందని తెలియజేశారు. బ్యాగులో ఉన్న నగదు, ఇతర వస్తువుల వివరాలను ఆమె చెప్పడంతో బ్యాగు ఆమెదేనని నిర్ధారించి, అందులో ఉన్న రూ.60 వేల నగదుతో పాటు బ్యాగును సురక్షితంగా అప్పగించారు.పోయిందనుకున్న నగదు తిరిగి దక్కడంతో గంజి అంకమ్మ ఆనందం వ్యక్తం చేస్తూ ఆర్టీసీ డ్రైవర్, కంట్రోలర్ శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు. వారి నిజాయితీ, బాధ్యతాయుతమైన విధి నిర్వహణను పలువురు అభినందించారు.

## పోయిందనుకున్న ఫోన్ అందజేత




**పర్చూరు, జూలై 21, ప్రభాతవార్త**
కారంచేడు మండలం కొడవలివారిపాలెం గ్రామానికి చెందిన వెనిగండ్ల యామిని చంద్ పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ గురించి ఈనెల 15న కారంచేడు పోలీసు వారికి ఫిర్యాదు చేయగా కారంచేడు పోలీసు వారు టెక్నాలజీని ఉపయోగించి ఆ మొబైల్ ఫోన్ కనిపెట్టి తిరిగి బాధితుడు వెలిగండ్ల యామిని చంద్‌కు మంగళవారం ఎస్సై ఎస్‌కే ఖాదర్ భాష అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు సంతోషంతో కారంచేడు పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.

## నిరుపేదలకు సీఎంఆర్‌ఎఫ్ ఆర్థిక సాయం

**- ఎమ్మెల్యే ఏలూరి కృషితో ఎల్‌ఓసీలు మంజూరు**

**- ముగ్గురికి రూ.2,62,390 లక్షలు**



**పర్చూరు, జూలై 21, ప్రభాతవార్త**
నియోజకవర్గంలోని ముగ్గురు నిరుపేద రోగులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి చికిత్స నిమిత్తం ఆర్థిక సాయం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కృషితో మంజూరైంది. యద్దనపూడి మండలం సురవరపు పల్లి గ్రామానికి చెందిన మండలపు సుబ్బాయమ్మకు రూ.49,319,మార్టూరు మండలం లక్కవరం మైలపాటి వెంకట శివయ్యకు రూ.60,483, ఇంకొల్లు మండలం వంకాయలపాడుకు చెందిన వంకాయలపాటి సన్నీకి రోడ్డు ప్రమాదంలో తలకు గాయం కాగా గుంటూరులోని సమత హాస్పిటల్స్‌లో చికిత్స నిమిత్తం అత్యధికంగా రూ.1,52,588లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆయా చెక్కులను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు స్థానిక నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

## బియ్యం బస్తాలు వితరణ



**చీరాల, జూలై 21, ప్రభాతవార్త**
చీరాల ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాల్లో భాగంగా గ్రౌండ్ నందు పేదల,వృద్దుల ఆకలి తీర్చుటకు కోటయ్య అనాద వృద్దాశ్రమానికి ఒక బస్తా బియ్యం, చీరాల, పేరాల దీన జన అన్నదాన సేవా సంఘానికి ఒక బస్తా బియ్యం నిర్వాహకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ పోలుదాసు రామకృష్ణ,సెక్రటరీ చారగుళ్ళ గురుప్రసాద్, అమరా వీరాంజనేయులు, నారాయణమూర్తి, రవిచంద్ర, తుకారాం, మోహన రావు, రవి, సత్యనారాయణ, శ్రీనివాసరావు, శేష సాయి, శివరామమూర్తి, తదితర వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఏలూరి చొరవతో ఆర్‌అండ్‌బి రోడ్లకు నిధులు



**పర్చూరు, జూలై 21, ప్రభాతవార్త**
ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చొరవతో పర్చూరు నియోజకవర్గ పరిధిలో ఆర్‌అండ్‌బి రహదారుల నిర్వహణకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. బాపట్ల ఆర్‌అండ్‌బి డివిజన్ పరిధిలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి ఎండీఆర్ వార్షిక నిర్వహణ పనుల కోసం రూ.22.50 లక్షలు కేటాయించారు. ఇందులో భాగంగా ఇంకొల్లు పరిధిలోని రహదారుల నిర్వహణకు ప్యాకేజీ8 కింద రూ.11లక్షలు, పర్చూరు పరిధిలో ప్యాకేజీ 9 కింద రూ.6లక్షలు, మార్టూరు మండల పరిధిలో ప్యాకేజీ 13 కింద రూ.5.50 లక్షలు మంజూరయ్యాయి. వర్షాకాలంలో దెబ్బతిన్న రహదారులను మరమ్మత్తు చేసి ప్రజలకు మెరుగైన రాకపోకలు కల్పించడమే లక్ష్యంగా ఈ నిధులు వినియోగించనున్నారు. అదే విధంగా ఇంకొల్లు, పర్చూరు, మార్టూరు ఆర్‌అండ్‌బి సెక్షన్ల పరిధిలోని రాష్ట్ర రహదారుల నిర్వహణ పనులకు మరో రూ.46.08 లక్షలు మంజూరయ్యాయి. ఇందులో ఇంకొల్లు సెక్షన్‌కు రూ.27.39 లక్షలు, పర్చూరు సెక్షన్‌కు రూ.10.70 లక్షలు, మార్టూరు సెక్షన్‌కు రూ.7.99 లక్షలు కేటాయించారు. రహదారుల నిర్వహణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అధికారులను ఆదేశించారు.

## అప్పుల బాధతో పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



**పర్చూరు, జూలై 21, ప్రభాతవార్త**
పర్చూరు పోలీసు స్టేషన్ పరిధిలోని బోడవాడ గ్రామ శివారులోని పంట పొలాల్లో వీరన్నపాలెం గ్రామానికి చెందిన తిమ్మనపల్లి శ్రీనివాసరావు(50) అనే వ్యక్తి పురుగుల మందు తాగి చనిపోయిన ఘటన జరిగింది. ఈ ఘటన గురించి చుట్టు పక్కల గొర్రెలు కాచుకునే కాపర్లు చూసి పోలీసులకు సమాచారం ఇవ్వగా, పర్చూరు పోలీసులు స్థలానికి చేరుకుని పరిశీలించగా శ్రీనివాసరావు అప్పటికే మృతపడి ఉన్నట్లు గుర్తించారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం అప్పుల భారం వల్ల మనస్థాపానికి గురై శ్రీనివాసరావు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. పర్చూరు పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి మార్చారు.

## కర్నూలు డీఎస్పీ రాఘవేంద్రరావును కలిసిన టీడీపీ నాయకులు



**పామూరు, జూలై 21, ప్రభాతవార్త**
కర్నూలు డీఎస్పీ కేవీ రాఘవేంద్రరావును పామూరు టీడీపీ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. 25 సంవత్సరాల క్రితం పామూరులో ఎస్సైగా పని చేసి సమర్ధవంతంగా విధులు నిర్వహించి పామూరు ప్రాంత ప్రజల మన్ననలు పొందిన రాఘవేంద్రరావు నేడు పదోన్నతిలో భాగంగా కర్నూలు డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కలవడం ఆనందంగా ఉందని నాయకులు పేర్కొన్నారు. డీఎస్పీని కలిసిన వారిలో పామూరు మాజీ సర్పంచ్ సోమిశెట్టి వెంకట నారాయణ, టీడీపీ నాయకులు పిడుగు శ్రీనివాసులు, వాయనేని రాఘవ, షేక్ హజరత్, గోళ్ళ వీరాంజనేయులు, పత్తు మస్తాన్, తదితరులు ఉన్నారు.

## పామూరు సీఐను మర్యాదపూర్వకంగా కలిసిన పాములపాటి



**పామూరు, జూలై 21, ప్రభాతవార్త**
పామూరు సీఐగా వినోద్ కుమార్ మంగళవారం ఆయన కార్యాలయంలో జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీ నారాయణస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పాములపాటి మాధవ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐను పట్టువస్త్రంతో సత్కరించి, శ్రీ నారాయణస్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో పామూరు మండల టీడీపీ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు డోలా శేషాద్రి, మిట్టపాలెం శ్రీ నారాయణస్వామి కాకతీయ కమ్మవారి అన్నదాన సత్రం కమిటీ సభ్యులు రాయి రాజేంద్రప్రసాద్, చావా వెంకటేశ్వర్లు, చావా వేణుగోపాల్, గడ్డం శ్రీనివాసరావు, దారపనేని కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## షైనింగ్ స్టార్స్ విద్యార్థులకు మానవత సంస్థ సత్కారం



**పామూరు, జూలై 21, ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం చేత షైనింగ్ స్టార్స్‌గా ఎంపికైన పామూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎస్‌వి రోహిత్,ఆర్.అంకిత,స్వాతిలను పామూరు మానవతా స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో మంగళవారం కళాశాలలో ఘనంగా సత్కరించారు. విద్యార్థులకు ప్రశంసా పత్రం జ్ఞాపికలతో పాటు పెద్ద బాల శిక్ష పుస్తకాలను బహుకరించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ స్థాయి విజయాలు సాధించడానికి కృషి చేసిన ప్రిన్సిపాల్, అధ్యాపకులు గుత్తి రమణయ్యతో పాటు ఇతర అధ్యాపక బృందాన్ని మానవత సంస్థ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మానవత సంస్థ చైర్మన్ కల్లూరి రామిరెడ్డి, అధ్యక్షులు సేగు కృష్ణయ్య, ట్రెజరర్ సాల్మన్ రాజు, కన్వీనర్ వెండిదండి వెంకటేశ్వరరెడ్డి,సభ్యులు తిరుపతిరెడ్డి,వైవి.సుబ్బయ్య,రంగారెడ్డి,రమేష్, వెంకటేశ్వరరావు, శ్రీనివాసులు, గడ్డం రామారావు తదితరులు పాల్గొన్నారు.

7:7.qxd 7/21/2026 11:19 PM Page 1



# మార్కాపురం వార్త



## నిర్వాసిత యువతకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వాలి

**- ప్రభుత్వమే చట్టాలను అమలు చేయకపోతే ఎలా : బివి శ్రీనివాస శాస్త్రి**

**మార్కాపురం, జులై 21,ప్రభాతవార్త**

వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితుల పట్ల ప్రభుత్వం నిరక్ష్యంగా వ్యవహరించడం సరికాదని, 2013 భూ సేకరణ, పునరావాస చట్టం ప్రకారం 18 సంవత్సరాలు నిండిన నిర్వాసిత యువతీ, యువకులందరికీ వెంటనే ఆర్అండ్ఆర్ (రీహాబిలిటేషన్ అండ్ రీసెట్టిల్‌మెంట్) ప్యాకేజీ చెల్లించాలని ఎన్జీవో మార్కాపురం తాలూకా యూనిట్ అధ్యక్షుడు బివి శ్రీనివాస శాస్త్రి డిమాండ్ చేశారు. శ్రీ పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో 18 సంవత్సరాలు నిండిన యువతకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అమలు చేయాలని కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన బివి శ్రీనివాస శాస్త్రి దీక్షలో పాల్గొన్న యువతకు పూలమాలలు వేసి దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రూపొందించిన 2013 భూ సేకరణ చట్టంలో నిర్వాసితుల పునరావాసం, పునరావాస హక్కులపై స్పష్టమైన నిబంధనలు ఉన్నాయని చెప్పారు.ఆ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం చట్ట ఉల్లంఘనతో సమానమని విమర్శించారు. గ్రామాలను ఖాళీ చేసి ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అభివృద్ధి పనులకు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం నిర్వాసితుల హక్కుల విషయంలో వెనుకడుగు వేయడం సమంజసం కాదని అన్నారు. దీక్షలకు సంఘీభావం తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి. తిరుపతిరెడ్డి, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జి కొండయ్య, సీఐటయు మార్కాపురం పట్టణ కార్యదర్శి పందిటి రూబేను, కార్ స్టాండ్ వర్కర్స్ యూనియన్ ట్రెజరర్ బలుసు పార్టీ కాశయ్య తదితరులు మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 18 సంవత్సరాలు నిండిన నిర్వాసిత యువతకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అమలు చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో నిర్వాసితుల సంఘం కోకన్వీనర్ దగ్గుపాటి సోమయ్యతో పాటునిర్వాసిత గ్రామాలయువతీ, యువకులు, బొల్లవరంమల్లికార్జున,మద్దూరిశశీంద్ర,పవన్,అంజి,రంగసాయిలు,మండ్లఅనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పంటల బీమాపై రైతులకు అవగాహన

**- వేములకోట రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం**

**మార్కాపురం, జులై 21,ప్రభాతవార్త**





మార్కాపురం మండలం వేములకోట రైతుసేవా కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి కే.బుజ్జిబాయి ఆధ్వర్యంలో సోమవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంటలు సాగు చేసిన రైతులు తప్పనిసరిగా పంటల బీమా నమోదు చేసుకోవాలని సూచించారు. పత్తికి రూ.2,100, కందికి రూ.430, వరికి రూ.860, మినుముకు రూ.205, మిరపకు రూ.4,500 చొప్పున బీమా ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. సమీపంలోని మీ సేవ కేంద్రం లేదా బ్యాంకులో ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌బుక్‌తో నమోదు చేసుకోవచ్చున్నారు. అనంతరం ఏపి ఏఐఎంఎస్ (ఆంధ్ర ప్రదేశ్ అగ్రికల్చర్ ఇన్ఫర్మేషన్ మేనేజ్మెంట్ సిస్టం) యాప్‌పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ యాప్ ద్వారా ఎరువుల పంపిణీ, ప్రభుత్వ పథకాల సమాచారం, పంటల సాగుపై సాంకేతిక సూచనలు, అధికారులు సంప్రదింపు వివరాలు, పంట నష్టం అంచనా వంటి సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సునీల్ నాయక్, గ్రామ వ్యవసాయ సహాయకులు భూపాల్, నవ్యభారతి, రైతులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాలో దివ్యాంగులకు ఉపాధి అవకాశాలు

**- 170 మంది హాజరు.. 41 మందికి ఉద్యోగాలు**

**మార్కాపురం, జూలై 21, ప్రభాతవార్త**





ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మార్కాపురం నియోజకవర్గంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో దివ్యాంగులు, నిరుద్యోగ యువత కోసం నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది.జాబ్ మేళాలో 25 ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులు పాల్గొని అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 170 మంది నిరుద్యోగ యువత హాజరుకాగా, వారిలో 41 మంది వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. మరో 30 మంది దివ్యాంగులు తదుపరి ఇంటర్వ్యూలకు ఎంపిక అయ్యారు.ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ వక్కలగడ్డ మల్లికార్జున్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న జాబ్ మేళాలను యువత సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలు సాధించి జీవితంలో స్థిరపడాలని సూచించారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎం కంచిబాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి నెల ఒక నియోజకవర్గంలో జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఎం వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఇబ్రహీం, జిల్లా ప్లేస్‌మెంట్ అధికారి టి నాథన్తో పాటు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి శిక్షణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## దస్తావేజు లేఖరుల అర్ధనగ్న ప్రదర్శన

**- కొనసాగిన 2వ రోజు పెన్‌డౌన్ కార్యక్రమం**

**- పెన్‌డౌన్‌కు సిఐటియు నాయకుల సంఘీభావం**

**మార్కాపురం టౌన్, జులై 21, ప్రభాతవార్త**



జిల్లా కేంద్రమైన మార్కాపురం పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో దస్తావేజు లేఖర్ల పెన్ డౌన్ కార్యక్రమం రెండో రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో భాగంగా దస్తావేజు లేఖరుల సంఘం మార్కాపురం శాఖ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట దస్తావేజు లేఖరులు చొక్కాలు విప్పి అర్ధనగ్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ దస్తావేజు లేఖర్లు షేక్ హుస్సేన్ పీరా, టి. సుబ్బారావు, స్టార్ మస్తాన్, పిన్నిక శివ యాదవ్‌లు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొస్తున్న జీవో నంబర్ 396ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్ళుగా దస్తావేజు లేఖరులుగా జీవనం సాగిస్తున్నామని, ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విధానంతో అనేక కుటుంబాలు రోడ్డున పడతాయని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించిన సేవలతోపాటు కక్షిదారుల సొంత వ్యవహారమైన దస్తావేజుల తయారీ విధానమును రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలకు అప్పగిస్తూ జారీ చేసిన జీవో నెంబర్ 396 ను రాష్ట్రంలోని దస్తావేజు లేఖర్లు అందరూ వ్యతిరేకిస్తున్నారని కావున దీనిని వెంటనే రద్దు చేయాలని కోరారు. అంతేకాకుండా ఎంతోమంది నిరుద్యోగులు సంవత్సరాల తరబడి లేఖర్ల వృత్తిలో కొనసాగుతూ లక్షలాది మంది జీవనం సాగిస్తున్నారని జీవో నెంబర్ 396 ను అమలుపరిస్తే అందరూ రోడ్డున పడాల్సిన దుస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న ఈ జీవో ప్రకారం రిజిస్ట్రేషన్లు జరిగితే కక్షిదారులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. కార్పొరేట్ రిజిస్ట్రేషన్స్ మాకొద్దు కాగితాల రిజిస్ట్రేషన్ మాకు ముద్దు అంటూ నినాదాలు చేశారు. దస్తావేజు లేఖరులు అందరికీ లైసెన్సులు ఇచ్చి ఇదే వృత్తిలో కొనసాగే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖరులు ఎ.సీతారామిరెడ్డి, బూదాల మోహన్, జహీర్‌రాజ్, వెంకటరెడ్డి,షేక్ మున్వర్, రమణారెడ్డి, ఐ.కిరణ్,మల్లెబోయిన శ్రీనివాసులు, దూదేకుల నాసరయ్యలతో పాటు పలువురు దస్తావేజు లేఖరులు, స్టాంపు వెండర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

**పెన్‌డౌన్‌కు సిఐటియు నాయకుల సంఘీభావం...**

జీవో నెంబర్ 396 ను రద్దు చేయాలని కోరుతూ దస్తావేజు లేఖరులు చేపట్టిన నిరవధిక పెన్‌డౌన్ కార్యక్రమానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి. సోమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి డికెఎం రఫీలు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యం, విద్య వంటి సేవల దగ్గర నుంచి ప్రతిదీ ప్రయివేటు పరం చేసేందుకు కూటమి ప్రభుత్వం తెగ ఆరాటపడుతుందని, చివరకు ప్రభుత్వాన్ని కూడా పి.పి.పి విధానంలో ఏర్పాటు చేస్తుందేమోనని ఎద్దేవాచేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి, జీవోను ఉపసంహరించుకొని దస్తావేజు లేఖరులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



## బాలికలకు ట్రై సైకిళ్లు పంపిణీ



**రాచర్ల, జూలై 21 ప్రభాతవార్త**

రాచర్ల పేట ఎంపిపి పాఠశాలలో విభిన్న ప్రతిభావంతులైన బాలికలుకుమారి, జి బాలగురువమ్మ, పివైష్ణవిలకు మండల విద్యాశాఖ అధికారులు వి గిరిధరశర్మ, షేక్ మొయినుద్దీన్‌లు స్థానిక పాఠశాలలో రెండు చక్రాల (ట్రై) సైకిళ్లను మంగళవారం అందజేశారు. అదేవిధంగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సమకూర్చిన నోట్ పుస్తకాలను వారు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అనంతరం జేపీ చెరువు స్పెషల్, రాచర్ల జడ్‌పిహెచ్ పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. విద్యార్థుల స్థాయిని తెలుసుకొని సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వం మంజూరు చేసిన షూస్ ను మండల ఎంఈఓ కార్యాలయ సమీప బీసీ భవన్లో విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎం బి ఎల్ రామానాయక్, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం వెంకటేశ్వర్లు,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

### పిఆర్ ఏఈగా బాధ్యతలు స్వీకరించిన రమణమూర్తి

**రాచర్ల, జూలై 21 ,ప్రభాతవార్త**

రాచర్ల పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ)గా కెవి రమణమూర్తి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఈదుల రంగస్వామిరెడ్డి గత జూన్ నెల 30వ తేదీన పదవి విరమణ చేయగా ఆయన స్థానంలో కంభం పిఐయులో పనిచేస్తున్న రమణమూర్తిని ఉన్నతాధికారులు రాచర్ల ఇన్చార్జి ఏఈగా నియమించారు.

## 72 గంటల్లో సమస్య పరిష్కారం చేసిన ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు, జూలై 21 ,ప్రభాతవార్త**



గిద్దలూరు నియోజకవర్గం గత వారం శనివారం రోజు కొమరోలు మండలం పోసుపల్లి, రెడ్డిదర్ల మొదలగు గ్రామానికి చెందిన విద్యార్థులు బస్సు సదుపాయం కల్పించాలని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని కలిసి వినతిపత్రం ద్వారా కోరారు. వెంటనే ఆయన ఆర్టీసీ డిఎం మౌనికతో మాట్లాడి వెంటనే సోమవారం ఉదయం 7:00 గంటలకు బస్సు పోసుపల్లి గ్రామానికి బస్సు చేరుకుంది. ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కాని గ్రామ ప్రజల, విద్యార్థుల బస్సు సమస్య ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని కలిసిన వెంటనే 72 గంటల్లో పరిష్కారం చేశారని అందుకుగాను విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు సంతోషం వ్యక్తంచేస్తూ ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే ముత్తుముల

**- నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై చర్చ**



**గిద్దలూరు, జూలై 21 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును గిద్దలూరు నియోజకవర్గ శాసన సభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి అమరావతి సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో చర్చించారు.గిద్దలూరు నియోజక వర్గంలో భవిష్యత్తులో తాగునీటి సమస్య తలెత్తకుండా శాశ్వత చర్యలు చేపట్టేందుకు అవసరమైన నిధులు, ప్రణాళికలపై చర్చించారు. అలాగే నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ కాలువల ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా గిద్దలూరులో ఆధునిక పార్కు నిర్మాణం, కంభం చెరువు అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన నిధుల విడుదల, చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్యమంత్రి గారికి వివరించారు. ముఖ్యంగా గిద్దలూరు సాగిలేరు వాగుపై రిటైనింగ్ వాల్ నిర్మాణం, చెక్‌డ్యామ్ ఏర్పాటు అత్యవసరమని, దీనివల్ల వరదల నివారణతో పాటు భూగర్భ జలాల పెరుగుదల, రైతులకు మరియు ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలుగుతుందని వివరించి, ఈ పనులకు తగిన పరిపాలనా అనుమతులు, నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. గిద్దలూరునియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రినారాచంద్రబాబునాయుడు హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి తెలిపారు.

## పంట బీమా నమోదు తప్పనిసరి

**- ఈక్రాప్ నమోదు తోనే ప్రభుత్వ ప్రయోజనాలు**

**- జిల్లా వ్యవసాయ అధికారి ఇన్‌చార్జి డి. బాలాజీనాయక్**





**మార్కాపురం, జూలై 21, ప్రభాతవార్త**

మార్కాపురం మండలంలోని చింతకుంట గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి ఇన్‌చార్జి డి. బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో పంట బీమా, ఈక్రాప్ బుకింగ్, ఏపీ ఏ ఐ ఎం ఎస్ యాప్‌పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డి. బాలాజీ నాయక్ మాట్లాడుతూ రైతులు సాగు చేసిన పంటలకు తప్పనిసరిగా పంట బీమా నమోదు చేసుకోవాలని సూచించారు. పత్తికి రూ.2,100, కందికి రూ.430, వరికి రూ.860, మినుముకు రూ.205, మిరపకు రూ.4,500 చొప్పున బీమా ప్రీమియం చెల్లించాలని తెలిపారు. రైతులు ఆధార్ కార్డు, పట్టాదార్ పాసుపుస్తకంతో సమీప మీ సేవ కేంద్రం లేదా బ్యాంకులో నమోదు చేసుకోవచ్చని చెప్పారు.అనంతరం ఈక్రాప్ బుకింగ్ ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, పెట్టుబడి సాయం, పంట నష్టపరిహారం, పంట రుణాల వంటి ప్రయోజనాలు పొందేందుకు పంటల నమోదు తప్పనిసరని పేర్కొన్నారు. గ్రామ స్థాయి వ్యవసాయ సిబ్బంది పొలాల వద్దకే వచ్చి జియోట్యాగింగ్ ద్వారా పంటల నమోదును పూర్తి చేస్తారని వివరించారు.మండల వ్యవసాయ అధికారి కె. బుజ్జిబాయి మాట్లాడుతూ, వ్యవసాయ రంగంలో పారదర్శకత, డిజిటలైజేషన్ కోసం ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన తిశితిlలీ యాప్ రైతులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ యాప్ ద్వారా ఆధార్ ఆధారిత ఎరువుల పంపిణీ, భూమి-పంట వివరాల నమోదు, పంటల సాగుపై సాంకేతిక సూచనలు, ప్రభుత్వ పథకాల సమాచారం, అధికారుల సంప్రదింపు వివరాలు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో పంట నష్టం అంచనా వంటి అనేక సేవలు ఒకే వేదికపై లభిస్తాయని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఇన్‌చార్జి డి. బాలాజీ నాయక్, ఎల్‌డీఎం షహీర్, మండల వ్యవసాయ అధికారి కె. బుజ్జిబాయి, వ్యవసాయ విస్తరణ అధికారి సునీల్ నాయక్, గ్రామ వ్యవసాయ సిబ్బంది భూపాల్, నవ్యభారతి తదితరులు, రైతులు పాల్గొన్నారు.

## భక్తి వెల్లువలో మార్కాపురం

- వైభవంగా జగన్నాథ రథయాత్ర
- హరినామ సంకీర్తనతో మారుమోగిన మార్కాపురం
- కన్నులపండువగా...జగన్నాథ రథోత్సవం
- రథం లాగిన భక్తజనం
- జగన్నాథుని కటాక్షంతో పులకించిన మార్కాపురం

**మార్కాపురం, జూలై 21, ప్రభాతవార్త**







మార్కాపురం పట్టణం మంగళవారం భక్తి పారవశ్యంలో మునిగిపోయింది.హరే కృష్ణ గోల్డెన్ టెంపుల్ (బంజారాహిల్స్, హైదరాబాద్) మరియు శ్రీ జగన్నాథ సీతారామ అన్న క్షేత్రం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ జగన్నాథ రథయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. వేలాది మంది భక్తులు పాల్గొని రథయాత్రను విజయవంతం చేశారు.దసరా మండపం నుంచి ప్రారంభమైన రథయాత్ర ఆర్టీసీ బస్టాండ్, కోర్టు సెంటర్ మీదుగా చెన్నకేశవస్వామి దేవస్థానానికి చేరుకుని, అక్కడి నుంచి నాలుగు మాడ వీధుల్లో వైభవంగా సాగింది."హరేరామ..హరేకృష్ణ" నామ సంకీర్తనలతో పట్టణమంతా మారుమోగగా,భక్తులు జగన్నాథ స్వామి,బలదేవుడు,సుభద్ర అమ్మవార్ల దివ్యదర్శనం చేసుకుని ఆధ్యాత్మిక ఆనందాన్ని ఆస్వాదించారు.రథాన్ని భక్తిశ్రద్ధలతో లాగుతూ హరినామ సంకీర్తనలో పాల్గొన్న భక్తులు జగన్నాథుని కటాక్షం పొందిన ఆనందంలో మునిగిపోయారు. ఈసందర్భంగా పాహండి ఉత్సవం, ప్రత్యేక పూజలు, మహా మంగళహారతి ఘనంగా నిర్వహించారు. అనంతరం భగవంతుడికి 108 రకాల నైవేద్యాలు సమర్పించారు.సహదేవ ప్రభుఆధ్యాత్మిక ప్రవచనం భక్తులను ఆకట్టుకోగా,కార్యక్రమం ముగింపులో వేలాది మంది భక్తులకు మహా ప్రసాదాన్ని పంపిణీ చేశారు.రథయాత్రలో మహిళలు,యువత, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని మార్కాపురంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. జగన్నాథుని రథోత్సవం భక్తుల హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయింది.

## వైభవంగా ప్రారంభమైన సాయినామ సప్తాహం





**కనిగిరి, జులై 21, ప్రభాతవార్త**

కనిగిరి షిర్డీ సాయిబాబా దేవస్థానంలో మంగళవారం సాయిబాబా అఖండ సాయి సప్తాహం, గురు పౌర్ణమి మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం నుంచి సాయినాథునికి అభిషేకాలు, అలంకరణలు, కాగడ హారతి కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం అఖండ జ్యోతి ప్రజ్వలన సానికొమ్ము రంగనాయకులురెడ్డి, పద్మావతి దంపతులు నిర్వహించారు. గోపూజ కార్యక్రమం సద్గురు సాయి సేవా సమితి అధ్యక్షుడు దేవకి సుబ్రహ్మణ్యం, భాగ్యలక్ష్మి దంపతులు నిర్వహించారు. ధుని పూజలు దేవస్థానం కమిటీ అధ్యక్షులు కొప్పరపు సత్యాలు, పరమేశ్వరి దంపతులు నిర్వహించారు. సాయి మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పట్టణంలో బిక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవస్థానం కమిటీ గౌరవ అధ్యక్షులు బోయిళ్ళ తిరుపతిరెడ్డి, కుందురు తిరుపతిరెడ్డి, దేవస్థానం కమిటీ అధ్యక్షులు కొప్పరపు సత్యాలు, కార్యదర్శి బాలు ఓబుల్‌రెడ్డి, కోశాధికారి ముచ్చర్ల ధర్మారావు, సంయుక్త కార్యదర్శి కొలిపర్తి మారుతి, సంయుక్త కార్యదర్శి వాగిచెర్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు నార్లపాటి సాంబశివరావు, వీసీ రామశాస్త్రి, తంగుటూరి గోవిందరావు, సింగరాజు మాలకొండేశ్వరరావు, శ్రీరాం మురళి, జాయింట్ సెక్రటరీ సానికొమ్ము తిరుపతిరెడ్డి, కమిటీ సభ్యులు రాచమడుగు సంజీవయ్య, ఒంటేరు పెద్దన్న, మునగా ప్రసాద్, బుసిరెడ్డి నాగేశ్వరరెడ్డి, గాదంశెట్టి ప్రసాద్, హనుమంతరావు, పాల్వాది జయరాం, జగదీష్, మల్లిఖార్జునరావు, సుబ్రహ్మణ్యం, పల్లా మాలకొండ్రాయుడు, పైడిమర్రి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## సెలవుపై వెళ్లిన తహసీల్దార్ తిరిగి విధుల్లోకి

**యర్రగొండపాలెం, జులై 21, ప్రభాతవార్త**




యర్రగొండపాలెం నూతన తహసీల్దార్‌గా బదిలీలలో వచ్చి చేరి ఒక్క రోజు కూడా విధులు నిర్వహించకుండా సెలవుపై వెళ్లిన తహసీల్దార్ ఎన్.జయలక్ష్మి తిరిగి మంగళవారం విధుల్లోకి చేరారు.యర్రగొండపాలెం తహసీల్దార్ మంజునాథరెడ్డి స్థానంలో జూన్ 11వ తేదీ నూతన తహసీల్దార్‌గా ఎన్.విజయలక్ష్మి బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ఒక్క రోజు కూడా యర్రగొండపాలెం తహసీల్దార్‌గా విధులు నిర్వహించకుండానే ఆ మరుసటి రోజు నుంచే సెలవులలో వెళ్లిపోయారు.ఆమె స్థానంలో డిప్యూటీ తహసీల్దార్‌గా ఉన్న విజయ భాస్కర్ ఈనెల 2వ తేదీన యర్రగొండపాలెం ఇన్‌చార్జి తహసీల్దార్‌గా విధులు నిర్వహించారు. సెలవులో వెళ్లిన విజయలక్ష్మి తిరిగి బాధ్యతలు చేపట్టారు.

## దోర్నాల హైవే టోల్‌ప్లాజా హసనాబాద్ పేరు

**- హసనాబాద్ గ్రామస్తుల విజయంగా భావిస్తున్న ప్రజలు**

**పెద్దదోర్నాల, జులై 21, ప్రభాతవార్త**



కర్నూలు- గుంటూరు జాతీయ రహదారిపై నిర్మించిన టోల్ ప్లాజాకు హసనాబాద్ టోల్ ప్లాజా అనే పేరును జిల్లా కలెక్టర్ నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ఇండియా అధికారులు ఆమోదించారు.ఈ నిర్ణయాన్ని హసనాబాద్ గ్రామస్తులు తమ న్యాయ పోరాటానికి దక్కిన విజయంగా స్వాగతించారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు తొలుత జమ్మి దోర్నాల పేరును టోల్ ప్లాజాకు ఏర్పాటు చేస్తుండగా హసనాబాద్ గ్రామస్తులు అడ్డుకున్నారు. టోల్ ప్లాజా నిర్మాణం కోసం విలువైన మా హసనాబాద్ గ్రామ భూములు ఇచ్చాము. మా గ్రామం పరిధిలో టోల్‌ప్లాజా నిర్మించారు. హసనాబాద్ గ్రామం టోల్ ప్లాజా నిర్మాణానికి భూములు త్యాగం చేసింది. భూములు త్యాగం చేసిన గ్రామానికి సంబంధించి హసనాబాద్ పేరునే ఏర్పాటు చేయాల్సిన హైవే అధికారులు జమ్మిదోర్నాల పేరుతో టోల్ ప్లాజాకు బోర్డు ఏర్పాటు చేస్తుండడంతో ఇది ఎక్కడి న్యాయం అంటూ హసనాబాద్ గ్రామస్తులు టోల్ ప్లాజాకు పెట్టే జమ్మిదోర్నాల బోర్డు ఏర్పాటు పనులు అడ్డుకున్నారు. టోల్ ప్లాజా వద్ద జమ్మిదోర్నాల గ్రామస్తులు ధర్నా, రాస్తారోకో చేస్తూ ఆందోళన చేశారు. దీంతో జమ్మిదోర్నాల, హసనాబాద్ గ్రామస్తుల మధ్య ఘర్షణలు చేలరేగి వివాదం చోటు చేసుకుంది. ఈ విషయంలో ఎంపీపీ గుమ్మ పద్మజా, ఆమె భర్త యల్లేష్, గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి హైకోర్టును ఆశ్రయించారు. దీంతో టోల్ ప్లాజాకు జమ్మిదోర్నాల పేరును పెట్టకుండా హైకోర్టు స్టే విధించింది. దీంతో క్షేత్ర స్థాయిలో విచారణ చేసి నివేదికను అందజేయాలని జిల్లా ఉన్నతాధికారులను హైకోర్టు ఆదేశించింది. హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్, నేషనల్ హైవే అథారిటీ అధికారులు, గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. హసనాబాద్ పేరును టోల్‌ప్లాజాకు పెట్టుటకు అంగీకరించారు. ఉన్నతాధికారులు విచారించి నివేదికను కోర్టుకు అందజేశారు. దీంతో హసనాబాద్ గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది. గ్రామపెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఫేక్ మస్టర్లకు చెక్.. వీబీజీ రామ్‌జీ పనుల్లో పారదర్శకతకు ప్రాధాన్యం

**- జమ్మిదోర్నాలలో వీబీజీ రామ్ జీ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన డ్వామా పీడీ సీహెచ్ సువార్త**

**పెద్దదోర్నాల, జులై 21, ప్రభాతవార్త**



ఉపాధి హామీ పనులలో ఫేక్ మస్టర్లు నమోదు కాకుండా అధికారులు, ఫీల్డ్ సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా డ్వామా ప్రాజెక్టు డైరక్టర్ సీహెచ్ సువార్త ఆదేశించారు. మంగళవారం జమ్మిదోర్నాల గ్రామంలో వీబీజీ రామ్‌జీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. పనులు జరుగుతున్న ప్రదేశంలో కూలీల హాజరు, మస్టర్ నమోదు, పనుల పురోగతి, నాణ్యతను పరిశీలించారు. పనికి వచ్చిన కూలీలకు ముందుగానే మార్కింగ్ వేసి, వారితోనే పనులు చేయించాలని, ఎట్టి పరిస్థితులలోనూ ఫేక్ మస్టర్లు నమోదు చేయరాదని ఆమె స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ.312 రూపాయల దినసరి వేతనం అందుతున్నందున, అర్హులైన ప్రతి వేతనదారునికి పారదర్శకంగా పని కల్పించి, నిబంధనల ప్రకారం వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఉపాధి హామీ పథకం అమలులో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరిస్తూ, ప్రభుత్వ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సిబ్బందికి ఆదేశించారు. వీబీజీ రామ్ జీ ద్వారా చిన్న సన్న కారు రైతులకు పండ్ల తోటలు పెంచుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. మూడు సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చు ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. రాబోయే రోజుల్లో మార్కాపురం జిల్లాలో హార్టికల్చర్ హబ్‌గా మార్చే దిశగా రైతులను ప్రోత్సహించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం గత సంవత్సరం నాటిన పండ్ల తోటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ తనిఖీల్లో ఉపాధి ఏపీవో ఎస్.చాణక్య, టెక్నికల్ అసిస్టెంట్లు కష్టం రాజు, భాష, నాగేశ్వరర్రా, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## భూసారం పెరగాలంటే పచ్చిరొట్ట ఎరువులు వాడాలి -ఎఒ

**అద్దంకి, జూలై 21, ప్రభాతవార్త :**



భూసారం పెరగాలంటే తప్పని సరిగా పచ్చిరొట్ట పంటలు సాగు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ సూచించారు. గోవాడ, చినకొత్తపల్లి గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమం లో భాగం గా వ్యవసాయాధికారి మాట్లాడుతూ అధిక రసాయన ఎరువుల వాడకం వలన సూక్ష్మ జీవులు, బాక్టీరియా చనిపోతాయని తెలిపారు. భూమికి మేలు చేసే సూక్ష్మ జీవుల అభివృద్ధికి సేంద్రీయ పదార్థాలు అవసరమని ఇవి పశువుల ఎరువు , పచ్చిరొట్ట పంటలు కలియదున్నడం వలన అందుతాయని తెలిపారు. పంట సాగు చేసే రైతులు పంటల బీమా పథకం కింద నమోదు చేసుకోవాలని సూచించారు. జూలై 31 లోపు మిరప, నువ్వులు, ప్రత్తి, మినుము, కంది, సజ్జ కి గడువు తేదీ అని వరి కి ఆగస్టు 15 వరకు పొడిగించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ శేషారావు, వ్యవసాయ సహాయకులు శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో మిధున్‌సాయి పుట్టిన రోజు వేడుకలు

**అద్దంకి, జూలై 21, ప్రభాతవార్త :**



రోటరీ క్లబ్ సింగర కొండ అద్దంకి వారి ఆధ్వర్యంలో, సీనియర్ రొటేరియన్ సందిరెడ్డి శ్రీనివాసరావు మనుమడు బోడెంపూడి మిథున్ సాయి పుట్టినరోజు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి తల్లి తండ్రులు బోడెంపూడి కిరణకుమార్ శ్రీదేవి సౌజన్యంతో, సింగరకొండ శ్రీరామ వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు పువ్వాడ రామకోటేశ్వరావు, కార్యదర్శి కరి రామయ్య, ట్రెజరర్ గూడా లక్ష్మీరెడ్డి, సందిరెడ్డి శ్రీనివాసరావు,పసుపులేటి ఆంజనేయులు, చప్పిడివీరయ్య, మలాది శ్రీనివాసరావు, మలాది కోటేశ్వరరావు, పిఎల్‌వి నరసింహారావు, బి. సుబ్రహ్మణ్యం, కొల్లిపర నాగయ్య, తమ్మన శ్రీనివాసరావు,బోడెంపూడి మారుతీరావు, రామ్మోహనరావు అంజాద్ భాషా,పూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో బర్త్‌డే కేక్ కట్ చేసి మిథున్ సాయికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## సత్రం బడిని పరిశీలించిన స్వచ్ఛ్‌భారత్ డైరెక్టర్

**అద్దంకి, జూలై 21, ప్రభాతవార్త :**



స్వచ్ఛ్ ఆంధ్రప్రదేశ్ కార్పోరేషన్ డైరెక్టర్ చిన్ని లక్ష్మీ శ్రీనివాసరావు మంగళవారం అద్దంకి పట్టణంలోని ప్రాథమిక పాఠశాల (సత్రం బడి)ను సందర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు, విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు, స్వచ్ఛ్ భారత్ డైరెక్టర్ పాఠశాలను పరిశీలించారు. గతంలో ఈ పాఠశాల ఎంతో అభివృద్ధిలో వుండేదని, ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడంతోపాటు పాఠశాలను 5వ తరగతి వరకు మాత్రమే కుదించడం, ఈ ప్రాంత విద్యార్థినీ, విద్యార్థులకు ఉన్నత తరగతులకు వెళ్ళడానికి ఇబ్బందిగా వుందన్నారు. ఇక పాఠశాల పరిసరాలు, శానిటేషన్ పరంగా పబ్లిక్ టాయిలెట్స్, అశుభ్రంగా వుండి, విద్యార్థినీ, విద్యార్థులు అసౌకర్యానికి గురి అవుతున్నారని అన్నారు. పాఠశాలలో భవితా కేంద్రం వుందని, దీనికి తోడు ఆర్టిజం సెంటర్‌ను కూడ ఏర్పాటు చేయాలని ఈ విషయాలను ఉన్నతాధికారులు, మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి పాఠశాల అభివృద్ధికి కృషిచేస్తానని, శ్రీనివాసరావు వెల్లడించారు.

## రెండవ రోజుకు చేరిన స్టాంప్ రైటర్ల పెన్‌డౌన్ కార్యక్రమం

**అద్దంకి, జూలై 21, ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం స్థిరాస్థి కొనుగోలు, అమ్మకం దార్ల విషయంలో 396 జి.ఒ.ను విడుదల చేయనున్న నేపధ్యంలో స్టాంప్ రైటర్లు అందుకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా పెన్‌డౌన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నిరసన రెండవ రోజుకు చేరింది. అద్దంకిలోని సబ్ రిజిస్టార్ కార్యాలయం ఎదుట స్టాంప్ రైటర్లు, వెండర్లు, టైపిస్టులు, గుమస్తాలు, రెండు రోజులుగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. రిజిస్ట్రేషన్ శాఖను ప్రైవేటు కంపెనీలకు పిపిపి పద్ధతి ద్వారా రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలను తీసుకురావాలని, 396 జి.ఒ.ను రాష్ట్ర ప్రభుత్వం తేనున్నదని, దీని వలన ప్రజల స్థిరాస్థిలకు రక్షణ కోల్పోయి ప్రమాదం వుందని, నిరసన పాల్గొన్న వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో లక్షలాధి మంది దస్తావేజు లేఖర్లు, కుటుంబాలు జీవనోపాధి కోల్పోయి ప్రమాదం వుందని, వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఈజిఒను నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేకర్లు, నెడమర్తి వెంకటసుబ్బారావు, ధర్మవరపు శ్రీనివాసరావు, కోరే సురేంద్ర, కోటి, బి.సురేష్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్ల కొనుగోళ్లలో భారీ అవినీతి: డాక్టర్ చింతలపూడి

**అద్దంకి, జూలై 21, ప్రభాతవార్త :**



రాష్ట్రంలో విద్యుత్ కొనుగోళ్ల పేరుతో ప్రభుత్వ పెద్దలు, విద్యుత్ సంస్థల అధికారులు కలిసి భారీ దోపిడీకి పాల్పడుతున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అద్దంకి ఇంచార్జ్ డాక్టర్ అశోక్ కుమార్ చింతలపూడి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రజల పై విద్యుత్ భారాలు మోపుతూనే, మరోవైపు అధికార పార్టీ నేతలు కుమ్మక్కై కాంట్రాక్టర్లకు దోచిపెడుతున్నారనడానికి మీ ఆస్థాన పత్రిక అయినటువంటి ఈనాడు లో ప్రచురితమైన కథనమే స్పష్టమైన నిదర్శనమని డాక్టర్ చింతలపూడి ఎద్దేవా చేశారు. ఈ వార్త మీ ఆస్థాన పత్రికలోనే ఈ విధంగా వచ్చిందంటే క్షేత్రస్థాయిలో పరిస్థితి ఏ విధంగా దిగజారిందో ప్రభుత్వాలు, అధికారులు ఒక్కసారి పునర్ విచారణ చేసుకోవాలని ఆయన హితవు పలికారు. నిర్దేశించిన ధర డేటా ప్రకారం ఒక్కో 160 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ధర రూ.3,59,084 ఉండగా, సీపీడీసీఎల్ మాత్రం ఏకంగా రూ.5,30,130 వెచ్చించి కొనుగోలు చేసిందని విమర్శించారు. కేవలం ఒక్క ట్రాన్స్‌ఫార్మర్‌పైనే రూ.1,71,046 అదనంగా చెల్లించడం వెనుక ఉన్న మతలబు ఏమిటని నిలదీశారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో కేవలం గుత్తేదారులకు లబ్ది చేకూర్చేలా వ్యవహరించి, నిబంధనలకు విరుద్ధంగా అదనంగా రూ.48.47 కోట్లు చెల్లించారని ఆయన ఆరోపించారు. ట్రాన్స్‌ఫార్మర్లే కాకుండా విద్యుత్ స్తంభాలు, కండక్టర్లు, కేబుల్స్, స్విచ్‌లను కూడా ఏపీఈఆర్‌సీ నిబంధనలకు విరుద్ధంగా విపరీతమైన ధరలకు కొనుగోలు చేసి ప్రజల సొమ్మును కొల్లగొడుతున్నారని మండిపడ్డారు. కేవలం చిన్నచిన్న సర్దుబాట్లు చేసి ట్రోల్ ఛార్జీలు తగ్గించామని, ప్రజలకు ఊరటనిచ్చామని పత్రికల్లో గొప్పలు చెప్పుకోవడం సరికాదని అశోక్ కుమార్ హితవు పలికారు. క్షేత్రస్థాయిలో సామాన్య ప్రజలపై విద్యుత్ చార్జీల మోత మోగుతుంటే, కాంట్రాక్టర్లకు మాత్రం నిబంధనలకు విరుద్ధంగా కోట్ల రూపాయలు కట్టబెడుతున్న వైనంపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని చింతలపూడి డిమాండ్ చేశారు.

## అంగన్‌వాడీ, పాఠశాలలను పరిశీలించిన ఎంపీడీవో

**సంతనూతలపాడు, జూలై 21, ప్రభాతవార్త**



సంతనూతలపాడు మండలం పి.తక్కెళ్ళ పాడు గ్రామంలో మంగళవారం ఎంపీడీవో డి.సురేష్‌బాబుతో కూడిన అధికారుల బృందం అంగన్‌వాడీ, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో విద్యార్థుల హాజరు, రికార్డులు, మధ్యాహ్న భోజన పథకంను ఎంపీడీవో సురేష్‌బాబు పరిశీలించి అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధ్యాయులకు పలు సూచనలు ఇచ్చారు. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా ఎంపీడీవో సురేష్‌బాబు విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో పి.రవికుమార్, పాఠశాల హెచ్‌ఎం సరస్వతి, అంగన్‌వాడీ టీచర్ నువ్వుల పద్మ తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజుకు చేరుకున్న డాక్యుమెంట్ రైటర్ల పెన్‌డౌన్ సమ్మె

**సంతనూతలపాడు, జూలై 21, ప్రభాతవార్త**

ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసే ఆర్ఎస్‌కే కేంద్రాల ద్వారా డాక్యుమెంట్ రైటర్‌ల జీవన ప్రమాణాలు దెబ్బతింటాయని రాష్ట్ర వ్యాప్తంగా ఆయా అసోసియేషన్ పిలుపు మేరకు డాక్యుమెంట్ రైటర్లు నిర్వహిస్తున్న పెన్‌డౌన్ సమ్మె మంగళవారం నాటికి రెండో రోజుకు చేరుకుంది. డాక్యుమెంట్ రైటర్ల సబ్ రిజిస్టర్ కార్యాలయం సమీపంలో గల వారి కార్యాలయాలను మంగళవారం నాడు యధావిధిగా మూసివేశారు. మొత్తం తొమ్మిది మంది డాక్యుమెంట్ రైటర్లు తమ తమ విధులను బహిష్కరించారు ఈనెల 20,21వ తేదీల్లో గల రెండు రోజుల పాటు సంతనూతలపాడు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో కేవలం 9రిజిస్ట్రేషన్ మాత్రమే జరిగాయి. డాక్యుమెంట్ రైటర్లు ఉంటే మరొక ఐదు, 10న దాకా రిజిస్ట్రేషన్లు పెరిగేవి క్రయ విక్రయదారులు రిజిస్ట్రేషన్ నిమిత్తం దస్తావేజులను తమ సిబ్బందిని సంప్రదిస్తే ఇందుకు సిద్ధం చేస్తారని సంతనూతలపాడు సబ్ రిజిస్టర్ సీహెచ్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్లు యధావిధిగా చేయించుకోవాలన్నారు. క్రయ విక్రయదారులు ఆందోళన చెందవద్దని ఆయన వెల్లడించారు. డాక్యుమెంట్ రైటర్ల సమ్మెతో సంతనూతలపాడు సబ్ రిజిస్టర్ కార్యాలయం వెలవెలబోయింది.

## కేంద్ర విద్యాశాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలి

### - ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.వీరస్వామి డిమాండ్

**సంతనూతలపాడు, జూలై 21, ప్రభాతవార్త**



నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్రవిద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర వెంటనే రాజీనామా చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కారక్యదర్శి బి.వీరస్వామి డిమాండ్ చేశారు. మంగమూరు గ్రామంలో విద్యార్థిని విద్యార్థుల తో మంగళవారం జరిగిన కొవ్వొత్తుల నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఈ 12 సంవత్సరాల కాలంలో 89 ప్రశ్నాపత్రాలు లీకయ్యాయని పేర్కొన్నారు. నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ కారణంగా 12 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని ఆరోపించారు. సీఐటీయు నాయకులు కందుల రవి మాట్లాడారు. ఇప్పటికైనా ప్రభుత్వం కేంద్ర విద్యాశాఖ మంత్రిని ప్రశ్నాపత్రాల లీకేజీకి బాధ్యత వహిస్తూ రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అబ్బూరి వెంకటేశ్వర్లు, నాయకులు అన్నాబత్తిన బ్రహ్మయ్య, సీఐటీయు జిల్లా ఉపాధ్య క్షులు బంకా సుబ్బారావు, మండల కన్వీనర్ షేక్ మస్తాన్, నాయకులు షేక్ నాగూర్, తిప్పా బత్తిన రాము,ఎం.శ్రీను, మహిళా సంఘం నాయకురాలు కే.పద్మ, విద్యార్థి నాయకులు కే.మధు, అనిల్ పాల్గొన్నారు.

## మెడికల్ క్యాంపులో 391 మంది విద్యార్ధులకు చికిత్సలు

**సంతనూతలపాడు, జూలై 21, ప్రభాతవార్త**



సంతనూతలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డి.మానస ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది మంగళవారం ఏపీ గురుకుల పాఠశాలలో మెడికల్ క్యాంపు నిర్వహించి 391 విద్యార్థులకు చికిత్సలు అందించి మందులు పంపిణీ చేశారు. మెడికల్ క్యాంపులో పిల్లలకు ఆరోగ్య పరీక్షలు, రక్త పరీక్షలను చేసి ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. డెంటల్ డాక్టర్ జే.శ్రీధర్ పిల్లలను పరీక్షించి దంతాలు పరిరక్షన గురించి ఆరోగ్య సూచనలు తెలియజేశారు. డెంగ్యూ మాసం సందర్భంగా సబ్ యూనిట్ ఆఫీసర్ పి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించి పరిసరాల పరిశుభ్రత, దోమలు పుట్టకుండా పుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రమాణ రూపంగా పిల్లలచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం నందు సీహెచ్‌ఓ సీహెచ్ మాధవరావు, పీహెచ్‌ఎన్ డి.ప్రభావతి, హెచ్‌వీ కేవీ ఆర్ ప్రభావతి, ల్యాబ్ టెక్నీషియన్ వెంకటేశ్వర్లు, ఆశాలు, ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆధార్ స్పెషల్ క్యాంపును పరిశీలించిన ఎంపీడీవో సురేష్

**సంతనూతలపాడు, జూలై 21, ప్రభాతవార్త**



మండలంలోని మద్దులూరు గ్రామ పంచాయతీ పరిధిలోని మాచవరం గ్రామంలోని మండల పరిషత్ ప్రాధమిక పాఠశాలలో మంగళవారం ప్రారంభమైన ఆధార్ స్పెషల్ క్యాంపును ఎంపీడీవో డి.సురేష్‌బాబు పరిశీలించారు. ప్రభుత్వం కల్పించిన ఆధార్ స్పెషల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు. ఈనెల 24వ తేదీ వరకు క్యాంపు జరగనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో పి.రవికుమార్, ప్రధానోపాధ్యాయులు చెన్నయ్య, మద్దులూరు గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి ఆర్.శ్రీనివాసులు, ఆధార్ ఆపరేటర్ చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాలను సందర్శించిన జేసి కల్పనా కుమారి

**సంతనూతలపాడు, జూలై 21, ప్రభాతవార్త**



సంతనూతలపాడు మండలం గుమ్మలంపాడు, మంగమూరు సచివాలయాలను మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కల్పనా కుమారి సందర్శించారు. జాయింట్ ఎల్సి ఎంపై జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి అధికారులతో సమీక్షించారు. త్వరితగతిన దీనిపై సమస్యలు పరిష్కరించి పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి సంతనూతలపాడు తహసీల్దార్ ఎస్ఎల్ నారాయణరెడ్డిని ఆదేశించారు. పట్టాదారు పాస్ పుస్తకాలు, సబ్ డివిజన్ సర్వే నెంబర్ల సమస్యలపై రైతులతో జేసీ నేరుగా మాట్లాడారు. పెండింగ్ లేకుండా సత్వరమే వీటిని పరిష్కరించాలన్నారు. జేసీ కల్పనా కుమారి వెంట తహసీల్దార్ నారాయణరెడ్డి, వీఆర్వోలు కుమార్, విజయలక్ష్మిలు, మంగమూరు పంచాయతీ అభివృద్ధి అధికారి ఎన్.ప్రతాప్ కుమార్, ఎన్ఎస్‌పీడీసీ సంఘం అధ్యక్షులు నల్లూరి కృష్ణారావు, నీటి సంఘం అధ్యక్షులు అబ్బూరి శ్రీను, సొసైటీ అధ్యక్షులు నల్లూరి నారాయణరావు, రైతులు ఎం.దామోదర్, వలేటి రవి తదితరులు పాల్గొన్నారు.

## వర్షాభావ పరిస్థితులను తట్టుకునే పంటలను సాగు చేయాలి - ఏవో రాధ

**దర్శి, జూలై 21, ప్రభాతవార్త**



మండలంలోని రామచంద్రాపురం, రాజంపల్లి గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి కే.రాధ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి రాధ రైతులకు పలు సూచనలు అందజేశారు. పశుగ్రాసం సాగు చేసిన ప్రతి రైతు పంట నమోదు చేయించుకోవాలని, తద్వారా యూరియా వినియోగం నెలవారీగా ఎంత జరుగుతుందో తెలుస్తుంది. ఎల్‌నినో ప్రభావం ఈ సంవత్సరం ఖరీఫ్, రబీ పంటల సాగుపై ఎక్కువగా ఉంటుందని, కావున రైతులు వర్షాభావ పరిస్థితులను తట్టుకునే పంటలను సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీఏఏలు సుధాకర్, రఫీ, రైతులు పాల్గొన్నారు.

## వేముల, వేములబండ గ్రామాల్లో పొలం పిలుస్తోంది

**ముండ్లమూరు, జూలై 21, ప్రభాతవార్త**



ముండ్లమూరు మండలంలోని వేముల, వేములబండ గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి రైతులు పాన్ కేవీకే శాస్త్రవేత్త, హెడ్ జి.రమేష్ పాల్గొని మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంపై అవగాహన కల్పించారు. ప్రత్యామ్నాయ పంటల గురించి రైతులకు వివరించారు. తక్కువ కాలపరిమితి ఉన్న పంటలను వేసుకోవాలని సూచించారు. ఏఆర్ఎస్ ప్రధాన శాస్త్రవేత్త వరప్రసాద్ మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల్లో వరి నారు మడియాజమాన్యం పద్ధతుల గురించి సూచనలు ఇచ్చారు. వ్యవసాయ విస్తరణ అధికారికిర్తిరావు మాట్లాడుతూ రైతులందరూ వేసిన ప్రతి పంటకు పంట బీమా చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు షేక్ మాసూం బాజీ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కాశమ్మ, రైతులు పాల్గొన్నారు.

## మహిళలు అవగాహన కలిగి ఉండాలి - ఎస్సై కోటేశ్వరరావు

**ముండ్లమూరు, జూలై 21, ప్రభాతవార్త**



సమాజంలో జరుగుతున్న దాడులపై మహిళలు జాగ్రత్తగా ఉండి అవగాహన కలిగి ఉండాలని ఎస్సై కోటేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలంలోని పులిపాడు గ్రామంలో మహిళలపై జరుగుతున్న నేరాల గురించి, రోడ్ యాక్సిడెంట్‌ల గురించి, ప్రాపర్టీ దొంగతనాలు గురించి పులిపాడు గ్రామస్తులతో, ప్రజలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామస్తులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బ్లడ్ క్యాన్సర్ చిన్నారికి 50 వేల ఆర్థిక సహాయం

**చీమకుర్తి, ప్రభాతవార్త**



బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న ఓ చిన్నారి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించి ఆ పేద కుటుంబానికి శివం ఫౌండేషన్ అండగా నిలిచింది. చీమకుర్తి సీఐ దాసరి ప్రసాద్ చేతుల మీదగా పాప తల్లిదండ్రులకు 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. చీమకుర్తి విద్యానగర్ కు చెందిన జంజం గోపికృష్ణ సుజాత దంపతుల ప్రథమ కుమార్తె హర్షిని (ఏడు సంవత్సరాలు) గత రెండు సంవత్సరాలుగా బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతుంది. పాప తల్లిదండ్రులు అప్పు చేసి హర్షినికి వైద్య చికిత్స చేయిస్తున్నారు. తమ పాప వైద్య ఖర్చులకు సహాయం చేయమని శివం ఫౌండేషన్ ఫౌండర్ గొల్లపూడి శ్రీహరిని ఆశ్రయించడంతో వారు ఈ సహాయాన్ని అందజేయడం జరిగింది. సీఐ దాసరి ప్రసాద్ మాట్లాడుతూ బ్లడ్ కాన్సర్ పాప హర్షినికి ఎక్కడ వైద్యం చేయిస్తున్నారు. బ్లడ్ క్యాన్సర్ ఏ స్టేజిలో ఉందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆ పాపకు తమ వంతుగా కూడా ఆర్థిక సహాయాన్ని అందిస్తామని ఆ పాప తల్లిదండ్రులకు మాటఇచ్చారు. ఫౌండర్ గొల్లపూడి శ్రీహరి మాట్లాడుతూ బ్లడ్ కాన్సర్ పాపకు ఆర్థిక సహాయాన్ని తమ మిత్రులు శ్రేయోభిలాషులు దాతల సహకారం తీసుకుని 50,000 పోగుచేసి ఆ పేద కుటుంబానికి అందించటం జరిగిందన్నారు. క్యాన్సర్ తో బాధపడుతున్న ఆ పాప త్వరగా కోలుకోవాలని, సహాయం కోరి తమ వద్దకు వచ్చిన వారికి సహాయం అందించడంలో మా శివం ఫౌండేషన్ ముందుంటుంది అని అన్నారు. మేడగం సుమారెడ్డి, గోనుగుంట అనిల్, మాఘం వినయ్, సిహెచ్ తిరుమల, జి దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రీసర్వేని రైతులు సద్వినియోగపరుచుకోవాలి

**సంతనూతలపాడు, జూలై 21, ప్రభాతవార్త**



గతంలో జరిగిన రీ సర్వే తప్పులు సవరణలకు ప్రభుత్వం కొత్తగా మంగమూరు గ్రామంలో చేపట్టిన సప్లమెంటరీ రీ సర్వేను రైతులు సద్వినియోగపరుచుకోవాలని సంతనూతలపాడు తాహ సిల్దార్ ఎస్. ఎల్. నారాయణ రెడ్డి కోరారు. మంగమూరు గ్రామంలో మంగళవారం నాడు జరిగిన గ్రామసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ గ్రామ సభకు మంగమూరు విఆర్ఓ. ఎం. మరియ కుమార్ అధ్యక్షత వహించారు. గతంలో జరిగిన ఈ సర్వే వల్ల ముఖ్యంగా జాయింట్ ఎల్. పి. ఎం., పొజిషన్ రాంగు, షేప్ ఫైల్ కలెక్షన్ తదితరవి తప్పులు జరిగినట్టు తాహ సిల్దార్ నారాయణ రెడ్డి వెల్లడించారు. పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉలవపాడు పోలీస్ స్టేషన్కు డ్రోన్ అందజేత

**ఉలవపాడు, జూలై 21, ప్రభాతవార్త**



నేరాల నియంత్రణలో భాగంగా ఉలవపాడు పోలీస్ స్టేషన్ కు అధునాతన డ్రోన్ ను అందించారు. ఇండోసోల్ కంపెనీకి చెందిన డీజీఎం రంగారెడ్డి, పి ఆర్ ఓ లక్ష్మీకాంత్ రెడ్డి 1,80,000 విలువ గలిగిన అధునాతన డ్రోన్ ను కందుకూరు డిఎస్పి బాలసుబ్రమణ్యం చేతుల మీదుగా ఉలవపాడు ఎస్పై సుబ్బారావుకు అందజేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ పేకాట, కోడి పదాలు నిర్వహించే వారిని ఈ డ్రోన్ ద్వారా అరికట్టవచ్చు అన్నారు. తిరునాళ్ళ, ఉత్సవాలలో వ్యక్తుల కదలికలపై నిఘా పెట్టవచ్చని, జాతీయ రహదారి మీద ట్రాఫిక్ చిక్కులు తప్పించవచ్చని, ఇంకా పలు ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. డ్రోన్ ద్వారా సుమారు 5 కిలోమీటర్ల మేర పరిశీలించ వచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో కందుకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ అన్వర్ భాషా , సబ్ డివిజన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి

**ఉలవపాడు, జూలై 21, ప్రభాతవార్త**




మండలంలోని ఆత్మకూరు మన్నేటికోట గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో విజయ్ కుమార్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయంలో రసాయన ఎరువులు తగ్గించి ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించాలన్నారు.పశువుల వ్యర్థాలతో ఘన జీవామృతం, ద్రవ జీవామృతం స్వంతంగా తయారుచేసుకొని తమ పొలాలలో వాడాలని తెలిపారు, పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలను ప్రభుత్వం సబ్సిడీపై ఇస్తుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి పంటను నమోదు చేయించుకోవాలి:ఏఓ షేక్ సైదా

**సంతమాగులూరు, జూలై 21, ప్రభాతవార్త**



రైతులు సాగు చేసిన ప్రతి పంటను తప్పనిసరిగా ఈక్రాప్ ద్వారా నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి షేక్ సైదా సూచించారు. మంగళవారం మండలంలోని కొప్పరం, సజ్జాపురం గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పొలం పిలుస్తుంది కార్యక్రమం లో భాగంగా రైతులకు అవగాహన కల్పించారు. ఈ క్రాప్ నమోదు ఆధారంగానే పంట బీమా, పంట నష్టపరిహారం, సబ్సిడీలు తదితర ప్రభుత్వ ప్రయోజనాలు అందుతాయన్నారు. ప్రస్తుతం సాగులో ఉన్న వరి, పత్తి, మిర్చి, మొక్కజొన్న, శనగలు తదితర పంటలను సకాలంలో నమోదు చేయించుకోవాలని, వరి పంట ఈక్రాప్ నమోదుకు ఆగస్టు 15 వరకు, ఇతర పంటల నమోదుకు జూలై 31 వరకు గడువు ఉన్నందున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ సమాచార నిర్వహణ వ్యవస్థ ద్వారా కూడా పంటల వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. పంటలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పురుగులు, తెగుళ్లు, పోషక లోపాలు కనిపించిన వెంటనే వ్యవసాయ అధికారులను సంప్రదించి తగిన నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది మోనిక, సునీత, పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**వలేటివారిపాలెం, జూలై 21, ప్రభాతవార్త**




మండల పరిధిలోని అంకభూపాలపురం, పోలినేని చెరువు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ఇంచార్జి మండల వ్యవసాయ అధికారి సి.హెచ్.వి.ఎల్. దుర్గ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఖరీఫ్ 2026 సంబందించిన పంట భీమా, పి. యం. ఎఫ్‌బి వై.మీద అవగాహన కల్పిం చారు. ప్రస్తుతం ఎల్.ని నో.ప్రభావం గురించి, నీటి యాజమాన్యంపై తీసుకోవాల్సిన చర్యలపై రైతులకు సాంకేతిక సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు బాలకృష్ణ, సంతోష్, హరికృష్ణ, వ్యవసాయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వార్త దినపత్రికలో కథనానికి స్పందించిన విద్యుత్ శాఖ

**వేటపాలెం, జులై 21, ప్రభాతవార్త**



వార్తా దినపత్రికలో జూలై 18 న ప్రచురితమైన "ట్రాన్స్ఫారం మార్చకుండా విద్యుత్ అధికారుల కాలయాపన" అనే కథనానికి విద్యుత్ యంత్రాంగం కదిలి వచ్చింది. వేటపాలెం మండలం దేశాయిపేట పంచాయితీ పరిధిలో ఎస్ ఎస్ 9 ట్రాన్స్ఫారం పాడైపోయి సంవత్సరం గడిచినప్పటికీ దానిని రిపేరు గానీ లేదా మార్చి వేయడం కానీ చేయకుండా విద్యుత్ సరఫరాను మరొక ట్రాన్స్ఫారంకు మళ్ళించి అధికారులు చోద్యం చేస్తున్నారని, దీనివల్ల విద్యుత్ హెచ్చుతగ్గులు వచ్చినప్పుడు ట్రాన్స్ఫారం పరిధిలోని విద్యుత్ పరికరాలు పాడైపోయి విద్యుత్ వినియోగదారులు తీవ్రంగా నష్టపోతున్నారని, విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు పరిస్థితులు వివరించిన స్పందించడం లేదని ట్రాన్స్ఫారం పరిధిలోని వినియోగదారులు తెలియజేయగా గత జులై 18 వ తేదీ వార్తా దిన పత్రిక నందు ఖీట్రాన్స్ఫారం మార్చకుండా విద్యుత్ అధికారులకు కాలయాపనఖీ అనే కథనాన్ని ప్రచురించింది. ఈ కథనానికి స్పందించిన విద్యుత్ శాఖ జూలై 20వ తేదీన పాత ట్రాన్స్ఫారం తీసివేసి కొత్త ట్రాన్స్ఫారంను మార్చి అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ సందర్భంగా ట్రాన్స్ఫారం పరిధిలోని విద్యుత్ వినియోగదారులు వార్త దినపత్రికకు ధన్యవాదాలు తెలిపారు.

22-7Pg5fO_22-7Pg5fO.qxd 22/Jul/26 12:24 AM Page 1



# కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మతో మంత్రి అచ్చెన్నాయుడు భేటీ

## • రాష్ట్ర అభివృద్ధి, రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ బలోపేతంపై కీలక చర్చలు




**విజయవాడ, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు న్యూఢిల్లీలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో వ్యవసాయ రంగం అభివృద్ధి, రైతుల సంక్షేమం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం, రాష్ట్ర పారిశ్రామిక ప్రగతి తదితర అంశాలపై ఇరువురు నేతలు విస్తృతంగా చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు మరింత మెరుగైన మద్దతు అందించడంతో పాటు వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో చేపట్టాల్సిన చర్యలపై చర్చించినట్లు తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లు, రైతులకు మార్కెట్ సౌకర్యాలు, వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు, పంటల విలువ ఆధారిత ఉత్పత్తుల ప్రోత్సాహం వంటి అంశాలను మంత్రి అచ్చెన్నాయుడు కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ దృష్టికి తీసుకెళ్లారు.

రైతుల ఆదాయాన్ని పెంచే విధంగా వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందించాలని కోరారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక అభివృద్ధికి ఉన్న విస్తృత అవకాశాలను కూడా ఈ సందర్భంగా చర్చించారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలమైన వాతావరణం, మౌలిక వసతులు, సముద్రతీరం, పోర్టులు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు వంటి అనుకూలతలను వినియోగించుకుని మరిన్ని పెట్టుబడులను ఆకర్షించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు అచ్చెన్నాయుడు వివరించారు. పరిశ్రమల అభివృద్ధి ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయవచ్చని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యానికి అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రైతు సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధితో పాటు పారిశ్రామిక పురోగతికి సమాన ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నట్లు చెప్పారు.

ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై కేంద్ర సహకారం, సమన్వయంతో ముందుకు సాగేందుకు ఇరువురు నేతలు సానుకూలంగా చర్చించారు. రాష్ట్రానికి అవసరమైన సహకారం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ హామీ ఇచ్చినట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయం, పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి రంగాల్లో మరింత వేగంగా పురోగతి సాధించేందుకు ఈ భేటీ దోహదపడుతుందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# షూటింగ్‌లో బాలకృష్ణకు స్వల్ప గాయాలు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, జులై 21 ప్రభాతవార్త:** ఓ సినిమా షూటింగ్ జరుగుతుండగా ప్రముఖ సినిమా నటుడు, హిందూపురం శాసనసభ్యుడు హీరో నందమూరి బాలకృష్ణకి స్వల్ప గాయాలయ్యాయి. ఫైటింగ్ సీన్ సందర్భంగా జారీ పడడంతో అయిన మోకాలికి స్వల్పంగా గాయపడ్డారు. కాకినాడ పోర్ట్‌లో గోపీచంద్ మలినేని దర్శకత్వంలో రానున్న సినిమాకు సంబంధించి మంచు మనోజ్, బాలకృష్ణ మధ్య యాక్షన్ సీన్స్ చిత్రీకరణ సన్నివేశాలు చిత్రీకరిస్తుండగా కాలుజారి పడిపోవడంతో మోకాలుకు స్వల్ప గాయం జరిగిందని చిత్ర యూనిట్ సభ్యులు తెలిపారు. నాలుగు రోజులుగా కాకినాడలో ఈ సినిమా షూటింగ్ కోసం వచ్చిన ఆయన సందడి చేశారు. అదేవిధంగా కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే, టిడిపి సీనియర్ నేతలు పిల్లి అనంత లక్ష్మీ ్మ సత్యనారాయణ ఇంటికి వెళ్లారు. షూటింగ్ సందర్భంగా తమ హీరో బాలకృష్ణకి గాయపడ్డారన్న విషయం తెలిసి అభిమానులు కలవరపడ్డారు. అయితే స్వల్ప గాయాలని తేలడంతో ఊపిరి పీల్చుకున్నారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ వెళ్తారని చిత్ర యూనిట్ సబ్యుల సమాచారం. ప్రస్తుతం కాకినాడలోనే విశ్రాంత తీసుకుంటున్నారు.

# బాలకృష్ణ త్వరగా కోలుకోవాలి: సిఎం

**విజయవాడ, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రముఖ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు షూటింగ్ సెట్‌లో స్వల్ప గాయాలయ్యాయి. ఈ సమాచారం తెలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. సెట్‌లో బాలకృష్ణ గారికి గాయమైందని తెలిసి ఆయనతో మాట్లాడాను. ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. ఆయనది అలుపెరగని స్ఫూర్తి. త్వరలోనే మళ్లీ షూటింగ్‌కు హాజరవుతారు. త్వరగా కోలుకోండి" అని చంద్రబాబు తన సందేశంలో పేర్కొన్నారు.

### జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్‌రామ్ కూడా...

బాలకృష్ణ కందరానికి గాయమైందన్న విషయం తెలియగానే కుటుంబ సభ్యులు జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్ కూడా బాలకృష్ణ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అభిమానులు, శ్రేయోభిలాషులు సామాజిక మాధ్యమాల వేదికగా ఆయనకు మద్దతుగా సందేశాలు పంపుతున్నారు. బాలకృష్ణ పూర్తిగా కోలుకున్న వెంటనే సినిమా షూటింగ్ తిరిగి ప్రారంభం కానుంది. ఇక బాలకృష్ణను చంద్రబాబు ఫోన్‌లోను పరామర్శించారు.

### మావయ్య త్వరగా కోలుకోవాలి: నారా లోకేష్

నందమూరి బాలకృష్ణకు తన 111వ సినిమా షూటింగ్‌లో స్వల్ప గాయమైంది. ఈ విషయం తెలుసుకున్న ఆయన అల్లుడు, ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెంటనే ఫోన్ చేసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. "బాలా మావయ్య త్వరగా కోలుకోవాలి" అంటూ మంత్రి నారా లోకేశ్ ఆకాంక్షి ంచారు.

# గిరిజనుల సమస్యలపై అధికారుల సమావేశం

### - మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఆదేశాలు జారీ



**విజయవాడ, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** గిరిజనుల సమస్యల పరిష్కారానికి బుధవారం సమావేశం నిర్వహించాలని అధికారులకు మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఆదేశాలు జారీ చేశారు. గిరిజనుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సమష్టిగా నిర్ణయం తీసుకోవాలని పిలుపునిచ్చారు. జీవో నం.3 పునరుద్ధరణకు ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నారని మంత్రి తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. 1/70 చట్టంతో పాటు అన్ని గిరిజన సమస్యలపై ముఖ్యమంత్రికి పూర్తి అవగాహన ఉందన్నారు. జీవో నం.3 పునరుద్ధరణ కోసం న్యాయ నిపుణులు, గిరిజన సంఘాల నాయకులతో పలుమార్లు సంప్రదింపులు నిర్వహించినట్లు చెప్పారు. అన్ని ఐటీడీఏల పరిధిలో గిరిజన ప్రతినిధులు, సంఘాల అభిప్రాయాలను ప్రభుత్వం సేకరించిందన్నారు.

గిరిజనులకు 50 ఏళ్లకే పెన్షన్, విద్య, వైద్యం, ఐటీడీఏల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి వెల్లడించారు. 1/70 చట్టం గిరిజనుల హక్కు అని.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తూచా తప్పకుండా అమలు చేస్తున్నాయన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో బాక్సైట్‌కు గత వైసీపీ ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని అన్నారు. కూటమి ప్రభుత్వం బాక్సైట్ తవ్వకాలపై అనుమతులు నిలిపివేస్తూ గిరిజనుల ప్రయోజనాలను కాపాడుతోందన్నారు. గిరిజన బిడ్డల భవిష్యత్తు, సంక్షేమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. అసత్య ప్రచారాలను నమ్మవద్దని.. గిరిజనులకు అండగా నిలిచేది చంద్రబాబు, కూటమి ప్రభుత్వమే అని మంత్రి సంధ్యారాణి స్పష్టం చేశారు.

# విశాఖ పోర్టులో కార్గో హ్యాండ్లింగ్ మూలాపేట పోర్టుకు మళ్లింపు

## • పరిశీలించనున్న మంత్రుల కమిటీ: మంత్రి బిసి జనార్దన్‌రెడ్డి వెల్లడి



**విజయవాడ, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖపట్నాన్ని ప్రపంచ స్థాయి ఐటీ సేవలు, ఐటీ పెట్టుబడులకు కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టికి అనుగుణంగా, నగరాన్ని పరిశుభ్రమైన, కాలుష్య రహిత. పర్యావరణ అనుకూల నగరంగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోందని పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి తెలిపారు. ఈ క్రమంలో, ప్రస్తుతం విశాఖ పోర్ట్ అథారిటీ ద్వారా నిర్వహిస్తున్న దుమ్ము వ్యాప్తికి కారణమయ్యే బొగ్గు, ఖనిజాలు, ఇతర కాలుష్య కారకాలైన బల్క్ కార్గో హ్యాండ్లింగ్‌ను సమీపంలోని మూలాపేట పోర్టుకు దశలవారీగా మళ్లించే అంశాన్ని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ చర్యలు మూలాపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టు ఆపరేషన్లు ప్రారంభించే తొలి రోజు నుంచే కార్గో హ్యాండ్లిగ్‌లో కమర్షియల్ గా విజయవంతంగా పనిచేయడానికి తోడ్పడతాయని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం అమల్లోకి రావడం ద్వారా విశాఖ పోర్టు పై ప్రస్తుతం ఉన్న కార్గో హ్యాండ్లింగ్ ఒత్తిడి తగ్గడంతో పాటు, ఓడల టర్న్ అరౌండ్ టైమ్ మెరు గుపడి, షిప్పింగ్ సంస్థలపై పడుతున్న అదనపు ఆర్థిక భారం కూడా తగ్గే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. అదే సమయంలో విశాఖ నగరంలో వాయు కాలుష్యం తగ్గి, ప్రజల జీవన నాణ్యత ప్రమాణాలు మరింత మెరుగుపడుతాయని, స్థానికంగా పారిశ్రామిక అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రతిపాదనలో భాగంగా, మూలా పేట పోర్టు స్పెషల్ పర్పస్ వెహికల్‌లో 49-50 ఈక్విటీ భాగస్వామ్యాన్ని కల్పించాలని విశాఖ పోర్ట్ అథారిటీ ప్రతిపాదించినట్లు మంత్రి తెలిపారు. అలాగే నామినేషన్/ ఆర్‌ఓఎఫ్‌ఆర్ విధానంలో తొలి ఫేజ్‌లో 2 బెర్త్‌లు, 2వ ఫేజ్‌లో 2 బెర్త్‌లు కేటాయించాలని కోరుతుంది. ఎస్‌పీవీకి బదిలీ చేసే ఉప్పుభూములకు న్యాయ మైన విలువను నిర్ణయించాలని కూడా ప్రతిపాదించినట్లు మంత్రి వివరించారు.

విశాఖ పోర్ట్ అథారిటీ సమర్పించిన ఈ ప్రతిపాదనలను సమగ్రంగా పరిశీలించి, భాగస్వామ్య విధివిధా నాలను రూపొందించి, పరస్పర ఆమోద యోగ్యమైన సిఫార్సులను ప్రభుత్వం ముందుం చేందుకు ఇప్పటికే రామాయపట్నం పోర్టుకు సంబంధించిన అంశాలపై మంత్రులు పయ్యావుల కేశవ్, బిసి జనార్దన్ రెడ్డి, కందుల దుర్గేష్ నేతృత్వంలో ఏర్పడిన మంత్రుల కమిటీ ఈ అంశాన్ని కూడా పరిశీలించనున్నట్లు మంత్రి తెలిపారు. మంత్రుల బృందానికి పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీలు సహకరిస్తూ అవసరమైన సాంకేతిక, పరిపాలనా అంశాలపై, సిఫార్సుల రూపకల్పనకు తోడ్పాటును అందించనున్నట్లు మంత్రి బిసి జనార్దన్ రెడ్డి తెలిపారు.

# మోసం కేసులో ఈటా దేవి, గేదెల సన్యాసప్పడు ఆస్తుల జప్తునకు ప్రభుత్వం ఆదేశం

**విజయవాడ, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని పలువురిని మోసగించిన కేసులో ఏ3 ఈటా దేవి, గేదెల సన్యాసప్పడుకు చెందిన మొత్తం రూ.2.39 కోట్ల విలువైన స్థిరాస్తుల జప్తునకు ప్రభుత్వం ఆదేశించింది. విశాఖ నగరంలో ఈటా దేవి, గేదెల సన్యాసప్పడు పలువురి నమ్మబలికారు. వారి నుంచి భారీ మొత్తంలో సొమ్ము చేసుకుని మొహం చాటేసారు. దాంతో బాధితులను పోలీసులను ఆశ్రయించారు. ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని పలువురిని మోసగించడంపై వీరిపై విశాఖ ఎంవీపీ కాలనీలో 2025లో పోలీసులు కేసు నమోదు చేశారు.

# ఎఐ డేటా సెంటర్ కోసం ఆర్‌ఐఎల్‌కు భూ కేటాయింపు ఉత్తర్వుల్లో మార్పులు

**విజయవాడ, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయనగరం జిల్లాలో ఆర్‌ఐఎల్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌తో కూడిన గిగాస్థాయి ఏఐ డేటా సెంటర్ భూ కేటాయింపు ఉత్తర్వుల్లో ప్రభుత్వం మార్పులు చేసింది. ఈ మేరకు భూ కేటాయింపు జీవో నంబర్ 30లో మార్పులు చేసింది. గతంలో రెవెన్యూ డిపార్టుమెంట్ నేరుగా ఎపిఐఐసీకి భూములు అప్పగించాలని తెలిపింది. 75 శాతం భూమి ఖరీదు ఏపీఐఐసీకి చెల్లించాలని గతంలో ఉత్తర్వులు ఇచ్చింది. కానీ ఇప్పుడు ఆర్‌ఐఎల్‌కు అవసరమైన భూమిని ఏపీఐఐసీ సమకూర్చాలని సవరణ ఉత్తర్వులు ఇచ్చింది. భూమి లేని పక్షంలో భూసేకరణ చేసి అప్పగించాలని సవరించిన ఉత్తర్వులలో ఆదేశాలిచ్చింది.

# పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌పై కేసు

**విజయవాడ, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణా జిల్లా పామర్రులో మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌పై కేసు నమోదైంది. సోమవారం నాడు పీఎస్‌లో హంగామా సృష్టించడంతో పాటు పోలీసు విధులకు అడ్డుపడ్డారంటూ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు కైలే అనిల్‌తో పాటు మరికొందరు వైఎస్సార్సీపీ నేతలపై కేసు నమోదుచేశారు. సోషల్ మీడియా పై ఫిర్యాదుతో స్టేషన్‌కు వచ్చిన అనిల్, వైఎస్సార్సీపీ నేతలు అక్కడ కేసు నమోదు కోసం సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. ఈ ఘటనపై డ్యూటీలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు ఫిర్యాదును అనుసరించి కేసు నమోదైంది.

# 'ఓటు' హక్కు ఒక్కటే కాదు, బాధ్యత కూడా..!

## • ప్రజాస్వామ్య వ్యవస్థకు బలం... దేశ భవిష్యత్తు తీర్చిదిద్దే అమూల్యమైన శక్తి ఉంది

## • ఓటర్ల అర్హత, అత్యుత్తమ విధానాలపై అంతర్జాతీయ వర్క్‌షాప్‌లో పలువురు వక్తలు



**విజయవాడ, జులై 21 ప్రభాతవార్త:** ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రజల భాగస్వామ్యమే అసలైన బలమని, ప్రతి ఓటు దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే అమూల్యమైన శక్తి అని పలువురు ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. ఓటు హక్కు అనేది కేవలం రాజ్యాంగం కల్పించిన హక్కు మాత్రమే కాదని, ప్రతి పౌరుడు నిర్వర్తించాల్సిన అత్యున్నత బాధ్యత కూడా అని వారు స్పష్టం చేశారు. ఇండియా ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్‌మెంట్ (ఐఐఐడిఇఎం), ఇసిఐ, ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డెమోక్రసీ అండ్ ఎలక్టోరల్ అసిస్టెన్స్ (ఐడియా), ఎపి సిఇఒ సంయుక్త ఆధ్వర్యంలో ఓటర్ల అర్హతలపై విజయవాడలో మంగళవారంనాడు అంతర్జాతీయ వర్క్‌షాప్ జరిగింది.

ఈ కార్యశాలకు ఇసిఐ, ఐఐఐడిఇఎం, వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ఎన్నికల విభాగాల ప్రతినిధులు, విద్యావేత్తలు, వివిధ సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు భౌతికంగా, వర్చువల్‌గా హాజరయ్యారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కాగా, రాష్ట్ర మాజీ ఎన్నికల కమిషనర్, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ జనరల్ నిమ్మగడ్డ రమేష్ కుమార్, రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సిఇఒ) వివేక్ యాదవ్, కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ ్మశా తదితరులు పాల్గొన్నారు. ఓటు వేయడం కోసం ప్రజలు తమ జీవనోపాధిని లేదా ఉద్యోగాలను వదిలి సొంత ఊళ్లకు రాకుండా, ఎన్నికల ప్రక్రియలో వారిని ఎలా భాగస్వాములను చేయాలనే దానిపై దృష్టి సారించాల్సిన అవసరముందన్నారు. ఈ నేపథ్యంలో ప్రపంచ వ్యాప్త అత్యుత్తమ విధానాల అధ్యయనం, సమాచార మార్పిడికి ఇలాంటి కార్యశాలలు ఉపయోగపడతాయని అనిల్‌చంద్ర పునేఠా పేర్కొన్నారు.

పొరుగు దేశాలతో చూస్తే మన భారతదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టంగా ఉందని.. ఇందుకు ప్రధాన కారణం ఎలక్షన్ కమిషన్ స్వతంత్ర ప్రతిపత్తితో, విచక్షణతో పనిచేయడమేనని రమేష్ కుమార్ పేర్కొన్నారు. కీలమైన ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (సర్)కు సంబంధించి బిఎల్‌ఒలకు సరైన శిక్షణ అందించి, వారి బాధ్యతను గుర్తుచేస్తూ ఇక్కడి కలెక్టర్లు ముందుకు తీసుకెళ్లడం హర్షణీయమని రమేష్ కుమార్ పేర్కొన్నారు.

భారత్ ఈ ఏడాది ఇంటర్నేషనల్ ఐడియా కౌన్సిల్ బాధ్యతలను స్వీకరించిన సందర్భంగా భారత ఎన్నికల సంఘం సూచనల మేరకు మన రాష్ట్రం ఈ కీలకమైన అధ్యయన బాధ్యతను చేపట్టినట్లు రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సిఇఒ) వివేక్ యాదవ్ మాట్లాడుతూ తెలిపారు. సమ్మిళిత, శాంతియుత, స్థితిస్థాపక, సుస్థిర ప్రపంచం కోసం ప్రజాస్వామ్యం అనే ప్రధాన ఇతివృత్తంతో ఇంటర్నేషనల్ ఐడియాకు భారత్ అధ్యక్షత వహిస్తున్నట్లు వివరించారు.

ఓటర్ల అర్హత అంశంపై 9సోపానాల ద్వారా క్షేత్రస్థాయి అధ్యయనం చేసి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో వినియోగించేలా నమూనా ప్రమాణాలను రాష్ట్రం రూపొందిస్తోందని పేర్కొన్నారు. అనర్హులైన ఓటర్ల పేర్లను తొలగించి, 18 ఏళ్ల నిండిన అర్హులందరికీ ఓటు హక్కు కల్పించి పారదర్శకమైన, లోపరహితమైన ఓటర్ల జాబితాను తయారు చేయడమే ఎస్ఐఆర్ లక్ష ్యమని తెలియజేస్తూ కార్యక్రమం ప్రగతిని సీఈవో వివేక్ యాదవ్ వివరించారు.

అంతర్జాతీయ అత్యుత్తమ విధానాలు, ఓటర్ల అర్హతకు సంబంధించి అంతర్జాతీయ అంశాలు, అంతర్జాతీయ డేటా మోడల్స్ తదితర అంశాలపై వివిధ యూనివర్సిటీల ప్రముఖులు, తదితరులు పవర్ పాయింట్ ప్రజంటేషన్స్ ఇచ్చారు.

# జగన్ ఒక్క చాన్స్ అంటూ వచ్చి డయాఫ్రమ్ వాల్ ధ్వంసం చేశారు!

## • 2019లో టిడిపి ప్రభుత్వం కొనసాగి ఉంటే 2021 నాటికి పోలవరం పూర్తయ్యేది • జలవనరుల శాఖపై మంత్రి నిమ్మల శ్వేతపత్రం విడుదల




**విజయవాడ, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధికి రూ.24,611 కోట్లు ఖర్చు చేయగా అందులో రూ.12,484 కోట్లు రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టులకు ఖర్చు చేశామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. 36 ప్రధాన ప్రాజెక్టులను రూ.35,555 కోట్లతో 2028 డిసెంబర్ నాటికి పూర్తి చేసేందుకు రూపొందిం చిన కార్యాచరణ ప్రణాళికను మంత్రి వివరిం చారు. తెలుగుదేశం పార్టీకి ముందు తెలుగుదేశం ఆవిర్భావం తర్వాత అన్నట్లుగా రాష్ట్ర ఇరిగేషన్ రంగాన్ని చూడాలని మంత్రి అన్నారు. విధ్వంస మైన జలవనరుల రంగాన్ని రెండేళ్లలో గాడిలో పెట్టి ఇరిగేషన్ క్యాలెండర్ ప్రకటించుకుని ముందు కెళ్తున్నామని మంత్రి నిమ్మల తెలిపారు. 2019 లో ప్రభుత్వం కొనసాగి ఉంటే పోలవరం 2021 కల్లా పూర్తయ్యేదని గుర్తు చేశారు. జగన్ ఒక్క చాన్స్ అంటూ వచ్చి దయాఫ్రమ్ వాల్ ధ్వంసం చేశారని ధ్వజమెత్తారు. గత 2 ఏళ్లలో రూ.1050 కోట్లు ఖర్చు చేసి జులై 2026 నాటికి పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి నీటి సరఫరా లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి వివరించారు. పూర్తికాని వెలుగొండను జాతికి అంకితం చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందని మంత్రి నిమ్మల ఎద్దేవా చేశారు. ఐదేళ్లలో గొడ్డలి పార్టీ రూ.981 కోట్లు వెలుగొండకు వెచ్చిస్తే గత రెండేళ్లలో రూ.1108.12 కోట్లు ఖర్చు చేశామని స్పష్టం చేశారు. రూ.3,870 కోట్లతో హంద్రీనీవా 2 దశ పనులు 100 రోజుల్లో పూర్తి చేశామని వెల్లడించారు. జలవనరుల శాఖపై సచివాలయం లో మంత్రి శ్వేతపత్రం విడుదల చేశారు. ముఖ్యమైన ప్రాజెక్టులు 2024నాటి పరిస్థితులు తాజా స్థితిగతులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. పోలవరం ప్రాజెక్టుకు భూములిచ్చిన నిర్వాసితులు మోసానికి గురయ్యారని పాద యాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా గొడ్డలి పార్టీ మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్వాసితులను ఏనాడు పట్టించుకోని వైఎస్సార్సీపీకి ప్రాజెక్టుపై మాట్లాడే నైతిక హక్కు లేదని విమర్శించారు. ఏజెన్సీలు, కాంట్రాక్టులు రద్దు చేయవద్దని చెప్పినా గత ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని ఎవరెంత హెచ్చరించినా గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఖాతరు చేయలేదని మంత్రి నిమ్మల అన్నారు. 17 నెలల పాటు ఏజెన్సీ, అధికారులు లేకుండా రివర్స్ టెండరింగ్ పేరుతో గత ప్రభుత్వం తప్పిదం చేసిందని 2020లో వచ్చిన వరదలకు డయాఫ్రంవాల్ దెబ్బతిందని నిపుణులు చెప్పారని తెలిపారు. 17 నెలలపాటు కాలయాపన చేయడమే తప్పిదమని నాడు చెప్పారని ఇంకా ఇది ప్రకృతి తప్పిదం కాదని మానవ తప్పిదమని నాటి ప్రభుత్వానికి నిపుణులు రిపోర్టు ఇచ్చారని వెల్లడించారు.

**భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవ ఏర్పాట్లు**

# యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి

### ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులతో సిఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్



**విజయవాడ, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ కార్యక్రమంపై సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభమయ్యే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్రకు గ్రోత్ ఇంజన్‌గా మారుతుందని ముఖ్యమంత్రి ఆంక్షాంక్షించారు. టెలికాన్ఫరెన్సులో ముఖ్యమంత్రి మాట్లాడుతూ "ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు తొడిగేలా అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణం పూర్తి చేశాం. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ఇంటింటికీ తీసుకెళ్లాలి. ప్రతి పౌరుడ్ని భాగస్వామిని చేయాలి. ఉత్తరాంధ్రకు మణిహారంగా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిలుస్తుంది. ఆగస్టు 1వ తేదీన అల్లూరి సీతారామరాజు ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టును ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభిస్తారు. ఎయిర్ పోర్టు పాసింజర్ టెర్మినల్, ఏవియేషన్ యూనివర్సిటీ, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, ఏవియేషన్ హబ్, ఎడ్యుసిటీలను ప్రారంభించుకోబోతున్నాం. అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా, చారిత్రాత్మక ఘట్టంగా నిర్వహించుకోవాలి. అల్లూరి ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు ఏపీకి ఓ లాజిస్టిక్స్ కేంద్రంగా గ్లోబల్ కనెక్టివిటీని అందిస్తుంది. రాష్ట్ర అభివృద్ధికి ఇది ఓ గేమ్ చేంజర్. ఎయిర్ పోర్టుతో పాటు ఏఐ డేటా సెంటర్లు, రేర్ ఎర్త్ మినరల్స్ లాంటి ఖనిజాలు ఉత్తరాంధ్ర ముఖచిత్రాన్ని మారుస్తాయి. ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు టేకాఫ్ అయితే ఉత్తరాంధ్రతో పాటు యావత్ రాష్ట్రానికి కీలక ప్రాజెక్టుగా మారుతుంది. ఈ ప్రాజెక్టుకు భూములిచ్చిన రైతులను, యజమానుల్ని గౌరవిస్తూ ఒకమారు ఉచిత విమాన ప్రయాణ అవకాశం కల్పిస్తున్నాం. వచ్చే 9 రోజుల పాటు ఉత్తరాంధ్రలోని ప్రతీ ఇంటా ప్రారంభోత్సవ వేడుక స్ఫూర్తి చేరాలి. ఉత్తరాంధ్రలోని 6 జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించే బాధ్యత తీసుకోవాలి. అరకు కాఫీ, ఇక్కడి సంస్కృతీ సంప్రదాయాలు, స్థానిక కళారూపాలను కూడా ఘనంగా ప్రదర్శిద్దాం. విశాఖ ఎకనామిక్ రీజియన్‌లో భోగాపురం ఎయిర్ పోర్టు ఎంతటి కీలకమైన పాత్రపోషిస్తుందో ప్రజలకు వివరించి చెప్పాలి. పరిశ్రమలు, టూరిజం, లాజిస్టిక్స్, ఉపాధి అవకాశాలు పెద్ద ఎత్తున వచ్చే అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి" అని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.



# సమన్వయంతో ముందుకెళ్లండి

## • భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవ ఏర్పాట్లుపై రాష్ట్ర ఉన్నతాధికారుల సమీక్ష

**విజయనగరం, జులై 21 ప్రభాతవార్త:** భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ఆగస్టు 1వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రారంభం కానున్న నేపథ్యంలో, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం వేగవంతం చేసింది. ఈ పర్యటన ఏర్పాట్లపై రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ప్రధాని పర్యటన కార్యక్రమం నోడల్ ఆఫీసర్ ఎంటీ కృష్ణబాబు, వైద్యారోగ్యశాఖ కార్యదర్శి, పీఎం కార్యక్రమం స్పెషల్ ఆఫీసర్ వీరపాండ్యన్ మంగళవారం అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ కృష్ణబాబు మాట్లాడుతూ ప్రధాని ప్రయాణించే మార్గంలోని 4 లైన్ల ట్రంపెట్ రోడ్డు పనులను జులై 28 నాటికి పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రధానికి స్వాగతం పలికే మార్గంలో స్పష్టమైన ప్రొఫెషనల్ సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనే కళాకారులు, విద్యార్థులకు ప్రత్యేకంగా తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. హోల్డింగ్ ఏరియాల్లో 15 ఎల్ఈడీ స్క్రీన్లను ఐ అండ్ పీఆర్ శాఖ సలహాతో ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను కోరారు. అలాగే ప్రతి పార్కింగ్ ప్రాంతంలో పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, తాగునీరు, మొబైల్ టాయిలెట్లు, సీసీ కెమెరాలతో పాటు సభా ప్రాంగణంలో దిశానిర్దేశక సూచిక బోర్డులను అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రత్యేక కార్యదర్శి వీరపాండ్యన్ మాట్లాడుతూ, వివిధ శాఖలతో సమన్వయం కోసం జీఎంఆర్ సంస్థ తరఫున ప్రత్యేక లైజన్ అధికారులను నియమించాలని చెప్పారు. ప్రారంభోత్సవానికి సుమారు 2 లక్షల మంది హాజరయ్యే అవకాశం ఉన్నందున, టెలికాం సర్వీస్ ప్రొవైడర్లతో సమావేశమై అదనపు మొబైల్ టవర్లు, తాత్కాలిక నెట్‌వర్క్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
**రహదారులు మరియు భవనముల శాఖ**
**చిట్ టెండరు నోటీసు**
నెం. 02/2026-27, తేది: 17.07.2026
పని పేరు: ప్రకాశం జిల్లాలో కి.మీ. 26/0 నుండి 28/0 వరకు (SH-035) వరకు ఒల్లపాలెం-వేములపాడు రోడ్డు కొరకు రహదారి భద్రతా చర్యలు ఏర్పాటు. అంచనా మొత్తం: రూ.0.99 లక్షలు. టెండర్ షెడ్యూల్ కోసం దరఖాస్తుల స్వీకరణ మరియు టెండర్ షెడ్యూల్ జారీ తేదీ: 23.07.2026 మ.3.00 గం. నుండి 06.08.2026 మ.3.00 గం. వరకు. మరిన్ని వివరాల కోసం దిగువ సంతకం చేసిన వారిని సంప్రదించండి. ఫోన్ నెం.08592-232664.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (R&B) డివిజన్, ఒంగోలు
DIPR.No.20984/CL/Advt/1/1/2022-23, తేది: 21.07.2026

22-7Pg6exHMNWJQE_22-7Pg6exHMNWJQE.qxd 22/Jul/26 12:31 AM Page 1



# నేరం ఆధునికమైతే... పోలీసింగ్ అంతకంటే ఆధునికం కావాలి

● ఫ్యాక్షన్ నుంచి సైబర్ నేరాల వరకు కఠిన పోరు ● ఈగల్ ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌తో నేరాలపై ఉక్కుపాదం ● 112 స్పందన వేగం పెంపు... మహిళలపై నేరాలు తగ్గింపు ● సాంకేతిక పోలీసింగ్‌తో దేశానికే ఆదర్శంగా ఏపి ● 'ఫ్యూచర్‌రెడీ: ఏపి పోలీస్ రిట్రీట్-2026' వర్క్‌షాప్‌లో హోంమంత్రి వంగలపూడి అనిత





**విజయవాడ, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** నేరాల స్వరూపం రోజురోజుకు సాంకేతికత ఆధారంగా మారుతున్న నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ పోలీసింగ్ కూడా అంతకంటే ఆధునికంగా, వేగవంతంగా, ప్రజా కేంద్రీకృతంగా రూపాంతరం చెందాలని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. విజయవాడలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం సమీపంలోని డా. బిఆర్ అంబేద్కర్ కళా వేదికలో నిర్వహించిన రిట్రీట్‌లో ముఖ్య అతిథిగా మంత్రి అనిత పాల్గొన్నారు. కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన ఆమె ఉద్వేగభరితంగా మాట్లాడుతూ ఒక నేరంగా జరిగిన సందర్భంలో ఘటనపై పోలీసు సత్యశోధన జరిగే లోపుగానే సామాజిక మాధ్యమాలు తప్పుడు ఇన్వెస్టిగేషన్ చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. నేర నియంత్రణతో పాటు వాస్తవాలను పక్కదోవపట్టించే పరిస్థితులపై కఠినంగా వ్యవహరించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన ఉన్నత పోలీసు అధికారులను ఉద్దేశించి హోం మంత్రి అనిత మాట్లాడుతూ. 2001లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించిన పోలీసు సంస్కరణల రిట్రీట్ సంప్రదాయాన్ని 25 సంవత్సరాల అనంతరం అదే దూరదృష్టి, అదే సంస్కరణల స్ఫూర్తితో పునరుద్ధరించడం చారిత్రాత్మకమని హోంమంత్రి పేర్కొన్నారు. భవిష్యత్ సవాళ్లను ముందుగానే అంచనా వేసి పోలీసు వ్యవస్థను సిద్ధం చేయడమే ఈ రిట్రీట్ ప్రధాన లక్ష్యమని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం, ప్రజల తరఫున ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్న పోలీసు ఉన్నతాధికారులు, డిజిపి కార్యాలయం, జిల్లా ఎస్పీలు, పోలీసు సిబ్బందిని ఆమె అభినందించారు. క్షేత్రస్థాయిలో పోలీసులు చేస్తున్న సేవలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ఫ్యాక్షన్ రాజకీయాలు, వామపక్ష తీవ్రవాదం, మతకలహాలను గణనీయంగా అదుపులోకి తీసుకురాగలిగామని పేర్కొన్న హోంమంత్రి, ప్రస్తుతం సైబర్ నేరాలు, రౌడీయిజం, సోషల్ మీడియా దుర్వినియోగాన్ని అరికట్టడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఆధునిక నేరాలను ఎదుర్కో వడానికి పోలీసులు కూడా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారం పెరుగు తోందని, ప్రజలను తప్పుదారి పట్టించే ప్రచారాన్ని వాస్తవాలు, ఆధారాలతో తిప్పికొట్టే బాధ్యత పోలీసులదే నని అన్నారు. ప్రతి ఘటనపై ప్రజలకు పారదర్శకంగా సమాచారం అందించడం ద్వారా పోలీసు వ్యవస్థపై విశ్వాసం మరింత బలోపేతం అవుతుందని పేర్కొ న్నారు. మహిళలు, చిన్నారుల భద్రత ప్రభుత్వ అత్యున్నత ప్రాధాన్యత అని పేర్కొన్న మంత్రి, మహిళలపై నమోదవుతున్న నేరాలను సుమారు నాలుగు శాతం తగ్గించగలిగామని తెలిపారు. గంజాయి నిర్మూలన కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈగల్ వ్యవస్థ ద్వారా ఎస్పీలు, పోలీసు అధికారులు సమన్వయంతో గంజాయి సాగు, అక్రమ రవాణాపై సమర్థవంతమైన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. 112 అత్యవసర స్పందన వ్యవస్థ ద్వారా స్పందన సమయాన్ని గణనీయంగా తగ్గించామని, పోలీసింగ్‌లో 'గోల్డెన్ టైమ్' అత్యంత కీలకమని హోంమంత్రి పేర్కొన్నారు. వేగవంతమైన స్పందన వల్ల నేరస్థులను త్వరగా అదుపులోకి తీసుకురావడంతో పాటు బాధితుల్లో భరోసా పెరుగుతుందని అన్నారు.

పోలీసు శాఖ బలోపేతానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ, ఇప్పటికే 6,000 మంది కానిస్టేబుళ్ల పోస్టులను భర్తీ చేశామని, భవిష్యత్తులో కూడా ప్రతి జాబ్ క్యాలెండర్‌లో కొత్త పోలీసు పోస్టులను భర్తీ చేస్తూ శాఖను మరింత బలోపేతం చేస్తామని హోంమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను మరింత పటిష్టం చేయడానికి, నూతన తరహా నేరాలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ రెండు రోజుల రిట్రీట్‌లో మహిళలు, చిన్నారులపై నేరాల నియంత్రణ, సైబర్ భద్రత, రౌడీయిజం నిర్మూలన, ఫ్యాక్షన్ రాజకీయాల నియంత్రణ, వామపక్ష తీవ్రవాద నిర్మూలన, మతసామరస్య పరిరక్షణ వంటి ఆరు కీలక అంశాలపై వర్కింగ్ గ్రూపులు చర్చలు జరుపుతున్నాయని తెలిపారు. క్షేత్రస్థాయి అనుభవాల ఆధారంగా రూపొందే సూచనలు రాష్ట్ర పోలీసింగ్‌కు భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికగా మారనున్నాయని చెప్పారు.

'నేరం ఎంత ఆధునికమైనా... ఆంధ్రప్రదేశ్ పోలీసింగ్ దానికంటే ఒక అడుగు ముందే ఉంటుంది. సాంకేతికత, వేగవంతమైన స్పందన, పారదర్శకత, ప్రజల విశ్వాసం ఆధారంగా ఫ్యూచర్‌రెడీ ఏపి పోలీస్ వ్యవస్థను నిర్మించి దేశానికే ఆదర్శంగా నిలబెడతాం' అని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. డిజిపి హరీష్‌కుమార్ గుప్తా మాట్లాడుతూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా, రాబోయే 20సంవత్సరాల సవాళ్లను ఎదుర్కొనే అత్యాధునిక పోలీసింగ్ వ్యవస్థను నిర్మించడమే లక్ష్యమన్నారు. మారుతున్న నేరాల స్వరూపాన్ని దృష్టిలో పెట్టుకుని 10 కీలక అంశాలతో కూడిన భవిష్యత్ కార్యాచరణను రూపొందించినట్లు వెల్లడించారు. సాంప్రదాయ పోలీసింగ్‌కు బదులుగా డిజిటల్, టెక్నాలజీ ఆధారిత పోలీసింగ్‌కు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. విదేశాల నుంచి జరిగే సైబర్ మోసాలు, డీప్‌ఫేక్‌లు, అనామక సైబర్ బెదిరింపులను ఎదుర్కొనేందుకు ముందస్తు నిఘా వ్యవస్థలను బలోపేతం చేయ నున్నట్లు తెలిపారు. డ్రోన్ల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో డ్రోన్ నిఘా, నిర్వహణ కోసం పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. భౌతిక అర్హతలతో పాటు కోడింగ్, క్రిప్టోగ్రఫీ, సైబర్ సెక్యూరిటీ వంటి రంగాల్లో నైపుణ్యం కలిగిన యువతను పోలీస్ బలగాల్లోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. అత్యవసర సేవల 112 కాల్ వచ్చిన వెంటనే క్షణాల్లో స్పందించే వ్యవస్థను అభివృద్ధి చేయడం, పోలీస్-వైద్య- మహిళా సంక్షేమ శాఖల సమన్వయంతో గృహ హింస, ఆత్మహత్యలు, బాలలపై నేరాల నివారణకు డిజిటల్ హెల్త్ అండ్ సేఫ్టీ గ్రిడ్, ప్రిడిక్టివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వ్యవస్థలను వినియోగంలోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ఈ లక్ష్యాల సాధన కోసం స్వల్పకాలిక, దీర్ఘకాలిక కార్యాచరణ ప్రణాళికతో

## స్త్రీ, శిశు, దివ్యాంగ, సీనియర్ సిటిజన్స్ సంక్షేమంపై నేడు అసెంబ్లీ కమిటీ సమావేశం

**విజయవాడ, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** స్త్రీ, శిశు, దివ్యాంగ, సీనియర్ సిటిజన్స్ ఈనెల 22వ తేది బుధవారం ఉ.10.30 గం.లకు అసెంబ్లీ కమిటీ హోల్లో మహిళా, శిశు, దివ్యాంగ, సీనియర్ సిటిజన్స్ సంక్షేమంపై అసెంబ్లీ కమిటీ సమావేశం అసెంబ్లీ కమిటీ హోల్లో జరగనుందని అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర తెలియజేశారు.

## గురుకుల సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌లలో ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తుల ఆహ్వానం

**విజయవాడ, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటీ ద్వారా నిర్వహించబడుతున్న ప్రతిష్టాత్మక సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ కళాశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఇంటిగ్రేటెడ్ ఐఐటి, జెఇఇలలో ఉచిత శిక్షణతో కూడిన జూనియర్ ఇంటర్మీడియట్, సీనియర్ ఇంటర్మీడియట్ ఎంపిసి /బైపిసి కోర్సులలో ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సొసైటీ జాయింట్ సెక్రటరీ (అకాడమిక్) డా. ఐ. శ్రీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని మేఘాద్రిగడ్డ (విశాఖపట్నం జిల్లా), అమరావతి తాడికొండ (గుంటూరు జిల్లా), కోట (నెల్లూరు జిల్లా)లలోని మూడుసెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాలలో ఈ ప్రవేశాలు కల్పిస్తున్నట్లు ఆమె వివరించారు. మార్చి 2026లో జరిగిన 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఉత్తీర్ణులై, కనీసం 85శాతం, అంతకంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులు జూనియర్ ఇంటర్మీడియట్ ప్రవేశాలకు అర్హులని, అలాగే మార్చి 2026 జూనియర్ ఇంటర్మీడియట్ పరీక్షల్లో 75శాతం మార్కులు సాధించిన విద్యార్థులు సీనియర్ ఇంటర్మీడియట్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కేంద్రాల ద్వారా నాణ్యమైన ఇంటర్మీడియట్ విద్యతో పాటు ప్రముఖ శిక్షణ సంస్థల అధ్యాపకులచే సమగ్రమైన ఐఐటి, జెఇఇ, నీట్ ప్రవేశ పరీక్షలకు నాణ్యమైన కోచింగ్, పూర్తి ఉచిత వసతి, పౌష్టికాహార భోజనం, స్టడీ మెటీరియల్‌ను అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు మొత్తం సీట్లలో 75శాతం సీట్లు షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు, 25శాతం సీట్లు ఇతర వర్గాల విద్యార్థులకు కేటాయించడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. అర్హులైన విద్యార్థులు అధికారిక వెబ్‌పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించడానికి జులై 30, 2026 చివరి తేదీ అని తెలియజేశారు. ఇప్పటికే ఇతర జూనియర్ కళాశాలల్లో ప్రవేశం పొందిన విద్యార్థులు కూడా ఈ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని, ఎంపికైన పక్షంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లలో ప్రవేశం పొందవచ్చని సూచించారు. అర్హత గల విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డా. ఐ. శ్రీదేవి ఆ ప్రకటనలో కోరారు.

## తప్పు దిద్దుకున్న టిటిడి అధికారులు... ఆ అధికారి పోస్టింగ్‌పై వెనుకడుగు

**తిరుమల, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** ధార్మికసంస్థ టిటిడిలో ముఖ్యంగా తిరుమలలో విధులు నిర్వహించడానికి ఉద్యోగులు, అధికారులు ఉత్సాహం చూపుతుంటారు. రోజువారీగా విధులకు హాజరయ్యే ముందు శ్రీవారి ఆలయంలోనికి ప్రవేశించే అవకాశంతో బాటు ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకుని ఆ తరువాత విధులు నిర్వహించే వీలుంది. అలాంటిది తిరుమలలో ఏ విభాగంలో అయినా పోస్టులు ఖాళీ అయితే అక్కడ విధులకు పెద్ద ఎత్తున ఉత్సాహం చూపుతుంటారు. టిటిడికి సంబంధించి తిరుపతి పరిపాలన భవనంలో గానీ, స్థానిక ఆలయాల్లో విధులు నిర్వహించే అధికారులు, ఉద్యోగులు తిరుమలకు రావడానికి వారివారి స్థాయిలో సిపార్సులు కూడా చేసుకుంటారు. టిటిడి తిరుపతి జెఇఒ ఉద్యోగుల బదిలీలపై, పోస్టింగ్‌లపై సిఫార్సు చేస్తే అదనపు ఇఒ, ఇఒలు వారి అంగీకారం తెలియజేసి అవసరమైన మేరకు సంబంధిత ఉద్యోగులను బదలీ చేస్తుంటారు. అలాంటిది తిరుమలలో ఇటీవల ఖాళీ అయిన ఇంజనీరింగ్ విభాగంలోని డిప్యూటీ ఇఇ -ఉత్తర సెక్షన్ టి.వీరప్రసాద్ పదవీ విరమణ స్థానంలో తిరుపతిలోని ఎఇఇ పిఎంవి సుబ్రమణ్యంకు పోస్టింగ్ కల్పించారు. అయితే ఆయన ఇదివరకే సిఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం, గతంలో అరెస్ట్ అయిన సందర్భంలో ఉద్యోగులకు స్వీట్లు పంచిపెట్టడం జరిగింది. ఈ విషయం తెలిసినా టిటిడి ఉద్యోగుల నుండి వ్యతిరేకత వచ్చినా ఇఒ, సిఇలు ఆ వివాదాస్పద అధికారికి తిరుమలలో పోస్టింగ్ ఇచ్చారు. ఈ విషయంపై దూమరం రేగడంతో మంగళవారం ఆ అధికారిని అక్కడ నుండి మళ్ళీ రిలీవ్ చేసి బదలీ చేశారు. ఆ స్థానంలో వేణుగోపాల్‌ను నియమించారు. అయితే ఆ అధికారి నోటిదురుసుతోనే ఈ రాద్ధాంతం జరిగిందని ఉద్యోగుల్లో చర్చ. అయితే టిటిడి ఇఒ, అదనపు ఇఒ, జెఇఒలతో బాటు సిఇ వివాదాస్పద అధికారికి ఎలా తిరుమలో పోస్టింగ్ ఇచ్చారనేది ఇప్పుడు సంచలనంగా మారింది. దీనిపై సిఎం చంద్రబాబునాయుడు కూడా ఆరా తీసినట్లు సమాచారం. మరీ టిటిడిలో జరుగుతున్న వివాదాస్పద విధానాలపై రానున్న రోజుల్లో ఎలాంటి చర్యలు ఉంటాయనేది ఉద్యోగ వర్గాల్లో పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఎట్టకేలకు గతనెల 30న జరిగిన టిటిడిలో ఈ వివాదస్పదమైన పోస్టింగును సిఇ సత్యనారాయణ సరిదిద్దడంతో వివాదం సద్దుమణిగింది.

## పిడుగు పడి వృద్ధుడు మృతి



**సంతకవిటి (శ్రీకాకుళం జిల్లా), జులై 21 ప్రభాత వార్త:** శ్రీకాకుళం జిల్లా సంతకవిటి మండలం మల్లయ్యపేట గ్రామంలో పిడుగు పడి మూల కృష్ణమూర్తి (60) మృతి చెందారు. పొలంలో ఎదలో కలుపు తీస్తుండగా భారీ వర్షం పడింది. వర్షంతో పాటు ఉరుములు మెరుపులతో ఒక పిడుగు పడి కృష్ణమూర్తి అక్కడికక్కడే చనిపోయాడు. ఈయనకి ఇద్దరు మగ పిల్లలు కలరు. ఒకరు సబ్ ఇన్‌స్పెక్టర్, ఇంకొకరు ఎలక్ట్రికల్ ఏఈ. కృష్ణమూర్తి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## అగ్నిప్రమాదంపై విచారణ జరపాలి



**తిరుపతి, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** వెంకటేశ్వర విశ్వవిద్యాల యం కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో మంగళవారం జరిగిన అగ్నిప్రమాద ఘటనపై టిఎన్ఎస్ ఎఫ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఘటనపై పూర్తి స్థాయి సాంకేతిక, పరిపాలనా విచారణ నిర్వహించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ఆ సంఘం నేతలు డిమాండ్ చేశారు. టిఎన్ఎస్ఎఫ్ ప్రతినిధులు వెంకటేష్ నాయుడు, రాఘవేంద్ర, వెంకటరెడ్డి, దాదు, ఫక్రుద్దీన్, ఆదర్శ్ తదితరులు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడుని కలిసి వినతిపత్రం అందజేశారు. ఫార్మసీ భవనం నిర్మాణ నాణ్యత, నిర్మాణ ప్రక్రియ, టెండర్ల మంజూరు, వ్యయ వివరాలు సంబంధిత రికార్డులపై సమగ్ర పరిశీలన చేపట్టి, పూర్తి నివేదికను బహిర్గతం చేయాలని కోరారు. అక్రమాలు వెలుగులోకి తీసి సంబంధిత బాధ్యులపై చట్టపరమైన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.


# తిరుమల సమాచారం



## తిరుమలకు పోటెత్తిన భక్తులు

**తిరుమల, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం భక్తులు భారీగా చేరారు. కొండపై మంగళవారం ఉదయానికి వైకుంఠం-2 క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయి భక్తుల క్యూలైన్లు ఆలయం వెలుపల శిలాతోరణం వరకు చేరాయి. ఉదయం 6గంటల సమయానికి సాధారణ సర్వదర్శనం కోసం 24గంటలు సమయం పడుతోంది. వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు మరో 8 గంటలు అదనపు సమయం దర్శనానికి పట్టవచ్చు. టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలందిస్తున్నారు. మొక్కులు తీర్చుకునేందుకు సామాన్యభక్తులు పెద్ద సంఖ్యలో ఏడుకొండలకు చేరుకుంటుండటంతో తిరుమల కిటకిటలాడుతోంది. వైకుంఠం కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, పాలు, టీ, మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. మంగళవారం సాయంత్రం వరకు 41వేల మంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. కాగా తిరుమలకు భక్తుల రాక పెరగడంతో అలిపిరి తనిఖీకేంద్రం వద్ద మంగళవారం ఉదయం భారీగా వాహనాలు బారులు తీరాయి. ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు, టిటిడి విజిలెన్స్ సిబ్బంది చర్యలు చేపట్టి వాహనాలను క్రమబద్ధంగా కొండపైకి అనుమతించారు. భక్తులు సహకరించాలని అలిపిరి ఎవిఎస్ఒ రమేశ్ కృష్ణ విజ్ఞప్తి చేశారు.

## అలిపిరి కాలిబాటలో అడవి పందికి పూజలు



**తిరుమల, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** వరాహమూర్తిగా భావించి నుదుటిపై బొట్టు పెట్టి నమస్కరించిన యువతి ఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమంలో వైరల్‌కావడంతో టిటిడి అటవీశాఖ స్పందించింది. కాలినడక మార్గాల్లో అడవి జంతువుల వద్దకు వెళ్లడం ప్రాణానికే ప్రమాదమని హెచ్చరిక చేశారు. తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల భక్తి విశ్వాసాలు అపారమైనా, ఆ భక్తి కొన్నిసార్లు హద్దులు దాటి ప్రాణాల మీదకు తెస్తుంటుందని పేర్కొన్నారు. తిరుమల నడకదారిలో ఓ యువతి వరాహ అవతారంగా భావించి ఓ అడవి పందికి ఆమె పూజలు చేయడం సంచలనంగా మారింది. కాలినడకమార్గాల్లో అడవి జంతువులను చూస్తే భయపడి భక్తులు దూరంగా వెళ్తారు. యువతి మాత్రం ధైర్యంగా ఆ అడవి పంది వద్దకు వెళ్లి, దాని నుదుటిపై కుంకుమ బొట్టు పెట్టి, నమస్కరించి పూజలు చేసింది. ఆ సమయంలో ఆ అడవి పంది కూడా ఎలాంటి హాని తలపెట్టకుండా నిశ్చలంగా ఉండిపోవడం ఆశ్చర్యం కలిగించింది. అక్కడున్న కొందరు ఈ దృశ్యాన్ని తమ ఫోన్లలో చిత్రీకరించి సామాజిక మాధ్యమంలో పోస్ట్ చేయడంతో అది క్షణాల్లో వైరల్‌గా మారింది. అడవి పందులు అత్యంత క్రూరమైనవని, వాటి కోరలతో దాడి చేస్తే ప్రాణాలు కూడా పోయే ప్రమాదం ఉందని గుర్తుచేశారు. ఇదిలా ఉండగా తిరుమలలోనూ అతిథిగృహాలు, విశ్రాంతి గృహాల ప్రాంతాల్లో, ఆలయం పరిసరాల్లోనూ అడవిపందులు సంచారం ఉండటం విశేషం.



## 24 నుండి 26 దాకా గోవిందరాజస్వామి ఆలయంలో జ్యేష్ఠాభిషేకం

**తిరుమల, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామి ఉత్సవమూర్తులకు ఈనెల 24 నుండి 26వ తేదీ వరకు మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా జ్యేష్ఠాభిషేకం (అభిధేయక అభిషేకం) నిర్వహించనున్నారు. ఈ వార్షిక ఉత్సవంలో స్వామివారి స్వర్ణకవచాలను శాస్త్రోక్తంగా తొలగించి, పవిత్రంగా శుద్ధి చేసి తిరిగి అలంకరిస్తారు. 24వ తేదీ కవచాధివాసం, 25న కవచ ప్రతిష్ఠ, చివరగా 26న కవచ సమర్పణ జరుగుతుంది. ప్రతిరోజూ ఉదయం మహాశాంతి హోమం, పుణ్యాహవచనం, ఉదయం 10 గంటలకు స్నపన తిరుమంజనం, మధ్యాహ్నం శతకలశ స్నపనం, సాయంత్రం వీధి ఉత్సవం భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించబడతాయి. ప్రతి ఏడాది ఆషాఢ మాసంలో జ్యేష్ఠా నక్షత్రం సందర్భంగా నిర్వహించే ఈ జ్యేష్ఠాభిషేకం ద్వారా గోవిందరాజస్వామి భక్తులకు దివ్య మంగళ దర్శనమిచ్చి అనుగ్రహిస్తారని ఆలయ ఆగమ పండితులు పేర్కొంటున్నారు.

## వైభవంగా ద్రౌపదీదేవి కల్యాణం

**శ్రీకాళహస్తి, జులై 21 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహించబడుతున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి ఆలయ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా ద్రౌపదమ్మ కల్యాణం నిర్వహించారు. ఆలయ ఆవరణను ఓ కల్యాణ వేదికగా ముస్తాబు చేశారు. మామిడి తోరణాలు, అరటి మొక్కలతో చక్కగా తీర్చిదిద్దారు. హిందూ సంప్రదాయం ఉట్టిపడేలా మన సంప్రదాయాన్ని అద్దంపట్టే విధంగా ముస్తాబు చేశారు. వేదపండితులు వేద మంత్రాల్ని ఘోషిస్తుండగా సంప్రదాయ బద్ధంగా కళ్యాణ తంతుప ప్రారంభించారు. ఆలయ పూజారి దయానందం సూచనలతో పూజారులు పురుషోత్తం కార్యక్రమాల్ని నిర్వహించారు. ద్రౌపదీ దేవిని వధువుగా ముస్తాబు చేశారు. అర్జునుని వరుడుగా ముస్తాబు చేసి కళ్యాణ మండపం వద్దకు వేదమంత్రాలతో మేళ తాళాలు మంగళవాయిద్యాలతో చేర్చారు. ఇక్కడ హోమా లు, కల్యాణ మంత్రాలు, సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టె సాయి ప్రసాద్, ఇఓ బికె వెంకటేశులు, డిప్యూటీ ఇఓ ఎన్ఆర్ కృష్ణారెడ్డి, ఉత్సవాల ఇన్‌చార్జి ఎఇఓ హేమామాలిని, లక్ష్మయ్య, పర్యవేక్షణలో ఉత్సవాలు నిర్వ హించారు. కల్యాణోత్సం కమనీయంగా నిర్వహించారు. వేదపండితుడు అర్ధగిరి వేదమంత్రాల్ని పఠిస్తుండగా ఉభయదారులు హాజరు కాగా కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. తరువాత గ్రామోత్సవం జరిపారు.



## సప్పరంలో అర్జునుని దివ్యదర్శనం

**శ్రీకాళహస్తి, జులై 21 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం అర్జునుడు సప్పరం వాహనంపై దివ్య దర్శనం ఇచ్చారు. అర్జున సమేత ద్రౌపదీదేవి, కృష్ణుడు ఉత్సవర్లను లంకార మండపంలో అలంకార గురుకుల్ చక్కగా ముస్తాబు చేశారు. పట్టణంలోని జయరామా రావు వీధి, తేరువీధి, బజారువీధి, నగరి వీధి, నెహ్రూవీధుల గుండా ఊరేగింపు సాగింది. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టె సాయి ప్రసాద్, ఇఓ బికె వెంకటేశులు ఉత్సవాన్ని పర్య వేక్షించారు. ఇన్‌చార్జి లక్ష్మయ్య, దుర్గాప్రసాద్, సిబ్బంది వెంటరాగా ఊరేగింపు సాగింది.



## గుర్తుతెలియని భక్తుడు తిరుమలలో మృతి

**తిరుమల, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలలో రెండవ వైకుంఠం కాంప్లెక్స్ కంపార్ట్మెంట్ 6 హాల్‌లో ఓ గుర్తుతెలియని భక్తుడు ప్రాణాలు కోల్పోయాడు. సోమవారం అర్ధరాత్రి దాటిన తరువాత ఉన్నట్లుండి అనారోగ్య కారణంగా స్పృహ తప్పి పడి ఉండగా అక్కడ విధుల్లో ఉన్న సిబ్బంది గమనించి అతనిని అంబులెన్స్‌లో తిరుమల అశ్విని ఆసుపత్రికి తరలించారు. విధుల్లో ఉన్న డాక్టర్లు పరీక్షి ంచి ఆ భక్తుడు అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. మృతుని వద్ద ఎలాంటి ఆధారాలు కూడా లభించలేదు. గుండు చేయించుకొని ఉండి, ఎడమ చెవికి పోగు కుట్టబడి ఉంది, మెడలో తెల్ల పూసల దండ ధరించి ఉన్నాడు, కుడి చేయికి స్టీల్ కడియం, బ్రౌన్ కలర్ టీ చొక్కా, బ్లూ రంగు జీన్స్ ప్యాంటు ధరించి ఉన్నాడు. ఆ వ్యక్తిని ఎవరైనా గుర్తించిన తిరుమల వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు గానీ, 0877 -2289027, 94407 96771 నంబర్‌లకు తెలపాలని పోలీసులు కోరారు.

## తిరుపతి జిల్లా కలెక్టర్‌తో సుగంధ ద్రవ్యాల బోర్డు సిఇఒ భేటీ



**తిరుపతి, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** అంతర్జాతీయ అవార్డు అందుకున్న ఆంధ్రప్రదేశ్ ఔషధ మొక్కలు, సుగంధ ద్రవ్యాల బోర్డు (ఎపిఎంఎపి) ముఖ్య కార్యనిర్వహణాధికారి (సిఇఒ) రాష్ట్ర అటవీశాఖ సీనియర్ అధికారి ఆవుల చంద్రశేఖర్ మంగళవారం తిరుపతికి విచ్చేశారు ఈ సందర్భంగా తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్‌ను కలిసి వివరాలు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను శాలువాతో మొక్క, పుష్పగుచ్ఛం, జ్ఞాపిక అందజేసి సత్కరించారు. ఇటీవల లండన్ నగరంలోని బ్రిటన్ పార్లమెంట్ హౌస్‌లో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ నుంచి అంతర్జాతీయ అవార్డు అందుకున్న సిఇఒ ఆవుల చంద్రశేఖర్ కృషిని కలెక్టర్ ప్రశంసించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సమిష్టి కృషితోనే అంతర్జాతీయ అవార్డు దక్కిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో తనకు ఎంతగానో సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి సిఇఒ ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచ రికార్డు సాధించేలా ప్రోత్సహించిన రాష్ట్ర ప్రభుత్వానికి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి సత్యకుమార్‌కు, వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, రాష్ట్ర అటవీ శాఖ ఉన్నతాధికారులకు ఆవుల చంద్రశేఖర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## బంగారునగలు భక్తుడికి అప్పగింత



**తిరుమల, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** ఇష్టదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వచ్చిన భక్తులు ఉన్నఫళంగా మరచివెళ్ళిన బంగారు నగలున్న విలువైన సంచిని అలిపిరి విజిలెన్స్ అధికారి సురక్షితంగా భక్తులకు అందజేశారు. సాధారణంగా అలిపిరి తనిఖీ కేంద్రంలో వాహనాలను దిగిన తరువాత భక్తులు వారివారి లగేజీలను క్షుణ్ణంగా తనిఖీకోసం స్కానర్‌లో వదలుతారు. స్కానింగ్ అయిన తరువాత భక్తులు తిరిగి సంచులను తీసుకోవాల్సి ఉంది. హైదరాబాద్‌కు చెందిన మహేష్ కుటుంబంతో తిరుమలకు వచ్చారు. అలిపిరి తనిఖీ కేంద్రంలో నగలున్న సంచిని మరచిపోయాడు. విధుల్లో ఉన్న సిబ్బంది అలిపిరి ఏవిఎస్ఒ రమేశ్‌కృష్ణకు తెలిపారు. ఆయన వెంటనే సిసికెమెరా పుటేజీ గమనించి ప్రచారసాధనాల ద్వారా ప్రకటన చేయించడంతో అప్పటికే సంచిని మరిచిపోయిన విషయాన్ని తెలియజేసి భక్తుడిని వెంటనే కార్యాలయానికి పిలిపించుకున్నారు. పూర్తి వివరాలను ధృవీకరించిన అనంతరం వందగ్రాములు బంగారునగలునన్న సంచిని అప్పగించారు. టిటిడి యాజమాన్యానికి, విజిలెన్స్, సెక్యూరిటీ సిబ్బంది నిజాయితీ, అప్రమత్తత, సేవాభావాన్ని భక్తుడు మహేష్ అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

## కాణిపాకం ఆలయంలో సిబ్బంది చేతివాటం

● ప్రత్యేక అభిషేకం టిక్కెట్ రొటేషన్ చేస్తూ పట్టుబడ్డ ఉద్యోగి

**కాణిపాకం, జులై 21 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో పనిచేసే ఉద్యోగి తన చేతి వాటాన్ని ప్రదర్శించారు. మంగళవారం భక్తురాలి నుండి ప్రత్యేక అభిషేకంకు డబ్బులు తీసుకుని టిక్కెట్ ఇవ్వకుండా ఆలయంలోని అనుమతించడంతో తనికీల్లో ఉద్యోగి అవినీతి భాగోతం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే... దేవస్థానంలో కార్తీక్ అనే వ్యక్తి ఇంజనీరింగ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్నాడు. ఈనేపథ్యంలో మంగళవారం ప్రత్యేక అభిషేకం టిక్కెట్ కౌంటర్‌లో విధులు కేటాయించారు. ఉదయం 9గంటలకు ప్రత్యేక అభిషేకంకు టిక్కెట్ కావాలని కౌంటర్‌లో విధులు నిర్వహిస్తున్న కార్తీక్‌ను ఓ భక్తురాలు కోరింది. అయితే డబ్బులు తీసుకుని టిక్కెట్ తన వద్దనే వుంచుకుని భక్తురాలిని ప్రత్యేక అభిషేకంకు లోనికి పంపించారు. ఈవిషయం అధికారుల తనిఖీల్లో వెలుగు చూసింది. ఉద్యోగిపై శాఖాపరమైన చర్యలకు పూనుకున్నారు.

**అవినీతికి పాల్పడిని ఉద్యోగిపై చర్యలు తీసుకుంటాం:** కాణిపాకం దేవస్థానంలో భక్తురాలి నుండి డబ్బులు తీసుకుని టిక్కెట్ ఇవ్వకుండా ప్రత్యేక అభిషేకంకు ఆలయంలోనికి అనుమతించిన ఆలయ ఉద్యోగి కార్తీక్‌పై చర్యలు తీసుకుంటామని ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్ తెలిపారు. ఉదయం 9 గంటలకు జరిగే పంచామృతాభిషేకంకు ఆలయ ఉద్యోగి కార్తీక్ భక్తురాలి నుండి డబ్బులు తీసుకుని టిక్కెట్ ఇవ్వకుండా ఆలయంలోని పంపినట్లు తనిఖీల్లో బయట పడినట్లు తెలిపారు. ఈమేరకు కార్తీక్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు.

22-7Pg7exHMNWJQE_22-7Pg7exHMNWJQE.qxd 22/Jul/26 12:09 AM Page 1



# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత

• విజయనగరం జిల్లాలో అభివృద్ధికి రూ.28 కోట్లు నిధులు • అందుబాటులోకి విఎంఆర్‌డిఏ జోనల్ కార్యాలయం • విఎంఆర్‌డిఏ ఛైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్



**విజయనగరం, జులై 21 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, పట్టణ పురపాలక శాఖ మంత్రి నారాయణ సూచనలతో గ్రామీణ ప్రాంతాలను పట్టణాలుగా తీర్చిదిద్దటానికి తగిన ప్రాధాన్యత ఇస్తున్నామని వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ వెల్లడించారు. మంగళవారం విజయనగరంలోని జోనల్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రజాదర్బార్‌లో పాల్గొన్నారు.

**మౌలిక సదుపాయాలు కల్పనే ధ్యేయం**

ఎంఆర్‌డీఏ ఇప్పటివరకు పట్టణాల అభివృద్ధికి కీలక భూమిక పోషించిందని, ఇకే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వి ఎం ఆర్ డి ఎ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు పెద్ద పీట వేస్తున్నామని పేర్కొన్నారు. ప్రధానంగా విఎంఆర్‌డీఏ పరిధిలోని నాలుగు మునిపాలిటీలను బలోపేతం చేసేలా ఆయా ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే విజయనగరం జిల్లాలో విజయనగరం, నెల్లిమర్ల మున్సిపాలిటీలకు గత రెండేళ్లలో ఇప్పటి వరకు సుమారు రూ.28 కోట్లు నిధులు కేటాయించామని పేర్కొన్నారు. సీతం కళాశాల జెఎన్‌టియు మాస్టర్ ప్లాన్ రహదారిని సుమారు రూ.7.20 కోట్లతో 1.45కి.మీ పొడవున 80 అడుగుల వెడల్పుతో విస్తరణ చేపట్టామని పేర్కొన్నారు. విజయనగరం మున్సిపాలిటీ రూపురేఖలు మారేలా నిధులు కేటాయించామని, ఇందులో భాగంగానే విజయనగరం ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు కోరిన మేరకు ఈ రెండేళ్లలో విజయనగరం మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల కోసం సుమారు రూ.16 కోట్లు కేటాయించామని పేర్కొన్నారు. గత ఏడాది విజయనగరంలోని గాంధీ, పిఎస్ఆర్ పార్కులను అభివృద్ధి చేసేందుకు సుమారు రూ.1 కోటి వరకు ఖర్చు చేశామని వివరించారు. ఇక ఈ ఆర్థిక సంవత్సరంలో మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ, ఇప్పటి వరకు రూ.10 కోట్లను ఇచ్చాం. ఈ నిధులతో రహదారులు, కాలువలు, కల్వర్టుల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని వివరించారు. అలానే మరో రూ.5 కోట్లు ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నాం. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు పూర్తి కాగానే, రూ.5 కోట్లు విడుదల చేస్తామన్నారు. విజయనగరం జిల్లా నెల్లిమర్ల మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల కోసం సుమారు రూ.4 కోట్ల వరకు కేటాయించడం జరిగిందని తెలిపారు.

**ఊడా పార్క్ తరహాలో అధునాతన సదుపాయాలతో మోడల్ పార్కు :**

విఎంఆర్‌డిఏ ఆధ్వర్యంలో పచ్చదనం పెంపొందించేందుకు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నామని, విజయనగరంలో తగిన స్థలాలు కేటాయిస్తే విశాఖలోని ఊడా పార్క్ తరహాలో అధునాతన సదుపాయాలతో మోడల్ పార్కును అభివృద్ధి చేయటానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఆదేవిధంగా ప్రజల నుంచి వస్తున్న వినతులను సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.

**అందుబాటులోకి జోనల్ కార్యాలయం**

విఎంఆర్‌డిఏ పరిధిలో ప్రజలు తమ వినతులు ఇవ్వటానికి విశాఖలోని ప్రధాన కార్యాలయం వరకు రానవసరం లేదని, జిల్లా ప్రజల సౌకర్యార్థం విజయనగరంలో ఆనంద గజపతి ఆడిటోరియం ఆవరణలో జోనల్ కార్యాలయం అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ఇక్కడ ప్రతీ మంగళవారం ప్రజాదర్బార్ జరుగుతుందని, అందువల్ల ప్రజలు ఇక్కడే విఎంఆర్‌డిఏకి సంబంధించిన వినతులు ఇవ్వవచ్చున్నారు. కార్యాలయం పర్యవేక్షణ కోసం విశ్రాంతి ఆర్‌డిఓ మహేశ్వరరావును జిల్లా సమన్వయాధికారిగా నియమించామని, ఆయన ఈ కార్యాలయంలో అందుబాటులో ఉంటారని, ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మన్యం జిల్లాకు రెండు కుంకీ ఏనుగులు

• డి.సిఎం పవన్ ఆదేశాలతో గుచ్చిమి క్యాంపునకు తరలించేందుకు ఏర్పాట్లు
• పలమనేరు శిబిరంలో అటవీ శాఖ అధికారుల సన్నాహాలు పూర్తి
• ఒడిశా సరిహద్దు గ్రామాల ప్రజలకు అడవి ఏనుగుల బెడద నుంచి ఉపశమనం

**విజయవాడ, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలతో రెండు కుంకీ ఏనుగులను పలమనేరు క్యాంపు నుంచి పార్వతీపురం మన్యం జిల్లాకి తరలించేందుకు అటవీ శాఖ ఏర్పాట్లు చేస్తోంది. ముసలమడుగు క్యాంపు నుంచి వీటిని పార్వతీపురం మన్యం జిల్లాలోని గుచ్చిమి క్యాంపుకి తరలించనున్నారు. పవన్ కళ్యాణ్ చొరవతో అడవి ఏనుగుల బెడదతో దీర్ఘకాలంగా పడుతున్న ఇబ్బందుల నుంచి పార్వతీపురం మన్యం జిల్లా ప్రజలకు ఉపశమనం కలగనుంది. ఉపముఖ్యమంత్రి సూచనతో రాష్ట్రంలోని నానియాల్ ఏనుగుల శిబిరంలో ప్రత్యేక శిక్షణ పొందిన జయంత్ అనే కుంకీతో పాటు కర్ణాటక నుంచి తీసుకువచ్చిన అభిమన్యుని పార్వతీపురం మన్యం జిల్లాకి తరలించేందుకు అటవీ అధికారులు సిద్ధం చేశారు. ఈ రెండూ.. మానవ- ఏనుగు సంఘర్షణ నియంత్రణ కార్యక్రమాల్లో అత్యంత అనుభవం కలిగిన కుంకీ ఏనుగులు. ఇటీవల కాలంలో అభిమన్యు, జయంత్ లు ఆరు మేజర్ ఆపరేషన్లలో భాగస్వామ్యమై విజయవంతంగా పూర్తి చేశాయి. ఇటీవల పలమనేరు సమీపంలో



ఒంటరి మగ అడవి ఏనుగుని బంధించిన ఆపరేషన్ లో ఈ రెండు కుంకీలు అత్యంత కీలకంగా వ్యవహరించాయి. రెండింటి మధ్య సమన్వయం, ఆపరేషన్లలో పనితీరు తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని ఎంపిక చేశారు. పార్వతీపురం మన్యం జిల్లా సరిహద్దులకు ఒడిశా రాష్ట్రం నుంచి అడవి ఏనుగుల గుంపులు పదే పదే తరలివస్తున్నాయి. వ్యవసాయ భూముల్లో చొరబడి పంటలను నాశనం చేయడంతో పాటు గ్రామాల మీద పడి విధ్వంసం సృష్టిస్తున్నాయి. అడవుల విభజన, అటవీ ఆవరణ తగ్గడం, ఆహారం, నీటి కొరత తదితర సమస్యల కారణంగా తరచూ అడవి ఏనుగులు ఒడిశా సరిహద్దుల నుంచి మన్యం జిల్లాకి చెందిన గ్రామాల్లో చొరబడుతున్నాయి. మన్యం జిల్లాలో ఏనుగుల బెడద నివారణకు ఒడిశా ప్రభుత్వంతో చర్చించి, తిరిగి మళ్లింపు చర్యలు చేపట్టడంతో పాటు ఆ రాష్ట్రం నుంచి కుంకీ ఏనుగులను కూడా తీసుకురావాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్ణయించారు. అంతకంటే ముందు తక్షణ ఉపశమన చర్యల్లో భాగంగా మన రాష్ట్రంలో అందుబాటులో ఉన్న రెండు కుంకీలను పలమనేరు నుంచి గుచ్చిమి క్యాంపుకి తరలించా లని ఆదేశించారు. గుచ్చిమి క్యాంపు నుంచి ఈ రెండు ఏనుగుల సహాయంతో సమస్యాత్మక ప్రాంతాల్లో సంఘర్షణల నియంత్రణ చర్యలు చేపడతారు. వీటితోపాటు సౌర కంచెల నిర్మాణం, ఏనుగులను నిరోధించేందుకు వీలుగా కందకాలు తవ్వడం, నీటి వనరుల అభివృద్ధి, ఏఐ ఆధారిత పర్య వేక్షణ, డ్రోన్ నిఘా, హనుమాన్ ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలను అందుబాటులో ఉంచి, సమస్య తీవ్రత ఉన్న గ్రామాల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం లాంటి చర్యలు పవన్ కళ్యాణ్ ఆదేశాలతో అమలు చేయనున్నారు.

## శాకంబరి ఉత్సవ ఏర్పాట్లపై ఇఒ సమీక్ష

**ఇంద్రకీలాద్రి, జులై 21 ప్రభాతవార్త:** విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో ఈనెల 27 నుండి 29 వరకు మూడు రోజులపాటు నిర్వహించబోతున్న శాకంబరి ఉత్సవ ఏర్పాట్లపై ఇఒ వికె శీనా నాయక్ అధికారులతో మంగళవారం సమీక్షించారు. శాకంబరి ఉత్సవాలకు విస్తృతంగా భక్తులు వచ్చే అవకాశమున్నందున ఏర్పాట్లు పకడ్బంధీగా చేయాలని ఇఒ అధికారులను ఆదేశించారు.

**దుర్గమ్మకి ఆషాఢం సారె:** దుర్గమ్మకి మంగళవారం పలువురు మహిళా భక్తులు ఆషాఢం సారె సమర్పించారు. శ్రీ కనకదుర్గమ్మని ఇంటి ఇలవేల్పుగా, ఆడపడుచుగా భావిస్తూ పసుపు, కుంకుమలు, గాజులు, చీర,సారెలతో ఇంద్ర కీలాద్రికి 7 రోజు మంగళవారం తరలివచ్చారు. సాయంత్రం 5 గంటల వరకు 29 సారె బృందాలకు చెందిన 10,856 మంది భక్తులు సారె సమర్పణ చేశారు. వారికి భవానీ అనుగ్రహ దర్శన్ రూ.100లు క్యూ లైన్ దర్శనం మొత్తం సారె భక్తులకు కేటాయించారు.

**దుర్గమ్మ సేవలో దేవాదాయ ట్రిబ్యునల్ చైర్ పర్సన్:** దుర్గమ్మని ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ట్రిబ్యునల్ నూతన చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన రిటైర్డ్ జిల్లా జడ్జి జస్టిస్ ఎ.భారతి మంగళవారం ఉదయం తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. డిప్యూటీ ఈవో కిషోర్ కుమార్ వారికి దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.



ఆషాడం సారె సమర్పించి దుర్గమ్మకి మొక్కుతున్న భక్తబృందాలు

# తమ్మినేని సీతారాం భూ అక్రమాలపై చర్యలుంటాయి: మంత్రి అనగాని

**విజయవాడ, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** వైసీపీ నేత, ఏపీ అసెంబ్లీ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారం భూ అక్రమాలపై తప్పకుండా చర్యలు ఉంటాయని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు భూమిపై చట్టవిరుద్ధంగా వ్యవహరించిన వారిపై కూడా చర్యలు ఉంటాయని తేల్చిచెప్పారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలోని ఐదేళ్లలో జరిగిన అన్ని అక్రమాలపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మంగళవారం మీడియాతో మంత్రి అనగాని మాట్లాడారు. వైసిపికి రాజకీయ స్వలాభం కోసమే అసత్య ఆరోపణలు చేస్తోందని మంత్రి అనగాని ధ్వజమెత్తారు.

రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సామాన్యుల ఇబ్బందులు తొలగించేవే ఆర్ఎస్కేలు అని వెల్లడించారు. ఇవి ప్రజలకు మేలు చేసేవే తప్ప.. వీటివల్ల ఏ ఒక్కరికీ నష్టం లేదని స్పష్టం చేశారు. డాక్యుమెంట్ రైటర్లను పిలిపించి మాట్లాడితే వారు కూడా దీనిపై సానుకూలంగా స్పందించారని అన్నారు. కొందరు, కొన్ని రాజకీయ పార్టీల నేతలు స్వార్థం కోసం వేసే ట్రాప్‌లో పడొద్దని కోరారు. రెవెన్యూ సంస్కరణల్లో భాగంగా ఆర్ఎస్కేలు ఓ నూతన సాంకేతిక విధానమని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.

# గీతం ఇంజనీరింగ్, సైన్స్ కోర్సులలో ప్రవేశాలు

**విశాఖపట్టణం, జులై 21 ప్రభాతవార్త:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ (బి.టెక్, ఎమ్.టెక్), ఫార్మశీ (బి.ఫార్మశీ, ఎమ్.ఫార్మశీ), ఆర్కిటెక్చర్ (బి.ఆర్క్, ఎమ్.ఆర్క్), మేనేజ్‌మెంట్ (ఎంబిఎ, బిబిఎ, బికామ్), సైన్స్ (ఎమ్మెస్సీ, బిఎస్సీ, ఎమ్‌సిఎ, బిసిఎ), లా కోర్సులు, హ్యూమానిటీస్, నర్సింగ్, ఫిజియోథెరిపి మరియు పారామెడికల్ కోర్సులలో 202627 విద్యా సంవత్సరంలో ప్రవేశాలు జరుగుతున్నాయని అడ్మిషన్ల డైరక్టర్ ఎమ్.జగదీష్ ఒక ప్రకటనలో తెలిపారు.

**ఇంజనీరింగ్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్ కోర్సులకు:** ఇంజనీరింగ్ కోర్సులతో పాటు బిఫార్మశీ, ఎమ్.ఫార్మశీ, బిఆర్క్, ఎమఆర్క్ కోర్సులలో ప్రవేశాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఇంటర్మీడియట్ సైన్స్ కోర్సులతో పూర్తి చేసిన విద్యార్థులకు గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ద్వారా బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, కెమిస్ట్రీ, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్ విత్ కాగ్నిటివ్ సిస్టమ్స్, మైక్రోబయాలజీ, ఫిజిక్స్, మేథ్స్, స్టాటిస్టిక్స్, ఫుడ్‌సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్‌లలో 4 సంవత్సరాల బిఎస్సీ(ఆనర్స్) కోర్సులు ఆడ్మిషన్ల డైరక్టర్ తెలిపారు. అలాగే 3సంవత్సరాల బిసిఎ కోర్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. పిజి స్థాయిలో అప్లైడ్ మేథ్స్, బయోకెమిస్ట్రీ అండ్ మాలిక్యులర్ బయాలజీ, డేటా సైన్స్, బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, కెమిస్ట్రీ, ఎలక్ట్రానిక్స్, మైక్రోబయాలజీ, ఫిజిక్స్, స్టాటిస్టిక్స్, ఫుడ్‌సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్‌లలో 2 సంవత్సరాల ఎమ్మెస్సీ కోర్సులను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. వీటితో పాటు మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (ఎంసిఎ) కోర్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. వైద్య ఆరోగ్య రంగంలో పెరుగుతున్న ఉపాధి అవకాశాలను దృష్టిలో ఉంచుకుని విశాఖ ప్రాంగణంలో బిఎస్సీ మెడికల్ ల్యాబొరేటరీ టెక్నాలజీ, బిఎస్సీ ఎమర్జెన్సీ మెడిసిన్, ఫిజియోథెరిపి, నర్సింగ్ కోర్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు.

**కామర్స్ , మేనేజ్‌మెంట్ కోర్సులు:** మేనేజ్‌మెంట్ విద్య పట్ల ఆసక్తి గల విద్యార్థులకు గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ద్వారా యుజి స్థాయిలో బికామ్, బిబిఎ (బిజినెస్ ఎనలిటిక్స్) బిబిఎ (ఫైనాన్సియల్ మార్కెట్స్), జనరల్ బిబిఎ కోర్సులను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. పిజి స్థాయిలో ఎంబిఎ కోర్సుతో పాటు వైద్య ఆరోగ్య రంగంలో నిపుణులకు పెరుగుతున్న ప్రాధాన్యత దృష్ట్యా ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ మెడ్‌టెక్ జోన్, అకాడమి ఆఫ్ హస్పటల్ మేనేజ్‌మెంట్‌తో సంయుక్తంగా ఎంబిఎ హస్పిటల్ అండ్ హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్ కోర్సును నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కోర్సులలో ప్రవేశానికి నిర్వహిస్తున్న ఉమ్మడి ప్రవేశ పరీక్ష గీతం అడ్మిషన్ టెస్టును దేశ వ్యాప్తంగా 12 రాష్ట్రాలలో ఎంపిక చేసిన 42 పట్టణాలలో జులై 26వ తేదీన నిర్వహిస్తున్నట్లు గీతం అడ్మిషన్ల డైరక్టర్ ఎమ్.జగదీష్ తెలిపారు. దీనికి సంబంధించి గ్యాట్ ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోదలచినవారు పూర్తి వివరాల కోసం గీతం వెబ్‌సైట్‌ను పరిశీలించ వచ్చునన్నారు. ఈ కోర్సులలో ప్రవేశానికి జులై 24వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని గీతం అడ్మిషన్ల డైరక్టర్ ఎమ్.జగదీష్ సూచించారు.

## చాట్ల వాసు హత్య కేసులో ముద్దాయి అరెస్టు

**కావలి(నెల్లూరు), జులై 21 ప్రభాతవార్త:** కావలి రూరల్ మండలం, తాగేటివారిపాలెం గ్రామానికి చెందిన చాట్ల వాసు హత్య కేసులో 4వ ముద్దాయి అయిన కావలి రూరల్ మండలం, గౌరవరం గ్రామానికి చెందిన దేవరపల్లి నవీన్‌ను మంగళవారం డిఎస్‌పి వి.వి.రమణ కుమార్ అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందని కావలి రూరల్ పోలీస్‌స్టేషన్ ఇన్స్‌పెక్టర్ జి.రాజేశ్వరరావు మంగళవారం తెలిపారు.

## జెన్‌కో ఎండి నాగలక్ష్మికి అదనపు బాధ్యతలు

**విజయవాడ, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి జెన్‌కో ఎండీ నాగలక్ష్మికి రెండు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఎపి ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ, ఎపి ఎనర్జీ ఎఫిషియన్సీ మిషన్ సిఇఒగా అదనపు బాధ్యతలిచ్చారు. ఆ మేరకు ఇంధన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. నాగలక్ష్మి ఈ బాధ్యతలను తక్షణం చేపట్టాల్సి ఉంటుంది.

## ఆ ద్రోహులకు పార్టీలోకి మళ్లీ నో ఎంట్రీ: మమత

**కోల్‌కతా, జులై 21:** పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతాబెనరి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇటీవల పార్టీని వీడి వెళ్లిన నేతలను తిరిగి చేర్చుకునే ప్రసక్తే లేదని ఆమె స్పష్టంచేశారు. అదే సమయంలో రాష్ట్రంలో బీజేపీని ఎదుర్కొనేందుకు ఇండియా కూటమిలోని పక్షాలన్నీ ఐక్యంగా ఉండాల్సిన అవసరాన్ని ఆమె నొక్కిచెప్పారు. లౌకిక వాదాన్ని, సమాఖ్య స్ఫూర్తిని, ప్రజా సంక్షేమ పాలనను కాపాడుకోవడానికి ప్రతిపక్షాల ఐక్యత ఎంతో ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. విపక్ష కూటమిలోని పార్టీలు విభేదాలను పక్కనపెట్టి ఏకం కావాలని పిలుపునిచ్చారు. పార్టీని వీడిన ద్రోహులను ఎప్పటికీ తిరిగి చేర్చుకోబోమని, ఈ విషయంలో తనకు ఎలాంటి భేషజాలు లేవని స్పష్టంచేశారు. పార్టీని వీడుతున్న వారికి నేను ఒక్కటే చెబుతున్నా. బీజేపీకి మద్దతుగా నిలవాలనుకుంటే నేరుగా ఆ పార్టీలోనే చేరి ఎన్నికల్లో పోటీ చేయాలని సవాల్ చేస్తున్నా. ఎంత ఎక్కువమంది వెళ్లిపోతే నాకు అంత సంతోషం అని పేర్కొన్నారు.

# సోమశిల దక్షిణ కాలువ పెండింగ్ పనులు పూర్తి చేయించడమే లక్ష్యం

• సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**పొదలకూరు (నెల్లూరు), జులై 21 ప్రభాతవార్త:** పొదలకూరు మండల అభివృద్ధి జరిగిందే మా హయాంలో ఎన్టీఆర్ నాయకత్వంలో పనిచేసే అవకాశం లభించడం నాఅదృష్టం అమ్మవారిపాళెంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం సంతోషంగా ఉంది పొదలకూరు మండలం అమ్మవారి పాళెంలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం సందర్భంగా సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మొదట ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు కొమ్మి లక్ష్మీయ్య నాయుడుతో కలిసి నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణ మోటారు సైకిల్ ర్యాలీతో సోమిరెడ్డికి ఘన స్వాగతం పలికిన అమ్మవారిపాళెం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సోమిరెడ్డి కామెంట్స్ సంక్షేమ పథకాలకు ఆద్యుడు ఎన్టీఆర్..

ప్రజా సంక్షేమం విషయంలో దేశంలో ఎవరికీ రాని ఆలోచనలు ఆయనకు వచ్చాయి పింఛన్లు, పక్కా ఇల్లు, రూ.2కే కిలో బియ్యం, రైతులకు హార్స్ పవర్ విద్యుత్ రూ.50కి వంటి కీలక పథకాలకు శ్రీకారం చుట్టిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందిమండల వ్యవస్థను తేవడంతో పాటు సింగిల్ విండో సొసైటీలతో రైతుబాంధవుడిగా నిలిచారు పెద్దాయన ఎన్టీఆర్ పుణ్యం, అప్పటి మంత్రి నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ప్రత్యేక చొరవతో మన జిల్లాకు 146 టీఎంసీల సామర్థం కలిగిన సోమశిల, కండలేరు జలాశ యాలు ఏర్పడ్డాయిఎన్టీఆర్ నాయకత్వంలో సెంట్రల్ బ్యాంకు చైర్మన్‌గా, టీడీపీ జిల్లా అధ్యక్షుడిగా, ఎమ్మె ల్యేగా పనిచేసే అవకాశం నాకు లభించిందితోడేరు రెడ్డి పర్సనాలిటీ చూసి పొదలకూరు మండల ప్రజలు ఆయనకు ఓట్లు గుద్దేస్తున్నారు. కానీ మొదటి నుంచి ఆయన చేసేవి దుర్మార్గాలే అత్తగారి ఊరు వావిలేటిపాడులో దళితుల భూములు ఆక్రమించారు. ఆ పక్కనే విశ్రాంత ఉద్యోగుల స్థలా లను చెరపట్టేశాడు జెడ్పీ చైర్ పర్సన్ గా, రెండు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి మంత్రిగా పదవులు అనుభవించి పొదలకూరు మండలానికి చేసింది శూన్యం చేసిందేమీ లేకపోగా, గతంలో మేం చేపట్టిన ప్రాజెక్టులపై కక్షకట్టి అర్ధంతరంగా ఆపేశాడుఈ ప్రాంత ప్రజల పాతికేళ్ల కల అయిన సోమశిల దక్షిణ కాలువను 201419 మధ్య సాకారం చేశాం...2019లో నేను ఓడిపోగానే ఆ కాలువ పనులను అడ్డుకున్నారు సోమశిల దక్షిణ కాలువ పెండింగ్ పనులను పూర్తి చేసి మిగిలిన గ్రామాలకు కూడా నీరు అందిస్తా గంటా రమణయ్య ఆశీస్సులతో కాలువ పెండింగ్ పనులు పూర్తి చేయించే బాధ్యత నాది ఎవరు ఎంతకాలం బతుకుతామో తెలియదు..బతికిన కొంత కాలమైనా ప్రజలకు సేవ చేసి మంచి అనిపించుకోవాలి.

# గాదె సాయికృష్ణ లాకప్‌డెత్ కేసులో సిపి, డిజిపి అసలు నిందితులు

• ఎసిపిపై కూడా విచారణ జరిపించాలి • వైసిపి(జనరల్ సెక్రటరీ) న్యాయవాది పొన్నవోలు సుధాకరరెడ్డి ప్రైవేటు కేసు దాఖలు

**విజయవాడ (కార్పొరేషన్), జులై 21 ప్రభాతవార్త:** విజయవాడ కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో లాకప్‌డెత్‌కు గురైన గాదె సాయికృష్ణకు సంబంధించి రాష్ట్ర డిజిపి, విజయవాడ సిపిలతో పాటు ఎసిపిలను నిందితులుగా చేర్చాలని పేర్కొంటూ న్యాయవాది, వైసిపి పార్టీ జనరల్ సెక్రటరీ(లీగల్ వ్యవహారాలు) పొన్నవోలు సుధాకరరెడ్డి తదితరులు విజయవాడ కోర్టులో మంగళవారం పిటీషన్‌ను దాఖలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గాదె సాయికృష్ణ లాకప్‌డెత్ వ్యవహారంలో అసలు నేరస్థులు క్రింది స్థాయి పోలీసులు మాత్రమే కాదని, ఉన్నతాధికారులైన అప్పటి డిజిపి హరీష్‌కుమార్ గుప్తా, సిపి రాజశేఖరబాబు, ఎసిపి మానసలు ప్రధాన కుట్రదారులన్నారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని తమ అబద్దాలతో ఈ సీనియర్ ఐపిఎస్ అధికారులు బురిడీ కొట్టించారని వీరిని ఎ-1, ఎ-2, ఎ-3లుగా కేసులో చేర్చాలని పేర్కొన్నట్లు తెలిపారు. బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 233 క్రింద విజయవాడ కోర్టులో క్రిమినల్ పిటీషన్‌ను దాఖలు చేసామని ఆయన వెల్లడించారు. కూటమి పాలనలో జంగిల్‌రాజ్ నడుస్తోందని, రాష్ట్రంలో రాజ్యాంగాన్ని పూర్తిగా పక్కన పెట్టారన్నారు. వైసిపి అధ్యక్షులు జగన్మోహనరెడ్డి సాయికృష్ణ కుటుంబాన్ని పరామర్శించిన తర్వాతే పోలీసు వ్యవస్థలో కదలిక వచ్చిందన్నారు. ఉన్నతాధికారులను కాపాడేందుకు ప్రభుత్వం వేసిన సిట్ ఒక కంటితుడుపు చర్య అన్నారు. చట్టం ముందు ఎవరూ అతీతులు కాదని, ఈ ఘటనపై సిబిఐ విచారణ చేపట్టి, బాధ్యులైన ఐపిఎస్‌లకు మూడేళ్ళ నుండి ఐదేళ్ళ




వరకు జైలు శిక్ష పడే వరకు వైఎస్సార్‌సిపి న్యాయపోరాటం ఆపదని ఆయన స్పష్టం చేశారు.

**భాధితులను ప్రలోభాలకు గురిచేస్తున్నారు:** హైకోర్టులో దాఖలైన హెబియస్ కార్పస్ పిటీషన్ అడిషనల్ అఫిడవిట్‌లను భాధితులను వివిధ మార్గాల ద్వారా విత్‌డ్రా చేయించారని పొన్నవోలు సుధాకరరెడ్డి పేర్కొన్నారు. అందుకే మా పార్టీ ఎంపీ ఎం.గురుమూర్తి చొరవతో సామాజిక భాధ్యతగా మంగళవారం ప్రైవేటు కేసును దాఖలు చేశామన్నారు.

కోర్టులో గంటన్నర పాటు సుదీర్ఘ వాదనలు దీనిపై వినిపించామని, హైకోర్టులో కూడా దర్యాప్తు ట్రాన్స్‌ఫర్‌పై విచారణ జరుగుతోందన్నారు.

ఈ కేసులో ఎంతటి ఉన్నతాది కారులున్నా వదిలిపెట్టేది లేదని, చివరి వరకు పోరాడతామని పొన్నవోలు సుధాకరరెడ్డి తేల్చి చెప్పారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు మల్లసాని మనోహరరెడ్డి, జల్ల సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర లీగల్‌సెల్ ఉపాధ్యక్షులు ఒగ్గు గవాస్కర్‌లు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం అండ




**గూడూరు, (నెల్లూరు), జులై 21 ప్రభాతవార్త :** నిరుద్యోగులందరికీ ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్న యాజమాన్యాలకి స్థానికులకే ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని తెలియజేస్తున్నామని రాబోయే రోజుల్లో గూడూరు నియోజకవర్గం పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందుతుందని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని డిఆర్‌డబ్ల్యూ మహిళా కళాశాలలో ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. పలు కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులైన వారిని ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ హాజరయ్యారు. ఎంపికైన వారికి అపాయింట్మెంట్ లెటర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ కంపెనీలు ఏర్పాటు చేసే వారికి స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలని తెలియజేస్తున్నామని నియోజకవర్గంలో క్రిస్ సిటీ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అలాగే భారీ ఫర్నిచర్ పరిశ్రమ త్వరలో ప్రారంభం కానుంది అని ఇంకా అనేక పరిశ్రమలు వస్తాయని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు జాబు క్యాలెండర్ కూటమి ప్రభుత్వం విడుదల చేసిందని అనేకమంది డీఎస్సీ చదివిన వారికి టీచర్ పోస్టులు ఇవ్వడం జరిగిందని వీటిని రద్దు చేయాలని ప్రతిపక్ష వైసిపి పార్టీ కోర్టుకు వెళ్లిందని గుర్తు చేశారు. స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఎంతోమందికి ఉద్యోగాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుది అని గత వైసిపి ప్రభుత్వంలో స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబు నాయుడుని అరెస్టు చేశారని దీనిపై ఉద్యోగాలు పొందిన వారందరూ నిరసన వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిల్లు చెంచురామయ్య, అబ్దుల్ రహీం, వెంకటేశ్వరరాజు, వాటంబేడు హరి కుమార్, రవీంద్ర రెడ్డి, చిన్నా వైయస్సార్, ముమ్మడి వెంకటేశ్వర్లు, హనుమంత రావు, స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులు, పలు కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రేమ వ్యవహారమైతే ఒకరిపైనే చర్యలు సరికాదు


## ట్రైనీ ఐపిఎస్ ఉదయ్‌కృష్ణారెడ్డి ఉదంతంపై మాజీ డిజి నాగేశ్వరరావు వ్యాఖ్యలు

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** జాతీయ పోలీసు అకాడమిలో శిక్షణలో వున్న ఐపిఎస్ అధికారి ఉదయ్ కృష్ణారెడ్డి ఉదంతంపై విశ్రాంత ఐపిఎస్ అధికారి సిబిఐ మాజీ తాత్కాలిక డైరక్టర్ మన్నెం నాగేశ్వరరావు ఎక్స్ వేదికగా మంగళవారం సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటన వెనుక ప్రేమ వ్యవహారం వుంటే కేవలం ఉదయ్ కృష్ణారెడ్డిపై మాత్రమే చర్యలు తీసుకోవడం సరికాదని ఆయన తెలిపారు. ఈ ఉదంతంలో ట్రై నీ ఐపిఎస్ ఉదయ్ కృష్ణారెడ్డిపై నమోదైన ఎఫ్ఐఆర్ కారణంగా అతన్ని వెంటనే సస్పెండ్ చేయడం అనేక ప్రశ్నలను లేవనెత్తేలా వుందని నాగే శ్వర రావు తెలిపారు. ప్రేమ బంధం విఫలమైతే దానిని క్రిమినల్ కేసుగా మార్చవద్దని ఆయన పోలీసులకు సూచించారు.

ఈ కేసులో నిస్పక్ష పాతంగా విచారణ జరగాలని, పరస్పర అంగీకారంతో సంబంధం వుంటే ఇద్దరికి సమానంగా క్రమశిక్షణా చర్యలు వుండాలని ఆయన పేర్కొన్నా రు. ఒకరిపై చర్యలు తీసుకుని మరొకరిని నిరపరాధిగా చూడడం సరైంది కాదని ఆయన తెలిపారు. ఈ కేసులో ఉదయ్ కృష్ణారెడ్డిపై విధించిన సస్పెన్షన్‌పై పునసమీక్షించాలని కేంద్ర హోం శాఖకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కేసు విచారణ పూర్తయ్యే వరకు ఉదయ్ కృష్ణారెడ్డి శిక్షణ కొనసాగేలా చూడాలని ఆయన కోరారు. ఐపిఎస్ అధికారులకు శిక్షణ ఇచ్చే జాతీయ పోలీసు అకాడమిలో వెలుగు చూసిన ఈ ఘటనపై సమగ్ర వి చారణ చేయాలని హైదరాబాద్ పోలీసు కమిషనర్‌తో పాటు తెలంగాణ డిజిపికి నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఉదయ్ కృష్ణారెడ్డి పోలీసు శాఖలో ఒక కానిస్టేబుల్ నుంచి తన ప్రయాణం మొదలుపెట్టి ప్రతిష్టాత్మకమైన ఐపిఎస్ అందుకుని ఎందరికో స్ఫూర్తిగా నిలిచాడని, ఈ విషయంలో ఎ పి సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ జోక్యం చేసుకోవాలని ఆయన కోరారు. కాగా ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెంది న నాగేశ్వరరావు 1986 బ్యాచ్ ఐపిఎస్ అధికారి. ఒడిషా కేడర్‌లో సుధీర్ఘ కాలం పనిచేసి కేంద్ర సర్వీసులోనూ సేవలందించారు. ఈ క్రమంలో నే 2018 అక్టోబర్ నుంచి 2019 ఫిబ్రవరి నెల వరకు సిబిఐ తాత్కాలిక డైరక్టర్‌గా పనిచేశారు.

**హైకోర్టును ఆశ్రయించిన ఉదయ్ కృష్ణారెడ్డి..**

ఇదిలావుండగా తనపై నమోదైన నమోదైన లైంగిక వేధింపుల కేసును కొట్టి వేయాలని కోరుతూ ఉదయ్ కృష్ణారెడ్డి హైకోర్టులో మంగళవారం పిటిషన్ దాఖలు చేశాడు. ఈ పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరగనుంది. అకాడమిలో తమ వాడికి న్యాయం జరగకుంటే కోర్టులో దీనిపై తేల్చుకుంటామని ఉదయ్ కృష్ణారెడ్డి కుటుంబీకులు ఇప్పటికే వెల్లడించడం తెలిసిందే. ఈ విషయాన్ని అతని సోదరుడు ప్రణయ్ కృష్ణా రెడ్డి మీడియాకు వెల్లడించడం గమనార్హం. మరోవైపు ఉదయ్ కృష్ణారెడ్డి ఇంకా ఆసుపత్రిలోనే వున్నట్లు తెలిసింది. అతను ఆసుపత్రి నుంచి డి శ్చార్జి అయితే విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. ఇదే కేసుకు సంబంధించి అత్తాపూర్ పోలీసులు పో లీసు అకాడమిని సందర్శించి అక్కడి అధికారులతో మాట్లాడి ఈ ఘటనపై వివరాలు సేకరించడంతో పాటు సిసిటివి ఫుటేజిలను స్వాధీనం చేసుకున్నారు.



# ఇక కామన్‌వెల్త్ గేమ్స్ సంబరం

రేపు గ్లాస్గోలో ప్రారంభం *10 క్రీడాంశాల్లో పోటీలు *75 దేశాల నుంచి 3వేలకు పైగా అథ్లెట్లు

125 మంది భారీ బృందంతో భారత్ *పతకాలపై గురిపెట్టిన నీరజ్ చోప్రా, మీరాబాయి, లవ్లీనా




నిన్నా మొన్నటి వరకు సాకర్ ఫీవర్‌తో ఊగిపోయిన క్రీడాభిమానులను అలరించేందుకు మరో మెగా టోర్నీ దూసుకు వచ్చింది. ఈసారి గ్లాస్గో కామన్‌వెల్త్ క్రీడల మెగా క్రీడా సంబరం మరో 24 గంటల్లో ప్రారంభం కానున్నాయి. స్కాట్లాండ్‌లోని గ్లాస్గోలో ఆగస్టు 2 వరకు జరిగే ఈ పోటీల్లో 74 దేశాల నుంచి మూడు వేలకు పైగా అథ్లెట్లు బరిలోకి దిగుతున్నారు. 10 క్రీడాంశాలు, మూడు పారా స్పోర్ట్స్ విభాగాల్లో పోటీలు జరగనున్నాయి, 125 మంది అథ్లెట్ల భారీ బృందంతో భారత్ బరిలోకి దిగుతోంది. అహ్మదాబాద్ వేదికగా 2030లో కామన్‌వెల్త్ క్రీడలకు ఆతిథ్యమివ్వబోతున్న భారత్.. గ్లాస్గోలో సత్తా చాటాలని చూస్తోంది.



**గ్లాస్గో(స్కాట్లాండ్):** మరో క్రీడా సంబరం ముందుకు వచ్చేస్తోంది. 13 క్రీడాంశాలు, 74 దేశాలు, మూడు వేలకు పైగా అథ్లెట్లతో 11రోజుల పాటు గ్లాస్గో కామన్‌వెల్త్ క్రీడలు అలరించబోతున్నాయి. ఒలింపిక్స్ తర్వాత అంతటి ఘనచరిత్ర ఉన్న కామన్‌వెల్త్ క్రీడల్లో పతకాలు సాధించడంపై అథ్లెట్లు దృష్టి సారించారు.

**భారీగా తగ్గిన క్రీడాంశాలు**

ఈసారి కామన్‌వెల్త్ క్రీడాంశాలను పదికి కుదించారు. దీనికి మరో మూడు పారా క్రీడాంశాలను చేర్చారు. అథ్లెటిక్స్, బాక్సింగ్, జూడో, వెయిట్ లిఫ్టింగ్, లాన్ బౌల్స్, స్విమ్మింగ్, ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్, నెట్‌బాల్, ట్రాక్ సైక్లింగ్, బాస్కెట్‌బాల్, పారా స్పోర్ట్స్ అంశాలు ఉన్నాయి. బ్రిటన్ ఆతిథ్యం ఇచ్చిన 2022 బర్మింగ్‌హామ్ కామన్ వెల్త్ క్రీడల్లో 20 క్రీడాంశాల్లో పోటీలు జరిగాయి. అప్పుడు ఆస్ట్రేలియా 178పతకాలతో అగ్రస్థానంలో నిలిచింది. మొదట 2026 కామన్‌వెల్త్ క్రీడలకు ఆస్ట్రేలియాలోని విక్టోరియా ఎంపికైనా... ఆ తర్వాత విరమించుకోవడంతో చివరకు స్కాట్లాండ్‌లోని గ్లాస్గో నిర్వాహకులు ఆతిథ్య హక్కులు దక్కించుకున్నారు.

**భారీ బృందంతో బరిలోకి భారత్**

గ్లాస్గో కామన్‌వెల్త్ క్రీడల్లో భారత్ 126 మంది అథ్లెట్ల భారీ బృందంతో బరిలోకి దిగుతున్నది. ఒలింపిక్ మెడలిస్ట్‌లు మీరాబాయి చాను(వెయిట్ లిఫ్టింగ్), లవ్లీనా బర్గోహైన్(బాక్సింగ్) భారత ఫ్లాగ్ బేరర్స్‌గా వ్యవహరించనున్నారు. అత్యధికంగా అథ్లెటిక్స్‌లో 32 మంది.. బాక్సింగ్, జూడోలో 14 మంది చొప్పున.. వెయిట్ లిఫ్టింగ్‌లో 12 మంది పోటీపడుతున్నారు. ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో గుర్విందర్ సింగ్, గుల్వీర్ సింగ్, సంతోష్ కుమార్, పారుల్ చౌదరి, ప్రియాంక గోస్వామిపై భారీ ఆశలు పెట్టుకుంది. పోల్‌వాల్ట్‌లో కుల్దీప్ కుమార్, లాంగ్‌జంప్‌లో లోకేష్ సత్యనాథన్, పూజా సింగ్, షాట్‌పుట్‌లో తేజిందర్‌పాల్ సింగ్, జావెలిన్ త్రోలో నీరజ్ చోప్రా, రోహిత్ యాదవ్, డిస్కస్‌త్రోలో సీమా పూనియా... గోల్డ్ మెడల్ ఆశలను మోస్తున్నారు. ఇటీవల మెరుగైన ఫలితాలు సాధిస్తున్న బాక్సర్లు, వెయిట్ లిఫ్టర్ల నుంచి, పెద్ద సంఖ్యలో మెడల్స్‌ను ఆశిస్తోంది.

**భారీగా మెడల్స్ నెగ్గడంపై దృష్టి**

గత కామన్‌వెల్త్ క్రీడల్లో భారత అథ్లెట్లు అత్యుత్తమ ప్రతిభ చాటారు. ఏకంగా 22 స్వర్ణాలు, 16 రజతాలు, 23 కాంస్య పతకాలు నెగ్గారు. మొత్తం 61 మెడల్స్‌తో భారత పతకాల పట్టికలో నాలుగో స్థానంలో నిలిచింది. ఇప్పటివరకు సొంతగడ్డపై జరిగిన 2010 న్యూఢిల్లీ కామన్‌వెల్త్ క్రీడల్లో అత్యధిక పతకాలు సాధించింది.ఆ క్రీడల్లో మొత్తం 101 మెడల్స్‌తో ఆస్ట్రేలియా తర్వాత రెండో స్థానంలో భారత్ నిలిచింది. ఇందులో 38 స్వర్ణాలు, 27 రజతాలు, 36 కాంస్య పతకాలు ఉన్నాయి. వచ్చే కామన్ వెల్త్ క్రీడలకు ఆతిథ్యమిస్తున్న భారత్... గ్లాస్గో కామన్‌వెల్త్ క్రీడల్లో మెరుగైన ఫలితాలు సాధించడంపై దృష్టి సారించింది. కామన్‌వెల్త్ క్రీడలకు చాలా ముందుగానే భారత అథ్లెట్లకు వివిధ దేశాల్లో ప్రపంచ స్థాయి శిక్షణను అందించింది. భారీగా మెడల్స్ కొల్లగొట్టడంపై ఫోకస్ పెట్టింది.



## హాకీ ప్రపంచకప్‌కు భారత్

**న్యూఢిల్లీ, జులై 21:** పురుషుల హాకీ ప్రపంచ కప్ టోర్నీకి బెల్జియం, నెదర్లాండ్స్ సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్నాయి. ఈ టోర్నమెంట్ ఆగస్టు 15 నుంచి 30 వరకు జరగనుంది. ఈ టోర్నీకి గాను 20 మంది సభ్యులతో కూడిన భారత్ జట్టును ఐహెచ్‌ఎఫ్ ప్రకటించింది. డిఫెండర్ హర్మన్‌ప్రీత్ సింగ్ జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. ప్రొ హాకీ లీగ్‌లో లీగ్‌లో పాల్గొన్న నలుగురు ఆటగాళ్లకు జట్టులో చోటు దక్కలేదు. డిఫెండర్ అమన్‌దీప్ లక్రా, మిడ్‌ఫీల్డర్లు రాజ్ కుమార్ పాల్, రబిచంద్ర సింగ్ మొయిరాంగ్ థెమ్, ఫార్వర్డ్ సెల్వం కార్తీ చోటు కోల్పోయారు. ప్రపంచ కప్‌లో పూల్-డిలో ఉన్న భారత్... ఆగస్టు 15న వేల్స్‌తో తొలి మ్యాచ్ ఆడనుంది. 17న ఇంగ్లాండ్‌తో, 19న చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడనుంది. చివరగా 2023లో జరిగిన వరల్డ్ కప్‌లో భారత్ తొమ్మిదో స్థానంలో నిలిచింది. ఈ టోర్నీలో భారత్ ఒక్కసారి మాత్రమే ఛాంపియన్‌గా నిలిచింది. 1975లో పాక్‌ను ఓడించి విజేతగా అవతరించింది. 1971లో కాంస్యం, 1973లో రజతం సాధించింది.

## జింబాబ్వేతో సిరీస్‌కు టీమిండియా సై

**హరారే, జులై 21:** వరుసగా రెండు టీ20 సిరీస్‌లు కోల్పోయిన టీమిండియా... మరో సిరీస్‌కు సిద్ధమైంది. జింబాబ్వేపై మూడు టీ20 సిరీస్ గెలుపొంది పరాజయాలకు ముగింపు పలకడంపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా భారత జట్టు హరారేకు చేరుకుంది. భారత్ జింబాబ్వే మధ్య తొలి టి20 మ్యాచ్ గురువారం హరారే స్పోర్ట్స్ క్లబ్ వేదికగా జరగనుంది. వరుసగా మూడు సిరీస్‌లను కోల్పోయి జింబాబ్వే పర్యటనకు వెళ్లిన టీమిండియా అక్కడ ఎలా రాణిస్తుందోనని అందరూఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. మరోవైపు యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి కూడా ఈ సిరీస్ అత్యంత కీలకం కానుంది. అరంగేట్ర సిరీస్‌లో విఫలమైన వైభవ్‌కు ఈ జింబాబ్వే టూర్ అద్భుత అవకాశం.

సంజూ శాంసన్‌కు విశ్రాంతి ఇవ్వడంతో భారత ఇన్నింగ్స్‌ను అభిషేక్ శర్మతో కలిసి వైభవ్ ఆరంభించనున్నాడు. ఈ సిరీస్‌లో వైభవ్ తనను తాను నిరూపించుకుంటే భారత టీ20 జట్టులో అతడి స్థానం పదిలంగా ఉంటుంది. అయితే జింబాబ్వే గడ్డపై సూర్యవంశీ అద్భుతమైన ట్రాక్ రికార్డు ఉంది.



**వైభవ్ చెలరేగడం ఖాయం!**

ఈ ఏడాది ఆరంభంలో జింబాబ్వే వేదికగా జరిగిన అండర్-19 ప్రపంచకప్‌లో వైభవ్ అదరగొట్టాడు. ముఖ్యంగా ఫైనల్‌లో ఇంగ్లండ్‌పై అతడు విధ్వంసం సృష్టించాడు. కేవలం 80 బంతుల్లోనే 175 పరుగులు చేశాడు. ఇది యూత్ వన్డే చరిత్రలోనే అత్యుత్తమ ఇన్నింగ్స్‌లలో ఒకటిగా నిలిచిపోయింది. ఈ చిచ్చర పిడుగు జింబాబ్వేలో ఇప్పటివరకు 7 మ్యాచ్‌లు ఆడి 169.49 స్ట్రైక్ రేట్‌తో మొత్తం 439 పరుగులు సాధించాడు. ఇప్పుడు భారత సీనియర్ జట్టు తరపున కూడా అదే జోరును కనబరుస్తాడని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. కాగా జింబాబ్వే పర్యటనలో భారత జట్టు ప్రధాన కోచ్‌గా వీవీఎస్ లక్ష్మణ్ వ్యవహరించనున్నాడు. వరుస సిరీస్‌లతో బిజీగా ఉండడంతో రెగ్యులర్ హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు బీసీసీఐ విశ్రాంతి ఇచ్చింది. చేయనున్నారు. ఇంకా ప్రత్యక్ష ప్రసారం ఫ్యాన్‌కోడ్ యాప్, వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుంది.

**భారత జట్టు**

శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), తిలక్ వర్మ, వైభవ్ సూర్యవంశి, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, ప్రభ్‌సిమ్రన్ సింగ్, శివమ్ దూబే, సూర్యాంశ్ షెడ్గే, రింకూ సింగ్, హర్ష్ దూబే, రవి బిష్ణోయ్, ప్రిన్స్ యాదవ్, యశ్ ఠాకూర్, అశోక్‌శర్మ, మయాంక్.



తొలి రౌండ్‌లోనే ప్రణయ్, దేవిక సిహాగ్ ఔట్

## చైనా ఓపెన్ టైటిల్‌పై సింధు గురి

**బీజింగ్, జులై 21:** చైనా మాస్టర్స్ తొలి రోజునే భారత్‌కు నిరాశాజనక ఆరంభం లభించింది. భారత షట్లర్లు దేవిక సిహాగ్, హెచ్‌ఎస్ ప్రణయ్ ఓటమితో నిష్క్రమించారు.దేవిక సిహాగ్ మూడు గేమ్‌ల పోరాటంలో ఓడిపోగా, హెచ్‌ఎస్ ప్రణయ్ వరుస గేమ్లలో ఓడి ఇంటిదారి పట్టారు.థాయిలాండ్ ఓపెన్ సూపర్ 300 విజేత అయిన దేవిక, తొలి గేమ్‌ను కోల్పోయినప్పటికీ పుంజుకుని పోరాడింది. అయితే ఆ జోరును కొనసాగించలేక, మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో ప్రపంచ 20వ ర్యాంకర్, థాయిలాండ్‌కు చెందిన బుసానన్ ఒంగ్‌బామ్‌రుంగ్‌ఫాన్ చేతిలో 19-21, 21-19, 13-21 తేడాతో ఓడింది. 2023 ప్రపంచ ఛాంపియన్‌షిప్ కాంస్య పతక విజేత ప్రణయ్ కూడా పురుషుల విభాగం తొలి రౌండ్‌లో మలేషియాకు చెందిన లియోంగ్ జున్ హావ్ చేతిలో 10-21, 14-21 తేడాతో ఓటమి పాలయ్యారు. ఇటీవలే జపాన్ ఓపెన్ విజేతగా నిలిచిన పివి సింధు.. చైనా ఓపెన్‌పై గురిపెట్టఇంది. నేడు తొలి రౌండ్‌లో తోటి భారత క్రీడాకారిణి ఉన్నతి హుడాతో తలపడనుంది. పురుషుల సింగిల్స్‌లో ఆశలు పెట్టుకున్న లక్ష్య సేన్, ఆయుష్ శెట్టి కూడా బరిలోకి దిగనున్నారు.

11 రీసెర్చ్ అనలిస్టుల రిజిస్ట్రేషన్లు

## రద్దు చేసిన సెబీ





**ముంబయి,జులై 21:** భారత మూలధన మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ రీసెర్చ్ అనలిస్టులుగా నమోదైన 11సంస్థలు,వ్యక్తుల రిజిస్ట్రేషన్లను రద్దు చేసింది. తప్పనిసరిగా ప్రతి ఐదేళ్లకు చెల్లించాల్సిన రిన్యూవల్ ఫీజును చెల్లించకపోవడంతో రద్దుచేసినట్లు సెబీ వెల్లడించింది. చెల్లుబాటు గడువు ముగిసిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను దుర్వినియోగం చేయకుండా నిరోధించడం, అలాగే చురుకుగా పనిచేస్తున్న నమోదిత సంస్థలే సెక్యూరిటీస్ మార్కెట్లో కొనసాగేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు సెబీ పేర్కొంది.

మంగళవారం విడుదల చేసిన ఉత్తర్వుల్లో,ప్రతి ఐదేళ్లకు చెల్లించాల్సిన రిన్యూవల్ ఫీజు చెల్లించకపోవడంతో ఆయా రీసెర్చ్ అనలిస్టుల రిజిస్ట్రేషన్లు చెల్లుబాటు కోల్పోయాయని తెలిపింది.ఏడుగురు వ్యక్తిగత రీసెర్చ్ అనలిస్టులు ఉన్నారు.సెబీ వివరాల ప్రకారం, కొందరు 2020నుంచే రిన్యూవల్ ఫీజులు చెల్లించకుండా బకాయిలు ఉంచారు. దీనిపై విచారణలు ప్రారంభించిన సెబీ, రిజిస్ట్రేషన్లను ఎందుకు సస్పెండ్ లేదా రద్దు చేయకూడదో వివరణ ఇవ్వాలని నోటీసులు జారీ చేసింది. నోటీసులు అందుకున్న వారిలో ముగ్గురు ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. మిగిలిన 8మంది తమ రిజిస్ట్రేషన్లను రద్దు చేయవచ్చని సెబీకి తెలియజేశారు.తప్పనిసరి రిన్యూవల్ ఫీజులు చెల్లించకపోవడంతో వారి రిజిస్ట్రేషన్లు ఇప్పటికే చెల్లుబాటు కోల్పోయాయని అందువల్ల వాటిని అధికారికంగా రద్దు చేసినట్లు సెబీ స్పష్టం చేసింది. రిజిస్ట్రేషన్ రద్దు అయినంత మాత్రాన వారు రీసెర్చ్ అనలిస్టులుగా నమోదై ఉన్న సమయంలో చేసిన చర్యలు లేదా నిరక్ష్యాల్లకు సంబంధించిన బాధ్యతలు తొలగిపోవని సెబీ పేర్కొంది. సంస్థలు, వ్యక్తులు తమ రికార్డులను భద్రపరచడం, పెండింగ్‌లో ఉన్న ఇన్వెస్టర్ ఫిర్యాదులను పరిష్కరించడం, తమపై ఉన్న అన్ని బాధ్యతలను కొనసాగించడం తప్పనిసరి అని ఆదేశించింది.

## రెండో రోజూ సెన్సెక్స్, నిఫ్టీలకు నష్టాలే

**ముంబయి,జులై 21:** దేశీయ ఈక్విటీ మార్కెట్లు మంగళవారం నష్టాలతో ముగిశాయి. ముడి చమురు ధరలు పెరగడం, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు వరుసగా అమ్మకాలు కొనసాగించడం, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌షేర్లలో బలహీనత కారణంగా ప్రధానసూచీలు ఒత్తిడికి గురయ్యాయి.మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 90 డాలర్ల సమీపంలో కొనసాగుతోంది.దీనివల్ల ద్రవ్యోల్బణం పెరగడంతో పాటు కంపెనీల లాభాల మార్జిన్లపై ప్రభావం పడుతుందనే ఆందోళనలు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి.అయితే ప్రధాన సూచీలు క్షీణించినప్పటికీ, కంపెనీల త్రైమాసిక ఫలితాలపై సానుకూల అంచనాలతో మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లు మెరుగైన ప్రదర్శన కనబరిచాయి. రంగాల వారీగా ఆటో, మెటల్ షేర్లు లాభపడగా, పీఎస్‌యూ బ్యాంకులు, ఐటీ, ఎనర్జీ రంగాల షేర్లు నష్టాల్లో ముగిశాయి.

బీఎస్ఈ సెన్సెక్స్ 238.41 పాయింట్లు పడిపోయి 77,470.11 వద్ద ముగిసింది. నిఫ్టీ50 సూచీ 50.80 పాయింట్లు కోల్పోయి 24,187.70 వద్ద స్థిరపడింది. నిఫ్టీ పతనానికి ప్రధానంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 2.07, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 1.48, రిలయన్స్ ఇండస్ట్రీస్ 1.40 షేర్లక్షీణత కారణమయ్యాయి. మరోవైపు, బీఎస్ఈ 150 మిడ్‌క్యాప్ సూచీ 0.34 శాతం, బీఎస్ఈ 250 స్మాల్‌క్యాప్ సూచీ 0.19 శాతం పెరిగాయి. బీఎస్ఈలో మొత్తం 2,188 షేర్లు లాభపడగా, 2,021 షేర్లు నష్టపోయాయి. 199 షేర్లు మార్పులేకుండా ముగిశాయి.



భారత 10 ఏళ్ల ప్రభుత్వ బాండ్ యీల్డ్ 0.15 శాతం పెరిగి 6.782శాతానికి చేరుకుంది.డాలరుతో రూపాయి విలువలు 96.25 వద్ద ట్రేడైంది.గత ముగింపు 96.36.ఎంసీఎక్స్‌లో ఆగస్టు 5,2026డెలివరీ గోల్డ్ ఫ్యూచర్స్ 1.01శాతం పెరిగి 1,42,822కు చేరాయి.సెప్టెంబర్ 2026 డెలివరీ బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 53 సెంట్లు (0.59 ) పెరిగి 89.75 డాలర్ల వద్ద ట్రేడైంది.కొత్తగా లిస్టైన కంపెనీలుఎస్‌బీఐ ఫండ్స్ మేనేజ్‌మెంట్ షేరు బీఎస్ఈలో రూ.609.90 వద్ద ముగిసి, ఇష్యూ ధర రూ.574పై 6.25 శాతం ప్రీమియం నమోదు చేసింది.

ఆల్పైన్ టెక్స్‌వరల్డ్ షేరు రూ.99.75 వద్ద ముగిసి, ఇష్యూ ధర రూ.105తో పోలిస్తే 5శాతం డిస్కౌంట్లో లిస్టైంది.హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 2.07బజాజ్ ఆటో 0.92టీవీఎస్ మోటార్ కంపెనీ 5.67 ఎస్‌ఎంఎల్ మహీంద్రా2.62 కరూర్ వైశ్యా బ్యాంక్ 13.11. కెనరా హెచ్‌ఎస్‌బీసీ లైఫ్ ఇన్సూరెన్స్3.43 వన్97 కమ్యూనికేషన్స్ (పేటీఎం)3.86 బ్లూస్టోన్ జ్యువెలరీ అండ్ లైఫ్‌స్టైల్20 కిర్లోస్కర్ న్యూమాటిక్ కంపెనీ6.12 శాతంచొప్పున ట్రేడ్ అయ్యాయి.కాలిబర్ మైనింగ్ అండ్ లాజిస్టిక్స్ ఐపీఓకు ఇన్వెస్టర్లనుంచి మంచి స్పందన లభించింది. మంగళవారం సాయంత్రం 4:27 గంటల వరకు ఎన్ఎస్ఈ గణాంకాల ప్రకారం, ఆఫర్ చేసిన 78.35లక్షల షేర్లకుగాను 114.56 కోట్ల షేర్లకు దరఖాస్తులు వచ్చాయి. దీంతో ఈ ఇష్యూ 146.20 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది.ఈ ఐపీఓ జూలై 17న ప్రారంభమై జూలై 21న ముగిసింది. ఒక్కో షేరు ధరను రూ.402 నుంచి రూ.424 మధ్య నిర్ణయించారు.

## పీఎల్‌ఐ పథకంతో రూ.2.40 లక్షల కోట్ల పెట్టుబడులు

**రూ.15.2 లక్షల కోట్లకు చేరిన ఎగుమతులు**

**న్యూఢిల్లీ,జులై 21:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం పిఎల్‌ఐ దేశీయ తయారీ రంగానికి భారీ మద్దతిస్తోంది. ఈ పథకాల కింద 14 రంగాల్లో మొత్తం రూ.2.40లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించగా, ఎగుమతులు రూ.15.2లక్షల కోట్లకు చేరుకున్నాయని పరిశ్రమలు, అంతర్గతవాణిజ్య ప్రోత్సాహక విభాగం వెల్లడించింది. పీఎల్‌ఐ పథకాల కింద ఎగుమతులు 4లక్షల కోట్ల నుంచి రూ.15.2లక్షల కోట్లకు పెరిగాయి. దేశ తయారీ రంగం, ఎగుమతి సామర్థ్యం వేగంగా విస్తరిస్తోందనడానికి నిదర్శనమని ప్రభుత్వం పేర్కొంది.14 రంగాలకు వర్తించే పీఎల్‌ఐ పథకాలలో సోలార్ ఫోటోవోల్టాయిక్ మాడ్యూళ్ల రంగం అత్యధికంగా రూ.64,873 కోట్ల పెట్టుబడులను ఆకర్షించింది.

ఫార్మాస్యూటికల్ రంగం రూ.45,158 కోట్ల పెట్టుబడులతో రెండో స్థానంలో నిలవగా, ఆటోమొబైల్ మరియు ఆటోకాంపోనెంట్ల రంగం 44,326 కోట్ల పెట్టుబడులను సాధించింది. దేశీయ మొబైల్ ఫోన్ తయారీని పెంపొందించడంలో కూడా పీఎల్‌ఐ పథకం విశేష ఫలితాలను సాధించిందని ప్రభుత్వం తెలిపింది. ప్రస్తుతం భారత్‌లో విక్రయిస్తున్న మొబైల్ ఫోన్లలో 99.2 శాతం దేశీయంగానే తయారవుతున్నాయి. పీఎల్‌ఐ పథకం అమల్లోకి వచ్చిన తర్వాత మొబైల్ ఫోన్ దిగుమతులు 77 శాతం తగ్గడం, దేశ తయారీ సామర్థ్యం పెరిగిందనడానికి నిదర్శనమని పేర్కొంది. పథకాల అమలులో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తోందని తెలిపింది. కేబినెట్ కార్యదర్శి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కమిటీ పథకాల పురోగతిని పర్యవేక్షిస్తుండగా,అవసరాలకు అనుగుణంగా సంబంధిత మంత్రిత్వశాఖలు మార్గదర్శకాలు,అర్హత ప్రమాణాల్లో మార్పులు చేసి పరిశ్రమల భాగస్వామ్యాన్ని పెంచుతున్నాయని వెల్లడించింది.దేశీయ తయారీని బలోపేతం చేయడం, ఎగుమతులను పెంచడం, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం లక్ష్యంగా ప్రారంభించిన పీఎల్‌ఐ పథకాలు ప్రస్తుతం 14 కీలక రంగాలను కవర్ చేస్తున్నాయి.



## రూ.30వేల వరకూ మారుతి సుజుకి కార్ల ధరల పెంపు

**ముంబయి,జులై 21:** దేశీయ కార్ల తయారీ దిగ్గజం మారుతి సుజుకి ఇండియా మరోసారి తన ప్రయాణికుల వాహనాల ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. పెరుగుతున్న ముడి పదార్థాల ధరలు, తయారీ వ్యయాలు, ద్రవ్యోల్బణ ఒత్తిళ్ల నేపథ్యంలో ఆగస్టు నెల నుంచి అన్ని మోడళ్లపై గరిష్ఠంగా రూ.30వేల వరకు ధరలు పెంచనున్నట్లు కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు మంగళవారం తెలియజేసింది. ఉత్పత్తి వ్యయాలు నిరంతరం పెరుగుతున్నందున వాటి ప్రభావాన్ని కొంత మేర తగ్గించుకునేందుకు ఈ ధరల పెంపు నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది.

గత కొన్ని నెలలుగా ఖర్చులను తగ్గించే చర్యలు, ఉత్పాదకత పెంపు, నిర్వహణ సామర్థ్యాన్ని మెరుగుపరిచే చర్యల ద్వారా వ్యయభారాన్ని తట్టుకునేందుకు ప్రయత్నించినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో మొత్తం భారం కంపెనీ భరించడం సాధ్యం కావడం లేదని తెలిపింది. ఇది కేవలం రెండు నెలల వ్యవధిలోనే కంపెనీ చేపడుతున్న రెండో ధరల పెంపు కావడం గమనార్హం. అంతకుముందునెలలో కూడా మారుతి సుజుకి వివిధ మోడళ్ల ధరలను గరిష్ఠంగా రూ.30వేలవరకుపెంచింది.మా పోర్ట్‌ఫోలియోలోని అన్ని మోడళ్ల ధరలను గరిష్ఠంగా రూ.30వేల వరకు పెంచాలని నిర్ణయించామని కంపెనీ తెలిపింది. ముడి పదార్థాల ధరలు, తయారీ ఖర్చులు, సరఫరా గొలుసు (సప్లై చైన్) వ్యయాలు, ద్రవ్యోల్బణ ప్రభావం కొనసాగుతున్న నేపథ్యంలో వాహన తయారీ సంస్థలు వరుసగా ధరలను సవరించాల్సిన పరిస్థితి ఏర్పడిందని మారుతి సుజుకి తెలిపింది.



అయినప్పటికీ విని స్టాక్ మార్కెట్లో మారుతి సుజుకి షేర్లకు స్వల్ప మద్దతు లభించింది. మంగళవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి కంపెనీ షేరు 0.93 శాతం పెరిగి రూ.13,640 వద్ద ముగియగా, అదే సమయంలో బెంచ్‌మార్క్ నిఫ్టీ50 సూచీ 0.21 శాతం నష్టంతో ముగిసింది.



## బంధన్ బ్యాంక్ నికరలాభం రూ.502 కోట్లు

**ముంబయి,జులై 21:** ప్రైవేట్ రంగంలోని బంధన్ బ్యాంక్ తొలి త్రైమాసికంలో బలమైన ఆర్థిక ఫలితాలను నమోదు చేసింది.రుణ నష్టాల కోసం కేటాయింపులు (ప్రొవిజనింగ్) గణనీయంగా తగ్గడంతో బ్యాంకు నికరలాభం ఏడాది ప్రాతిపదికన దాదాపు 35 శాతం పెరిగింది. బ్యాంకు నికర లాభం రూ.372 కోట్ల నుంచి రూ.502 కోట్లకు పెరిగింది. ఇది గత ఏడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే 34.9 శాతం వృద్ధిని సూచిస్తోంది.బ్యాంకు ప్రధాన ఆదాయ సూచిక అయిన నికర వడ్డీ ఆదాయం కూడా వృద్ధిని నమోదు చేసింది. గత ఏడాది రూ.2,758 కోట్లుగా ఉన్న ఈ ఆదాయం, ప్రస్తుత త్రైమాసికంలో 6 శాతం పెరిగి రూ.2,921 కోట్లకు చేరుకుంది. బ్యాంకు నికర వడ్డీ మార్జిన్ వరుస త్రైమాసిక ప్రాతిపదికన 6.2 శాతం వద్ద స్థిరంగా కొనసాగింది. మారుతున్న వడ్డీ రేట్ల పరిస్థితుల్లోనూ బ్యాంకు రుణాల లాభదాయకత స్థిరంగా ఉన్నట్లు ఇది సూచిస్తోంది.ఆస్తుల నాణ్యత పరంగా కూడా బ్యాంకు మెరుగైన పనితీరును కనబరిచింది. స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి మార్చి త్రైమాసికంలోని 3.27 శాతం నుంచి 3.15 శాతానికి తగ్గింది. అలాగే నికర నిరర్థక ఆస్తుల నిష్పత్తి 0.97 శాతం నుంచి 0.93 శాతానికి తగ్గి రుణాల నాణ్యత మరింత మెరుగుపడినట్లు వెల్లడైంది.



## నెట్ లేకున్నా యుపిఐ చెల్లింపులు: ఎన్‌ఫిసిఐ కొత్త ఫీచర్

**ముంబయి,జులై 21:** దేశంలో డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో మరో విప్లవాత్మక మార్పు వస్తోంది. ఇంటర్నెట్ కనెక్టివిటీ లేని ప్రాంతాల్లోనూ సులభంగా యూపీఐ లావాదేవీలు జరిపేందుకు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ)ఒక కొత్త ఫీచర్‌ను తెస్తోంది. యూజర్ ఫోన్, వ్యాపారి వద్ద ఉండే పాయింట్ ఆఫ్ సేల్ టెర్మినల్ రెండూ ఆఫ్‌లైన్‌లో ఉన్నప్పటికీ, 2వేల వరకు చెల్లింపులు చేయవచ్చు.ఈ సదుపాయాన్ని నియర్ ఫీల్డ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ ఆధారంగా ట్యాప్‌టుపే విధానంలో తీసుకురానున్నారు. వినియోగదారులు ముందుగా తమఫోన్‌లో ఇంటర్నెట్ ఉన్నప్పుడు ఆన్‌డివైస్ యూపీఐ లైట్ వ్యాలెట్‌లోకి డబ్బును లోడ్ చేసుకోవాలి. ఇంటర్నెట్ సిగ్నల్ లేని ప్రదేశాల్లో వస్తువులు కొనుగోలు చేసినప్పుడు, ఎన్‌ఎఫ్‌సీ ఆధారిత స్మార్ట్ ఫోన్‌ను వ్యాపారి వద్ద ఉన్న సర్టిఫైడ్ ఆఫ్‌లైన్ పీఓఎస్ టెర్మినల్‌పై ట్యాప్ చేస్తే చాలు. ఎలాంటి యూపీఐ పిన్ ఎంటర్ చేయాల్సిన అవసరం లేకుండానే లావాదేవీపూర్తవుతుంది.ఈ లావాదేవీ వివరాలను పీఓఎస్ టెర్మినల్ తనలో స్టోర్ చేసుకొని, తిరిగి ఇంటర్నెట్ కనెక్టివిటీ వచ్చిన వెంటనే సెటిల్‌మెంట్ కోసం పంపుతుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps